AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం
www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
epaper.aakshitha.com
akshithanews akshithatelugudaily
సంపుటి : 14 సంచిక : 159 | గురువారం 1, ఫిబ్రవరి 2024 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00



BHUVI
Alkaline Water
Extra Hydrating than other water
Restores PH balance in the body
Help's reduce signs of aging
increases Energy levels.
For Franchise Contact :
Cell : 9440469321 | 9010879980
6281201142 | 9959623321



# నేడు ఎమ్మెల్యేగా కేసీఆర్ ప్రమాణం

బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గురువారం మధ్యాహ్నం 12 గంటలకు శాసనసభకు చేరుకోనున్నారు. ప్రతిపక్ష నేత ఛాంబర్‌లో కేసీఆర్ పూజలు చేయనున్నారు. అనంతరం సభాపతి గడ్డం ప్రసాద్ సమక్షంలో కేసీఆర్ గజ్వేల్ ఎమ్మెల్యేగా ప్రమాణం చేయనున్నారు.

వివరాలు 2లో..



# 2న ఇంద్రవెల్లికి సిఎం రేవంత్ రాక


ఫిబ్రవరి 2న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంద్రవెల్లిలో పర్యటించనున్నారు. సిఎం పర్యటన నేపథ్యంలో ఇంద్ర వెల్లిలో సభ ఏర్పాట్లను పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క కలెక్టర్ రాహుల్ రాజ్‌తో కలిసి బుధవారం పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు.

వివరాలు 2లో..

# వికసిత భారతావనిని నిర్మించే లక్ష్యం

- గడచిన పదేళ్లలో ఎన్నో మైలురాళ్లు చేరుకున్నాం
- ఆత్మనిర్భర్ భారత్, మేకిన్ ఇండియా మన బలాలు
- సంక్షేమాన్ని, అభివృద్ధిని సమపాళ్లలో స్వీకరించాం
- నారీశక్తి వందన్ అధినియం బిల్లును ఆమోదించాం
- తొలిసారి నమో భారత్ రైలును ఆవిష్కరించాం
- ఆసియా క్రీడల్లో అద్భుత ఫలితాలు సాధించిన క్రీడాకారులు
- తెలంగాణలో గిరిజన వర్శిటీ ఏర్పాటు చేశాం
- 5జి నెట్‌వర్క్‌ను వేగంగా విస్తరిస్తున్నాం
- ఉభయసభలను ఉద్దేశించిన ప్రసంగించిన రాష్ట్రపతి ముర్ము

వివరాలు 2లో..





# బల్దియా ట్రాఫిక్ కట్టడి

- మూడు కమిషనరేట్ల పరిధిలో కార్యాచరణ
- ట్రాఫిక్ చిక్కులు వీడేలా చర్యలు
- ఉన్నతస్థాయి సమీక్షలో సిఎం రేవంత్ ఆదేశాలు

2లో






# కెటిఆర్‌పై మాణిక్యం ఠాగూర్ పరువు నష్టం నోటీసులు



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్‌ను కొడుకు అని సంబోధిస్తూనే కాంగ్రెస్ పార్టీ నేత మాణిక్యం ఠాగూర్ షాక్ ఇచ్చారు. కొడుకుకు పరువు నష్టం నోటీసు పంపినట్టు మాణిక్యం ఠాగూర్ తెలిపారు. కేటీఆర్ తన ఫామ్ హౌస్‌లో ఉల్లాసంగా గడుపుతూ ఉండొచ్చు కానీ 7 రోజుల్లో నోటీసుపై స్పందించాలని మాణిక్యం ఠాగూర్ కోరారు. కేటీఆర్ 7 రోజుల్లో స్పందించకపోతే కోర్టుకు వెళ్తామని తెలిపారు. జనవరి 28న సిరిసిల్లలో కేటీఆర్ చేసిన కామెంట్స్‌పై మాణిక్యం ఠాగూర్ నోటీసులు ఇచ్చారు.



# కవితకు ఇప్పుడే పూలే గుర్తుకు వచ్చారా

## కవితపై మంత్రి పొన్నం మరోమారు విమర్శలు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితపై కాంగ్రెస్ మంత్రుల మాటల దాడులు కొనసాగుతున్నాయి. మహనీయులు జ్యోతిరావుపూలే విగ్రహాన్ని అసెంబ్లీ ప్రాంగణంలో పెట్టాలంటూ కవిత చేసిన ప్రతిపాదన వివాదానికి దారి తీసింది. 'పదేళ్లు మీ ప్రభుత్వంలో ఏం చేశారు' అని మంత్రి శ్రీధర్ బాబు ప్రశ్నించగా.. పది సంవత్సరాలు బీఆర్ఎస్‌కు పూలే గుర్తుకు రాలేదా? అంటూ మంత్రి పొన్నం ప్రభాకర్ ఫైర్ అయ్యారు. బుధవారం మీడియాతో మాట్లాడిన మంత్రి... కవిత నాలుక దగ్గర పెట్టుకొని మాట్లాడాలని హెచ్చరించారు. బీఆర్ఎస్ పార్టీ పదవులు ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఇచ్చాక సామాజిక న్యాయం గురించి మాట్లాడాలని హితవుపలికారు. పూలే విగ్రహం పేరుతో కవిత రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. కవిత లిక్కర్ కేసులో బిజీ లేనట్టు?న్నారని... అందుకే కొత్త నినాదం ఎత్తుకున్నారని మంత్రి పొన్నం ఎద్దేవా చేశారు. కులగణన చేస్తామని మాట ఇచ్చామని... చేస్తున్నామని మంత్రి తెలిపారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక దేశ వ్యాప్తంగా కులగణన చేస్తామన్నారు. కులగణనకి సంబంధించి ప్రభుత్వానికి సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరారు. కులగణన శాస్త్రీయంగా జరుగుతుందని స్పష్టం చేశారు. కులగణన బలహీన వర్గాల కోసం తీసుకుంటున్న నిర్ణయం అని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

# కమలం - కారు అలయ్ బలయ్

## ఉద్యోగాల భర్తీ పూచీ నాదే

- వారి ఉద్యోగాలు ఊడడంతో నిరుద్యోగులకు ఉద్యోగాలు
- గత ప్రభుత్వంలో వారికే ఉద్యోగాలు ఇచ్చుకున్నారు
- అవాకులు పేలుతున్న హరీష్‌కు గడ్డిపెట్టండి
- కెసిఆర్‌కు సిఎం రేవంత్ రెడ్డి సూచన



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

గత ప్రభుత్వంలో ఉన్న వారు తమ సొంత ఉద్యోగాలు మాత్రమే చూసుకున్నారని, పోరాడి తెలంగాణ తెచ్చుకున్న వారిని పట్టించుకోలేదని సిఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. వారి ఉద్యోగాలు పోవడంతో ఇప్పుడు తెలంగాణ బిడ్డలకు ఉద్యోగాలు వస్తున్నాయని అన్నారు. తమ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు 2 లక్షల ఉద్యోగాలకు కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. రాబోయే ఏడాదిలో తెలంగాణ రాష్ట్రంలో రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కొత్తగా ఎంపికైన 7,094 మంది స్టాఫ్ నర్సులకు రేవంత్ రెడ్డి అపాయింట్‌మెంట్ లెటర్లు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి.. అతి త్వరలోనే ఖాళీగా ఉన్న 15 వేల పోలీసు ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వానికి అప్పులు ఉన్నప్పటికీ.. ఆర్థిక భారం ఎక్కువ అయినప్పటికీ ఉద్యోగాలు ఇస్తున్నామని చెప్పారు. పదేళ్ల బీఆరెస్ పాలనలో నిరుద్యోగులకు ఒరిగిందేం లేదు. తమ కుటుంబ సభ్యులకు పదవుల గురించి తప్ప.. వాళ్లు రాష్ట్రంలో నిరుద్యోగులకు న్యాయం చేయాలనే ఆలోచన చేయలేదన్నారు. వాళ్ల ఉద్యోగాలు ఊడగొట్టగానే రాష్ట్రంలో యువతకు ఉద్యోగాలు వస్తున్నాయని అన్నారు. మేం ఉద్యోగాలు భర్తీ చేయడానికి ప్రయత్నిస్తుంటే మా ప్రభుత్వంపై హరీష్ శాపనార్థాలు ... మిగతా 6లో

# పత్రికా రంగానికి శర్మ విశిష్టసేవలు

వార్త 2లో



# నగర సిపి సంచలన నిర్ణయం

పంజాగుట్ట స్టేషన్ సిబ్బంది మొత్తం బదిలీ

వార్త 2లో




# హేళన చేసిన వారు ఆత్మపరిశీలన చేసుకోవాలి

పార్లమెంట్ సమావేశాల సందర్భంగా ప్రధాని మోడీ

వార్త 2లో

# నేడు ఎమ్మెల్యేగా కెసిఆర్ ప్రమాణం

## స్పీకర్ ఛాంబర్‌లో ప్రమాణ కార్యక్రమం

**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :**

బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గురువారం మధ్యాహ్నం 12 గంటలకు శాసనసభకు చేరుకోనున్నారు. ప్రతిపక్ష నేత ఛాంబర్‌లో కేసీఆర్ పూజలు చేయనున్నారు. అనంతరం సభాపతి గడ్డం ప్రసాద్ సమక్షంలో కేసీఆర్ గజ్వేల్ ఎమ్మెల్యేగా ప్రమాణం చేయనున్నారు. తుంటికి ఆపరేషన్ కావడంతో డాక్టర్ల సూచన మేరకు కేసీఆర్ గత కొంతకాలంగా విశ్రాంతి తీసుకుంటున్నారు. ఇటీవల కర్ర సాయంతో నడవగలుగుతున్నారు. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలందరినీ ఆహ్వానించారు. కెసిఆర్ ఎమ్మెల్యేగా ప్రమాణం చేయనుండడంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది. గతేడాది నవంబర్ లో ఎన్నికలు జరిగి, డిసెంబర్ లో ఫలితాలు వెలువడ్డాయి. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారం దక్కించుకోలేకపోయింది. కాంగ్రెస్ విజయకేతనం ఎగరవేసింది. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ గజ్వేల్, కామారెడ్డి నుంచి పోటీ చేశారు. గజ్వేల్‌లో గెలిచిన కేసీఆర్ ఇప్పటికీ వరకు ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేయలేదు. కొద్ది రోజుల క్రితం ఫాంహౌస్ బాత్రూమ్‌లో కేసీఆర్ జారి పడ్డారు. దీంతో ఆయన తుంటి ఎముక విరిగింది. వెంటనే ఆస్పత్రిలో చేరారు. పరీక్షించిన వైద్యులు శస్త్రచికిత్స చేశారు. కొద్దిరోజులు ఆస్పత్రిలో చికిత్స పొంది ఆ తరువాత డిశ్చార్జ్ అయ్యారు. నందినగర్‌లోని నివాసానికి చేరుకున్నారు. అనారోగ్యం కారణంగా ఇప్పటి వరకు కేసీఆర్ ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేయలేదు. ఆయన ఎప్పుడు ప్రమాణస్వీకారం చేస్తారనే దానిపై ఆయన కుమారుడు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టత ఇచ్చారు. త్వరలోనే కేసీఆర్ ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేస్తారని తెలిపారు. అందుకోసం మంచి ముహూర్తం చూసి తేదీ నిర్ణయిస్తారని వెల్లడించారు. ఈ క్రమంలో ప్రమాణస్వీకారానికి నేటి మధ్యాహ్నం ముహూర్తం ఖరారు చేశారు.

# 2న ఇంద్రవెల్లికి సిఎం రేవంత్ రాక

## ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి సీతక్క

**ఆదిలాబాద్, అక్షిత ప్రతినిధి :**

ఫిబ్రవరి 2న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంద్రవెల్లిలో పర్యటించనున్నారు. సిఎం పర్యటన నేపథ్యంలో ఇంద్రవెల్లిలో సభ ఏర్పాట్లను పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క కలెక్టర్ రాహుల్ రాజ్‌తో కలిసి బుధవారం పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. సీఎం సభకు త్వరగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఏర్పాట్లలో ఎలాంటి లోపాలు ఉండొద్దన్నారు. కాగా, ఇంద్రవెల్లి నుంచే పార్లమెంట్ ఎన్నికల శంఖారావాన్ని రేవంత్ రెడ్డిప్రారంభించనున్నారు. గతంలో పీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టగానే ఇంద్రవెల్లిలో భారీ సభ నిర్వహించిన ఆయన సీఎం అయిన తర్వాత కూడా తొలి సభను అక్కడే నిర్వహించబోతున్నారు. ఇంద్రవెల్లి అమరుల స్మారక స్మృతి వనానికి శంఖుస్థాపన చేయనున్నారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక తొలి సభ కావడంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది.

# నగర సిపి సంచలన నిర్ణయం

## పంజాగుట్ట స్టేషన్ సిబ్బంది మొత్తం బదిలీ

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి సంచలన నిర్ణయం తీసుకున్నారు. పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌ను ప్రక్షాళన చేస్తూ సీపీ ఆదేశాలు జారీ చేశారు. పంజాగుట్ట పోలీస్ స్టేషన్ సిబ్బంది మొత్తాన్ని మార్చేస్తూ సీపీ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇన్‌స్పెక్టర్ నుంచి హోంగార్డు వరకు మొత్తం 85 మంది సిబ్బందిని హైదరాబాద్ సీపీ బదిలీ చేశారు. భోదన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ వ్యవహారంతో పాటు కీలకమైన విషయాలు బయటకు పొక్కడంపై సీపీ ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. పంజాగుట్ట పోలీస్‌స్టేషన్ ఎస్ఐ మొదలు.. హోంగార్డ్ వరకు సిబ్బందిని బదిలీ చేశారు. 85 మంది సిబ్బందిని ఒకేసారి బదిలీ చేయడం ఇదే మొదటిసారి. నగరంలోని వివిధ పోలీస్ స్టేషన్ నుంచి కొత్తగా సిబ్బందిని పంజాగుట్టకు నియామకం జరిగింది. కీలకమైన విషయాలు బయటకి పొక్కడంపై ఆగ్రహంగా ఉన్న ప్రభుత్వం.. ప్రజా భవన్‌లోని ప్రభుత్వ సమాచారాన్ని ఎప్పటికప్పుడు చేరవేస్తున్నారని ఆరోపణలపై బదిలీ వేటు వేసినట్లు సమాచారం. మాజీ ప్రభుత్వ పెద్దలకు సమాచారం చేరవేస్తున్నారనే ఆరోపణల నేపథ్యంలో పంజాగుట్ట పోలీస్ స్టేషన్ సిబ్బంది మొత్తంపై బదిలీ వేటు పడింది. పంజాగుట్ట పోలీస్‌స్టేషన్‌కు కొత్త సిబ్బందిని సీపీ కేటాయించారు. నగరంలోని వివిధ పోలీస్‌స్టేషన్ల నుంచి పంజాగుట్ట పీఎస్‌కు కొత్త సిబ్బంది నియమించారు. ఒకే పోలీస్‌స్టేషన్ నుంచి 85 మంది సిబ్బందిని బదిలీ చేయడం ఇదే మొదటి సారి. ఇప్పటికే 82 మందికి కొత్తగా పోస్టింగ్‌లు ఇచ్చారు.

# కంఠమహేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి.

## కాంగ్రెస్ ప్రభుత్వం లోనే దేవాలయాల అభివృద్ధి

**కోదాడ అక్షిత ప్రతినిధి**

కోదాడ నియోజకవర్గంలోని చిలుకూరు గ్రామంలో నిర్మిస్తున్న గౌడ కులస్తుల ఆరాధ్య దైవం శ్రీ కంఠ మహేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించిన కోదాడ శాసనసభ్యులు ఉత్తం పద్మావతి రెడ్డి. గౌడ పెద్దలు సన్నిధిలో చిలుకూరు గౌడ సంఘ నాయకులు స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి నీ ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని మతాల, కులాల దేవాలయాలను అభివృద్ధి చేయడం కోసం సహాయ సహకారాలు అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమములో గౌడ సంఘ రాష్ట్ర నాయకులు కొండా కోటయ్య గౌడ్,మండల నాయకులు కొండా వెంకయ్య గౌడ్, ముక్క లక్ష్మినారాయణ గౌడ్,బాలేబొయిన రవి గౌడ్, కొండా శేషయ్య గౌడ్, మండవ అచ్చయ్య గౌడ్, కొండా గోవర్ధన్ గౌడ్ , కసాని దశరథ గౌడ్,కట్టికొల లక్సీనర్సు గౌడ్, గ్రామ పెద్దలు, నాయకులు పాల్గొన్నారు.



# వికసిత భారతావనిని నిర్మించే లక్ష్యం

గడచిన పదేళ్లలో ఎన్నో మైలురాళ్లు చేరుకున్నాం

ఆత్మనిర్భర్ భారత్, మేకిన్ ఇండియా మన బలాలు

సంక్షేమాన్ని, అభివృద్ధిని సమపాళ్లలో స్వీకరించాం

నారీశక్తి వందన్ అధినీయం బిల్లును ఆమోదించాం

తొలిసారి నమో భారత్ రైలును ఆవిష్కరించాం

ఆసియా క్రీడల్లో అద్భుత ఫలితాలు సాధించిన క్రీడాకారులు

తెలంగాణలో గిరిజన వర్సిటీ ఏర్పాటు చేశాం

5జి నెట్‌వర్క్‌ను వేగంగా విస్తరిస్తున్నాం

ఉభయసభలను ఉద్దేశించిన ప్రసంగించిన రాష్ట్రపతి ముర్ము

**న్యూఢిల్లీ,**

వికసిత భారతావనిని నిర్మించే పనిలో గడిచిన పదేళ్లలో ఎన్నో మైలు రాళ్లు చేరుకున్నామని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేర్కొన్నారు. ఆత్మనిర్భర్ భారత్, మేకిన్ ఇండియా మన బలాలుగా మారాయని అన్నారు. తమ ప్రభుత్వం సంక్షేమాన్ని, అభివృద్ధిని సమపాళ్లలో చూస్తుందని.. దేశాభివృద్ధి కోసం కట్టుబడి ఉందని ఆమె అన్నారు. నూతన పార్లమెంటు భవనంలో తనది తొలి ప్రసంగమని చెప్పారు. భారత సంస్కృతి సభ్యత ఎంతో చైతన్యవంతమైనదని గుర్తు చేశారు.పార్లమెంటు సమావేశాల ప్రారంభం సందర్భంగా ఆమె ఉభయసభలను ఉద్దేశించి కీలక ప్రసంగం చేశారు. ఈ సందర్భంగా గత కొన్నేళ్లలో దేశం సాధించిన పలు విజయాలను రాష్ట్రపతి ప్రస్తావించారు. విజయాలకు సంబంధించి ప్రభుత్వం చూపిన చొరవను ఆమె ప్రశంసించారు. దేశంలో లక్షల మంది యువతకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చాం. నారీశక్తి వందన్ అధినీయం బిల్లును ఆమోదించడంతో చట్ట సభల్లోవారి ప్రాతినిధ్యం 33 శాతం పెరుగుతుంది. ఆసియా క్రీడల్లో తొలిసారి 107 పతకాలు, పారా క్రీడల్లో 111 పతకాలను భారత్ సాధించింది. తొలిసారి నమో భారత్ రైలును ఆవిష్కరించాం.



అయోధ్యలో రామమందిర నిర్మాణానికి ఉన్న అన్ని ఆటంకాలు అధిగమించి.. ప్రపంచమే మెచ్చేలా రాములవారి ఆలయాన్ని నిర్మించడంతో ఎన్నో ఏళ్ల భారతీయుల కల సాకారమైంది. పేదరిక నిర్మూలనే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నాం. తెలంగాణలో సమ్మక్క - సారక్క గిరిజన వర్సిటీకి శంకుస్థాపన చేశాం. దేశంలో 5జీ నెట్‌వర్క్ వేగంగా విస్తరిస్తోంది. అందుకు తగినట్లు టెక్నాలజీలో మార్పులు తీసుకొచ్చాం. రక్షణ, అంతరిక్ష రంగాల్లో కొత్త ఆవిష్కరణలు జరిగాయి. కొత్త క్రిమినల్ చట్టాలను ఆమోదించుకున్నాం. భగవాన్ బిర్సాముండా జన్మదిన్నాన్ని జన్ జాతీయ దివస్‌గా జరుపుకుంటున్నాం. చంద్రుడి దక్షిణ ధ్రువంపై దిగిన తొలి దేశంగా భారత్ చరిత్ర సృష్టించింది. సూర్యుడిపై ప్రయోగాల్లో భాగంగా ఆదిత్య ఎల్ - 1 మిషన్ విజయవంతం అయింది. జీ 20 సమావేశాలను విజయవంతంగా నిర్వహించాం' అని ముర్ము తన ప్రసంగంలో ప్రస్తావించారు. 'దేశ అభివృద్ధి యువశక్తి, నారీ శక్తి, రైతులు, పేదలు అనే స్తంభాలపై ఆధారపడి ఉంది. ఏక్ భారత్ శ్రేష్ఠ్ భారత్ స్ఫూర్తితో ముందుకెళ్తున్నాం. గ్రీన్ మొబిలిటీని ప్రోత్సహిస్తున్నాం. సౌర విద్యుదుత్పత్తిలో భారత్ ప్రపంచంలోనే 5వ స్థానంలో ఉంది. నా చిన్నప్పటి నుంచి గరీబీ హఠావో నినాదాలు వింటున్నా. ప్రస్తుతం దేశంలో పేదరికాన్ని పారద్రోలే కార్యక్రమం జరుగుతోంది. ప్రపంచంలోనే అత్యుత్తమ బ్యాంకింగ్ వ్యవస్థలో భారత్ ఒకటిగా ఉంది. రూ.4 లక్షల కోట్లు వెచ్చించి దేశమంతటా తాగునీటి వసతి కల్పిస్తున్నాం. 10 కోట్లకుపైగా ఉజ్వల కనెక్షన్లు, కరోనా సమయంలో 80 కోట్ల మందికి ఉచిత రేషన్ అందించాం. రూ.7 లక్షల ఆదాయం వరకు పన్ను లేకుండా చేశాం. సామాన్యులపై భారం పడకుండా ట్యాక్సుల్లో సంస్కరణలు తీసుకొచ్చాం. 2 కోట్లకుపైగా మహిళలు స్వయం సమృద్ధి సాధించారు. 4.10 కోట్ల మందికి ఇళ్లు నిర్మించి ఇచ్చాం. కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా 10 కోట్ల మంది రైతులకు పెట్టుబడి సాయమందిస్తున్నాం. కరోనా, యుద్ధాల ప్రభావం ధరల పెరుగుదలపై పడకుండా జాగ్రత్తపడ్డాం. రష్యా - ఉక్రెయిన్, ఇజ్రాయెల్ - పాలస్తీనా యుద్ధాల వేళ ద్రవ్యోల్బణాన్ని అదుపు చేశాం. పదేళ్లలో ఆదివాసీ గ్రామాలకు విద్యుత్ సౌకర్యం కల్పించాం. ఆయా ప్రాంతాలకు శుద్ధ జలాలు అందిస్తున్నాం. ట్రాన్స్‌జెండర్లకు సమాజంలో గౌరవస్థానం కల్పించాం' అని రాష్ట్రపతి తన ప్రసంగంలో పేర్కొన్నారు. చైనాలోని హాంగ్‌జౌలో గతేడాది జరిగిన ఆసియా క్రీడల్లో భారత ఆటగాళ్లు సాధించిన విజయాలను ద్రౌపది ముర్ము గుర్తుచేశారు. 2018లో ఇండోనేషియాలోని జకార్తా, పాలెంబాంగ్‌లలో గెలిచిన 70 కంటే ఎక్కువగా భారత్ 107 పతకాలు సాధించిందని ఆమె ప్రశంసించారు. భారత ప్లేయర్లు సునాయాసంగా 100కి పైగా పతకాలను సాధించి చరిత్ర సృష్టించారని కొనియాడారు. 2018 ఆసియా క్రీడల్లో 8వ స్థానంలో నిలిచిన భారత్ గతేడాది క్రీడల్లో నాలుగవ స్థానంలో నిలిందని గుర్తుచేశారు. పతకాల పట్టికలో చైనా, జపాన్, దక్షిణ కొరియా తర్వాతి స్థానంలో ఇండియా నిలిచిందని హర్షం వ్యక్తం చేశారు. గతేడాది భారత్ విజయాలతో నిండిందని, అనేక విజయాలు ఉన్నాయని ఆమె ప్రస్తావించారు. అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించిందని ప్రస్తావించారు. చంద్రుడి దక్షిణ ధ్రువాన్ని చేరుకున్న మొట్టమొదటి దేశంగా నిలిచిందన్నారు. జీ20 సమ్మిట్‌ను భారత్ విజయవంతంగా నిర్వహించిందని చెప్పారు. ఆసియా గేమ్స్‌లో 100కు పైగా పతకాలు, అటల్ టన్నెల్ ప్రారంభంతో పాటు పలు విజయాలను ఆమె పేర్కొన్నారు.

# బల్దియా ట్రాఫిక్ కట్టడి

## మూడు కమిషనరేట్ల పరిధిలో కార్యాచరణ

## ట్రాఫిక్ చిక్కులు వీడేలా చర్యలు

## ఉన్నతస్థాయి సమీక్షలో సిఎం రేవంత్ ఆదేశాలు





**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో ట్రాఫిక్ నియంత్రణపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఫోకస్ చేశారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ట్రాఫిక్ నియంత్రణను పోలీస్ విభాగం అత్యంత ప్రాధాన్యంగా తీసుకోవాలని సూచిస్తూ సీఎం రేవంత్ కీలక నిర్ణయాలు తీసుకున్నారు. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ల పోలీస్ అధికారులు, మున్సిపల్ జోనల్ కమిషనర్లు సమన్వయంతో ట్రాఫిక్ నియంత్రణపై దృష్టి పెట్టాలన్నారు. నెలకోసారి సమావేశమై ట్రాఫిక్ ఇబ్బందులు, వాటిని అధిగమించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించాలని సీఎం రేవంత్ రెడ్డి బుధవారం సూచించారు. దరాబాద్ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా గ్రేటర్ సిటీలో ట్రాఫిక్ నియంత్రణ, నిర్వహణపై సమగ్ర ప్రణాళికను రూపొందించాలని రేవంత్ ఆదేశించారు. కన్సలెన్సీలకు బాధ్యతలు అప్పగించి ప్రత్యేకంగా అధ్యయనం చేయించాలని చెప్పారు. ట్రాఫిక్ సిబ్బంది కొరతను అధిగమించేందుకు వెంటనే తగినంత మంది హోంగార్డుల నియామకాలు చేపట్టాలని... మూడు నెలల్లోగా ఈ ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశించారు. వివిధ విభాగాల్లో పని చేస్తున్న హోంగార్డులను వెంటనే ట్రాఫిక్ విభాగానికి తిరిగి రప్పించాలన్నారు. ట్రాఫిక్ నియంత్రణ విధులకు వారి సేవలను వాడుకోవాలని రేవంత్ కీలక సూచనలు చేశారు. ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉండే సమయాల్లో (పీక్ అవర్స్‌లో) లా అండ్ ఆర్డర్ విధులు నిర్వర్తించే పోలీసులను గ్రేటర్ సిటీ ట్రాఫిక్ నియంత్రణ విధులకు వినియోగించుకోవాలన్నారు. జీహెచ్ఎంసీలో ఇప్పుడున్న ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ల స్థాయిని అప్ గ్రేడ్ చేయాలని.. సరిపడే సంఖ్యలో సిబ్బంది ఉండేలా స్టేషన్లను పునర్ వ్యవ్యస్థీకరించాలని రేవంత్ రెడ్డి ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సిటీలో రహదారులు, జంక్షన్ల విస్తరణపై తెలంగాణ ప్రభుత్వం దృష్టి సారిస్తోంది. రద్దీ ఎక్కువగా ఉండే జంక్షన్లలో ఎల్బీ నగర్ జంక్షన్ తరహాలో సబ్ వే, అండర్ పాస్, సర్ఫేస్ వే నిర్మాణాలు చేపట్టే అవకాశాలను సైతం పరిశీలించాలని రేవంత్ సూచించారు.÷-రస్తుతం జీహెచ్ఎంసీ పరిధిలో అన్ని జంక్షన్లు, రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో కేవలం ఆటోమేటిక్ సిగ్నల్ వ్యవస్థ మీద ఆధారపడుతున్నాం. ట్రాఫిక్ సిబ్బంది అక్కడ ఉండేలా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. సిటీలో పార్కింగ్ సమస్యను అధిగమించేందుకు మల్టీ లెవల్ కార్ పార్కింగ్ సెంటర్ల నిర్మాణాలు చేపట్టాలన్నారు. అందుకు అవసరమైన ప్రత్యేక పార్కింగ్ పాలసీని రూపొందించాలని అధికారులకు రేవంత్ కీలక సూచనలు చేశారు.

# హేళన చేసిన వారు ఆత్మపరిశీలన చేసుకోవాలి

## పార్లమెంట్ సమావేశాల సందర్భంగా ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి:**

):పార్లమెంటు సమావేశాలు జరుగుతున్నప్పుడు గతంలో ప్రజాస్వామ్యాన్ని హేళన చేసే విధంగా పలువురు ఎంపీలు ప్రవర్తించారని.. వారు ఆత్మవిమర్శ చేసుకోవాలని ప్రధాని నరేంద్ర మోదీ సూచించారు. పార్లమెంటు సమావేశాల ప్రారంభం సందర్భంగా ఆయన ఢిల్లీలో మాట్లాడుతూ.. సమావేశాలు ఫలప్రదంగా జరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. రాజ్యాంగ విలువలను కించపరిచే వారు, చివరి సెషన్‌లోనైనా ఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు. ప్రస్తుత 17వ లోక్‌సభకు ఇవే చివరి సమావేశాలు కానుండగా నూతన పార్లమెంటు భవనాన్ని ప్రారంభించాక తొలిసారిగా బ్జడెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. ఈ ఏడాదిలోనే లోక్‌సభ ఎన్నికలు ఉండటంతో ఈ సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం మధ్యంతర బ్జడెట్‌ను ప్రవేశపెట్టనుంది. బుధవారం ప్రారంభమయ్యే పార్లమెంటు సమావేశాలు ఫిబ్రవరి 9వ తేదీ వరకు కొనసాగనున్నాయి.

# ప్రజా యుద్ధ నౌక గద్దర్ కు నివాళులు



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

ప్రజాయుద్ధ నౌక, ప్రజా గాయకుడు గద్దర్ జయంతి వేడుకలు బుదవారం మిర్యాలగూడలో అమరవీరుల స్థూపం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా సామజికవేత్త డాక్టర్ జాడి రాజు,టిటిఎఫ్ ప్రభాకర్, విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు అంబటి నాగయ్యలు మాట్లాడుతూ గద్దర్ పాటల ద్వారా ప్రజలను చైతన్య పర్చి తెలంగాణా సాధన కృషి చేశారని చెప్పారు.ప్రజా సమస్యలపై, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజల పక్షాన పోరాడి పరిష్కారానికి కృషి చేశారని చెప్పారు.ఆయన ఆట పాట ప్రజలను ఉద్యమం వైపు ఆకర్షించిందని చెప్పారు.గద్దర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.కార్యక్రముంలో రామయ్య, డేగ విటి, దశరథ్ నాయక్, దారం మల్లేష్ యాదవ్, సుదర్శన్,వెంకయ్య యాదవ్,సుధాకర్, హరి కృష్ణ, గురవయ్య, నాగ నాయక్, రాంబాబు పాల్గొన్నారు.

# ఆడపిల్లకు చేయూతనిస్తున్న డాక్టర్ సంతోష్ కుమార్

**చేర్యాల,జనవరి 31 అక్షిత ప్రతినిధి:**

అక్షర హాస్పిటల్ లో జన్మించిన ప్రతి ఆడపిల్లకు 5116/ రూ"లు ఇచ్చి గొప్ప మనసు చాటుకుంటున్న డాక్టర్ సంతోష్ కుమార్. సిద్దిపేట జిల్లా చేర్యాల పట్టణంలోని అక్షర హాస్పిటల్ నందు అంగవైకల్యం కలిగిన ఒక మహిళా డెలివరీ నిమిత్తం అక్షర హాస్పిటల్ లో చేరి ఆడపిల్లకు జన్మనిచ్చింది. ఈమధ్య కాలంలో ఆడపిల్లలు వద్దు అంటున్న తల్లితండ్రులకు, మీకు మేము అండగా ఉన్నామంటూ అక్షర హాస్పిటల్ లో జన్మించిన ప్రతి ఆడపిల్లకు 5116,రూ"లు ఇస్తూ అండగా నిలుస్తుంది. బుధవారం డాక్టర్ సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో చేర్యాల మున్సిపల్ కమిషనర్ రాజేంద్ర కుమార్ మరియు ఎస్ ఐ దామోదర్ చేతులమీదుగా ఆడపిల్లకు జన్మనిచ్చిన తల్లితండ్రులకు 5116, రూ" ల చెక్కును అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ రోజుల్లో కొన్ని ప్రయివేటు హాస్పిటల్స్ లో విపరీతంగా డబ్బులు వసూలు చేస్తూ ఇబ్బందులకు గురిచేస్తుంటారు.కానీ ఇలాంటి గొప్ప మనసున్న డాక్టర్ సంతోష్ అతితక్కువ ఖర్చుతో ట్రీట్మెంట్ చేస్తూ పుట్టిన ప్రతి ఆడపిల్లకు 5116, రూ"లను ఇవ్వడంతో మానవత్వం కలిగిన డాక్టర్ సంతోష్ కుమారును అభినందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్వేత ఎంఎస్ ఓబిజి,డాక్టర్ ఆకాష్ వర్ధన్ మరియు హాస్పిటల్ డైరెక్టర్ చల్ల సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పద్మశ్రీ పురస్కారంకు ఎన్నికైన కూరెళ్ళకు బిఎస్పి సన్మానం

- కూరెళ్ల విఠలాచార్య గొప్ప మనిషి
- బి ఎస్ పి నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి మేడి ప్రియదర్శిని

నకిరేకల్ అక్షిత ప్రతినిధి



భారత ప్రభుత్వం గణతంత్ర దినోత్సవం సందర్భంగా సాహిత్య విషిష్ఠ సేవలను గుర్తించి డా. కూరెళ్ళ విఠలాచార్యకు పద్మ శ్రీ పురస్కారం లభించిన సందర్భంగా వెల్లంకి గ్రామంలో తన స్వగృహంలో బివిస్పి ఆద్వర్యంలో సన్మానం చేసి అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా బి ఎస్ పి నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి మేడి ప్రియదర్శిని మాట్లాడుతూ తనకు మిగిలిన ఏకైక ఆస్తి ఇంటిని గ్రంథాలయంగా మార్చిన గొప్ప మనిషి కవి డాక్టర్ కూరెళ్ల విఠలాచార్య అని అన్నారు.కూరెళ్ల అందరివాడని, ఆయన సేవలు మనందరికీ అవసరమని అన్నారు.పెన్షన్ డబ్బులతో మహా గ్రంథాలయాన్ని ఏర్పాటు చేసి లక్షల పుస్తకాలు సేకరించిన మహోన్నత వ్యక్తి విఠలాచార్య అని కొనియాడారు.చిన్నతనం నుంచే అనేక కష్టాలను చూసిన వ్యక్తి ఏడేళ్ల ప్రాయంలోనే రచనలు చేయడం ఆయనకున్న పట్టుదలకు నిదర్శనమన్నారు.ఉమ్మడి జిల్లావ్యాప్తంగా అనేక సాహితీ,విద్యాసంస్థల ఏర్పాటుకు కృషి చేశారన్నారు. ఆయన సహకారంతో అనేక మంది విద్యార్థులు పైకెదిగి ప్రస్తుతం వివిధ హోదాల్లో ఉన్నారని తెలిపారు.తన ఇంటినే గ్రంథాలయంగా మార్చి దేశ వ్యాప్తంగా ప్రాచుర్యం పొంది జీవితాన్నే సాహిత్యానికి అంకితమిచ్చిన డా.కూరేళ్ళ విఠలాచార్య ఈ ప్రాంత వాసులు కావడం చాలా గర్వకారణంగా ఉందన్నారు. దేశ అత్యున్నత పురస్కారం పద్మశ్రీ లభించడం చాలా అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మేడి సంతోష్, చిట్యాల మండల అధ్యక్షులు జోగు శేఖర్, కేతాపల్లి మండల అధ్యక్షులు ఎడ్ల విజయ్,రామన్నపేట మండల ఉపాధక్షులు గుని రాజు, ప్రధాన కార్యదర్శి నకిరేకంటి నర్సింహా, మండల మహిళా కన్వీనర్ బందెల అనిత, కొంగరి రాజా తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ కక్షతోనే ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ పై ఈడి నోటీసులు

సూరారపు పరీక్షణ్ రాజ్ ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ అధికార ప్రతినిధి



సూర్యాపేట /అక్షిత ప్రతినిధి:

ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ అధ్యక్షులు ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ రానున్న ఎంపీ ఎలక్షన్లలో ప్రచారం చేయకుండా అడ్డుకోవడమే భాగంగా బిజెపి ఈడీ ను ఉపయోగించి కేజ్రీవాల్ గారిని అరెస్టు చేయాలని కుట్రలు చేస్తుంది దానిలో భాగంగానే నాలుగు సార్లు ఈడి నోటీసులు ఇచ్చింది రాజ్యాంగ బద్ధమైన స్వతంత్ర ప్రతిపత్తి కలిగినటువంటి ఇడి, బీజేపీ జెబు సంస్థలుగా మారిపోవడం భారత రాజ్యాంగ విలువలను అవమానించినట్లు అని సూరారపు పరీక్షణ్ రాజ్ తెలియజేశారు. ఆమ్ ఆద్మీ పార్టీ విద్యాశాఖ మంత్రి మనిషి సిసోడియాని వైద్యశాఖ మంత్రి సత్యేంద్ర సింగ్ జైని ఎంపీ సంజయ్ సింగ్ ని అరెస్ట్ చేశారు .కానీ వాళ్ళ వద్ద ఒక లక్ష రూపాయలు కూడా ఇడి పట్టుకోలేకపోయింది. దీని అర్థం అమ్ ఆద్మీ పార్టీ నాయకుల నీతినిజాయితీయే.కానీ బీజేపీ, ఇడి కలిసి ఆమ్ ఆద్మీ పార్టీని అధికారంలోకి రాకుండా కుట్రలు చేస్తున్నాయి. ఎంపీ ఎన్నికలలో 30 పైగా సీట్లు ఆమ్ ఆద్మీ పార్టీ కైవసం చేసుకుంటుందనే భయంతో చేస్తున్న వీళ్ళ కుట్రలు ప్రజలు తిప్పికొడతారు భావి భారత ప్రధాని అరవింద్ క్రేజీ వాల్ అవుతారని ఆయన అన్నారు.ఫిబ్రవరి 2వ తారీఖు న క్రేజీ వాల్ని అరెస్టు చేస్తే బిజెపి ప్రభుత్వం మూల్యం చెల్లించుకోక తప్పదు అని సూరారపు పరీక్ష రాజ్ హెచ్చరించారు.

## పద్మశ్రీ అవార్డు అందుకోబోతున్న కూరెళ్ళకి చిరు సత్కారం

నకిరేకల్ అక్షిత ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం వెల్లంకి గ్రామానికి చెందిన కవి సామ్రాట్ పద్మశ్రీ అవార్డు గ్రహీత గ్రామీణ గ్రంథాలయాలు వ్యవస్థాపకులు డాక్టర్ కూరెళ్ళ విఠలాచార్యులు గారికి కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ఇటీవల ప్రకటించిన సందర్భంగా ఈరోజు కూరెళ్ళ గ్రంథాలయం మీ సందర్శించి వారిని సత్కరించడం జరిగిందనీ సామాజిక కార్యకర్త నోముల యాదగిరి వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తన ఇంటినే గ్రంథాలయంగా మార్చి 10 సంవత్సరాల కాలంలో రెండు లక్షల పుస్తకాలు సమకూర్చి రాష్ట్రంలో అని కావాలి పొందు దేశంలో కూడా పద్మశ్రీ అవార్డు రావడం అభినందనీయమని వారి అడుగుజాడల్లో యువత ప్రతి గ్రామంలో గ్రంథాలయాలు ఏర్పాటు చేస్తూ సామాజిక చైతన్య కార్యక్రమాల్లో ముందుండాలని వారు కోరారు... ఈ కార్యక్రమంలో టీవీ యాంకర్ నర్సయ్య తాత , సామాజిక కార్యకర్త వేముల సైదులు , కెమెరామెన్ ఈదులకంటి శివకుమార్ , వేల్లంకి గ్రంథ పాలకుడు తాటిపాముల స్వామి తదితరులు పాల్గొన్నారు.



## నకిరేకల్ సుందరీకరనే లక్ష్యం....









నిధులకు వెనుకాడం.. నాణ్యతలో రాజీపడం..

రాజకీయాలకు అతీతంగా నకిరేకల్ అభివృద్ధి....

నకిరేకల్ ని సుందరంగా తీర్చిదిద్దుకుందాం....

గత పాలకుల నిర్లక్ష్యం వల్ల అనేక సమస్యలు

అందరి భాగస్వామ్యంతో భవిష్యత్తు తరాలకు అందమైన పట్టణాన్ని అందిద్దాం....

నకిరేకల్ మాస్టర్ ప్లాన్ పునర్విభజన సమావేశంలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

నకిరేకల్ అక్షిత ప్రతినిధి

నకిరేకల్ పట్టణాన్ని మరింత సుందరీకరనే తమ లక్ష్యమని.. అందుకోసం ఎన్ని నిధులైన వెనుకాడేది లేదని.. నాణ్యతలో ఏమాత్రం రాజీపడమని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు.పట్టణం దిన దినాభివృద్ధి చెందుతున్న తరుణంలో.. అందుకు తగిన విధంగా పట్టణాన్ని రూపందించు కోవడంలో అన్ని వర్గాల ప్రజలు, రాజకీయ నాయకులూ రాజకీయాలకు అతీతంగా ముందుకు రావాలని.. నకిరేకల్ పట్టణాన్ని మరింత సుందర పట్టణంగా తీర్చిదిద్దుకుని భావితరాలకు అద్భుతమైన పట్టణాన్ని అందించడం సాధ్యమవుతుందన్నారు. బుధవారం నాడు పట్టణంలోని శకుంతల ఫంక్షన్ హాల్ లో జరిగిన మాస్టర్ ప్లాన్ పునర్విభజన సమావేశానికి హాజరై మాట్లాడారు. గతంలో ఉన్న పాలకులు, పట్టించుకోక పోవడం వల్లనే పట్టణంలో రోడ్లు, డ్రెయినేజీ సమస్యలు ఉన్నాయి అని అన్నారు . ప్రజలు వీటిని గుర్తించాలన్నారు.ఇప్పటికైనా మన మాస్టర్ ప్లాన్ ను సరిచేసుకొని భవిషత్తు తరాలకు సుందరమైన పట్టణాన్ని అందించుకుందాము అన్నారు.వివిధ సమస్యలపై ప్రముఖుల నుండి వచ్చిన సలహాలను స్వీకరించి ప్రతి సమస్య ప్రజలకు అనుకూలంగా నిర్ణయం తీసుకుంటామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ పార్టీల నాయకులు, వ్యాపారవేత్తలు, మేధావులు, తదితరులు పాల్గొన్నారు..

## వంగ సుదర్శన్ రెడ్డి నగర్ జిపి వార్డు సభ్యులను...!! సన్మానించిన సర్పంచ్: కోనేటి స్వామి....!!





జనగామ, అక్షత ప్రతినిధి:

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని వంగ సుదర్శన్ రెడ్డి నగర్ గ్రామపంచాయతీ పాలకవర్గాన్ని సన్మానించిన గ్రామ సర్పంచ్ కోనేటి స్వామి...వంగ సుదర్శన్ రెడ్డి ( వి ఎస్ ఆర్) నగర్ గ్రామపంచాయతీ పాలకవర్గాన్ని బుధవారం రోజు గ్రామపంచాయతీ ఆవరణంలో ఉప సర్పంచ్ , వార్డు సభ్యులు, ఏఎన్ఎం అంగన్వాడి టీచర్, లైన్మెన్ ఆశ వర్కర్ సి ఏలను సన్మానించడం జరిగిందని గ్రామ సర్పంచ్ కోనేటి స్వామి తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన గ్రామపంచాయతీ రాష్ట్రస్థాయిలో ఒకటి, జిల్లా స్థాయిలో ఒకటి, మండల స్థాయిలో మూడు అవార్డులు, అందుకోవడం జరిగిందన్నారు. నాడు జరిగిన పల్లె ప్రగతి కార్యక్రమంలో జిల్లాలో ఆదర్శ గ్రామంగా ఎంపిక కావడం జరిగింది అన్నారు. నాటి నుండి నేటి వరకు ఎలాంటి కార్యక్రమం పిలుపునిచ్చిన నా వెన్నంటి ఉండి ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన పాలకవర్గానికి అధికారులకు మండల పాత్రికేయులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ చవాన్ నరేష్, వార్డు సభ్యులు కృష్ణవేణి, అనసూయ, రాజు, రజిత, ఏఎన్ఎం ప్రణీత, అంగన్వాడి టీచర్ హాజీర, సిఏలు సిద్దేశ్వరి, గోవిందా, సురేందర్ రెడ్డి, సత్యనారాయణ, కళ్యాణం ధనంజయ్ కుమార్, జిట్ట శ్రీకాంత్ , భాను కుమార్ , రాములు, రామచంద్రం, అన్వర్ , తదితరులు పాల్గొన్నారు...

## పెండింగ్ చలాన్ల చెల్లింపు గడువు పెంపు

వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



వరంగల్, అక్షిత బ్యూరో:

పెండింగ్ ట్రాఫిక్ చలాన్లపై రాయితీతో చెల్లించే గడువును పొడిగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. గతంలో విధించిన గడువు నేటితో ముగుస్తున్న నేపథ్యంలో ఫిబ్రవరి 15 వరకు పొడిగిస్తూ తాజాగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. డిసెంబర్ 25 వరకు ఉన్న చలాన్లపై మాత్రమే ఈ రాయితీ వర్తిస్తుంది. బైక్, ఆటోలకు 80%, ఆర్టీసీ బస్సులకు 90%, ఇతర వాహనాలకు 60% డిస్కౌంట్ ప్రకటించింది.

## మహనీయుల విగ్రహాల స్థాపనకు భూమి పూజ..సర్పంచ్ గుర్రాల పరమేష్



మునుగోడు, అక్షిత ప్రతినిధి:



మహనీయుల విగ్రహ ప్రతిష్టాపనకు భూమి పూజ కార్యక్రమం బుధవారం సింగారం గ్రామంలో సర్పంచ్ గుర్రాల పరమేష్ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశ పితామహులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మరియు డాక్టర్ జగ్జీవన్ రామ్ విగ్రహాలను ప్రతిష్టాపనకు భూమి పూజ చేసి విగ్రహాలను ఏర్పాటు చేసే దిశగా ముందుకు సాగుతామని అన్నారు. మహనీయుల ఆశయ సాధన కోసం పీడిత తాడిత ప్రజల పక్షాన భారత రాజ్యాంగాన్ని రక్షించుకునే దిశలో అడుగులు వేసి దళిత బహుజన సాధికారత సాధించే దిశలో ముందుకు సాగుతామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వై వేణు, ఉప సర్పంచ్ వట్టి వెంకటరెడ్డి, వార్డు సభ్యులు గుర్రాల సురేష్ ,మాజీ సర్పంచ్ జిల్లా వెంకటేష్, అట్ట మల్ల నారాయణరెడ్డి కోడి యాదయ్య ఉప్పునూతల శ్రీశైలం, మేడి చంద్ర స్వామి ,ఉప్పునూతల ఉపేందర్, పిట్టల గుర్రాల మహేష్ ,గుర్రాల మణిదీప్, గ్రామపంచాయతీ సిబ్బంది గుర్రాల సుఖేందర్ తదితరులు పాల్గొన్నారు.

## వంద శాతం పన్నుల వసూళ్లు చేయాలి ..

బల్దియా అదనపు కమీషనర్ ఆనిసుర్ రషీద్



వరంగల్, అక్షిత బ్యూరో:

వంద శాతం పన్నుల వసూళ్లు చేయాలని బల్దియా అదనపు కమీషనర్,వరంగల్ సర్కిల్ పన్నుల వసూలు సూపర్ వైజింగ్ ఆఫీసర్ ఆనిసుర్ రషీద్ అన్నారు. మంగళవారం బల్దియా పరిధి లోని వివిధ ప్రాంతాల్లో కొనసాగుతున్న పన్నుల వసూళ్లు విధానాన్ని క్షేత్ర స్థాయి లో పరిశీలించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ కమీషనర్ ఆదేశించిన మేరకు పన్నుల వసూళ్లు నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా జరగాలని,ప్రణాళిక బద్దంగా వసూళ్లు కొనసాగాలని,పన్ను లు చెల్లించకుంటే నోటీసులు జారీ చేసి వసూళ్లు జరపాలని టాప్ 100 మంది పన్ను చెల్లింపుల జాబితా తయారు చేసుకొని క్రమ బద్ధంగా ముందుకు సాగాలని అదనపు కమీషనర్ అన్నారు. రూ.50 వేల పన్ను చెల్లించిన స్క్రాప్ యజమాని.... బల్దియా పరిధి 15 వ డివిజన్ కు చెందిన స్క్రాప్ యజమాని బకాయి ఉన్న ప్రాపర్టీ టాక్స్ రూ.50 వేలు అదనపు కమీషనర్ కు అందజేశారు.ఈ సందర్భం గా అదనపు కమీషనర్ మాట్లాడుతూ నగర వాసులు విధి గా పన్నులు చెల్లించి నగరాభివృద్ధి కి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ కమిషనర్ కృష్ణ రెడ్డి, రెవెన్యూ అధికారులు షాహ్జాది బేగం శ్రీనివాస్ , రెవిన్యూ ఇన్స్పెక్టర్ సునీల్ తో పాటు బిల్ కలెక్టర్ లు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత...!

జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పర్మర్ పింకేష్ కుమార్....!!

జనగామ, అక్షిత ప్రతినిధి:





బుధవారం నాడు, జనగామ పట్టణంలోని కుర్మవాడ 21, 23 వార్డుల్లో శానిటేషన్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నెహ్రూ పార్క్ వద్ద ఉన్న స్మశాన వాటికలో గల చెత్తను తొలగించాలన్నారు. రోడ్లపై మూత్ర విసర్జన చేస్తున్న వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. అలాగే వారికి 500 రూపాయల పెనాల్టీ విధించారు. ఈ మేరకు టాయిలెట్లను ఉపయోగించాలని ప్రజలందరినీ కోరారు. అదే విధంగా పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని పిలుపునిచ్చారు. అనంతరం అంబేద్కర్ నగర్ లోని నర్సరీలను, పట్టణ ప్రకృతి వనాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జనగామ మున్సిపల్ కమిషనర్ చంద్రమౌళి, వార్డు కౌన్సిలర్లు, పాల్గొన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక

సంపాదకీయం...

# నిరుద్యోగపు కొరడా దెబ్బలు



బూర్జువా రాజకీయ పార్టీలు సైతం అయిష్టంగానైనా, ఉపాధి కల్పించడం ప్రభుత్వాల బాధ్యతే అని ఒప్పుకోక తప్పడం లేదు. అది వెంటనే సాధ్యం కాదని చెప్తూ ప్రతీ ఒక్కరికీ "కనీస ప్రాథమిక ఆదాయం" కల్పించాలన్న ప్రతిపాదనను అవి ముందుకు తెస్తున్నాయి. ఐతే వాళ్ళు ప్రతిపాదిస్తున్న "కనీస ప్రాథమిక ఆదాయం" (బేసిక్ మినిమమ్ ఇన్‌కమ్) అత్యంత స్వల్పంగా ఉంది. అంతేగాక ఎప్పుడైనా దానిని చెల్లించడానికి నిరాకరించవచ్చు. అది ఒక ఎన్నికల హామీగా ఉండడం చేత కొత్తగా వచ్చే ఏ ప్రభుత్వమైనా దానిని రద్దు చేయవచ్చు. ఈ కనీస ప్రాథమిక ఆదాయం అనేది ప్రభుత్వం దయతో ఇచ్చే భిక్ష కాదు. నిజానికి ఏ నిరుద్యోగీ యాచకుడు కాదు. వారికి ఉద్యోగాలే కావాలి. వాటిని కల్పించడం ప్రభుత్వ బాధ్యత. ఆ బాధ్యతను నెరవేర్చడంలో విఫలమైనప్పుడు, ఈ దేశంలో ప్రతీ పౌరుడికీ గౌరవ ప్రదమైన జీవితం గడిపే హక్కు ఉన్నందున, ఒక హక్కుగా కనీస ప్రాథమిక ఆదాయాన్ని వాళ్ళు పొందగలగాలి.స్వతంత్రం వచ్చిన తర్వాత గతంలో ఎన్నడూ లేనంత ఘోరంగా నిరుద్యోగం నేడు నెలకొని వుంది. ఈ పరిస్థితి దాపురించడానికి రెండు స్పష్టమైన కారణాలున్నాయి. మొదటిది: కరోనా మహమ్మారి కాలంలో విధించిన లాక్‌డౌన్ సమయంలో తీవ్రంగా ఉత్పత్తి పడిపోయింది. ఉద్యోగాలూ పోయాయి. ఆ తర్వాత కాలంలో ఉత్పత్తి కోలుకుంది కాని ఆ మేరకు ఉద్యోగాలు తిరిగి కల్పించడం జరగలేదు. 2019-20 (కరోనాకి ముందరి ఏడాది)తో పోల్చితే 2023-24లో జిడిపి వృద్ధి 18 శాతం దాకా ఉంటుందని అంచనా వేస్తున్నారు. కాని 2019 నుండీ ఇప్పటిదాకా ఉపాధి కల్పనలో వృద్ధి మాత్రం సున్నా. ఇది సిఎంఐఇ సంస్థ ప్రకటించిన గణాంకాలను బట్టి కనిపిస్తోంది. ఇలా ఎందుకు జరిగింది? కరోనా అనంతర కాలంలో ఉత్పత్తి కోలుకోవడం అనేది భారీ పరిశ్రమల్లో, పెద్ద సంస్థల్లో ఎక్కువగా జరిగింది. వాటితో పోల్చితే చిన్న, మధ్య తరహా పరిశ్రమల్లో వృద్ధి బాగా తక్కువగా జరిగింది. ఉపాధి అవకాశాలు భారీ పరిశ్రమల్లో తక్కువగా ఉంటాయి. అదే చిన్న, మధ్య తరహా పరిశ్రమల్లో అధికంగా ఉంటాయి. ఉపాధిని ఎక్కువగా కల్పించే పరిశ్రమల్లో ఉత్పత్తి అభివృద్ధి తక్కువగా జరగడంతో ఉపాధి అవకాశాల్లో వృద్ధి సున్నా అయిపోయింది.

ఈ పరిస్థితికి మరో కారణం కూడా ఉంది. కరోనా రాకముందే 2019 నాటికే దేశంలో నిరుద్యోగం పరిస్థితి తీవ్రంగా ఉంది. 1973లో చమురు ధరలు ఒక్కసారి పెరగడంతో ద్రవ్యోల్బణం తారాస్థాయికి చేరింది. దాని ఫలితంగా ఆర్థిక మాంద్యం ఏర్పడింది. అది పెద్ద ఎత్తున ఉద్యోగాల కోతకు, వేతనాల కోతకు దారి తీసింది. అప్పటి నిరుద్యోగం పెరుగుదల రేటు కన్నా కూడా 2019లో నిరుద్యోగం పెరుగుదల తీవ్రంగా ఉంది. నిజానికి ఈ నిరుద్యోగం నయా ఉదారవాద విధానాల అమలు వలన అనివార్యంగా వ్యక్తం అయ్యే ధోరణి. దీనికి కరోనా మహమ్మారితో కాని, ఆ తర్వాత కాలంలో కోలుకోవడంతో కాని ఏ సంబంధమూ లేదు. ఇక్కడ కొట్టవచ్చినట్టు మనకు ఒక విషయం కనిపిస్తోంది. నయా ఉదారవాద విధానాల అమలు మొదలుకాక మునుపు కాలంతో పోల్చితే నయా ఉదారవాద కాలంలో జిడిపి వృద్ధి రేటు రెట్టింపు అయింది. ఇదే కాలంలో ఉపాధి కల్పన రేటు మాత్రం సగానికి సగం పడిపోయింది.దేశంలో శ్రామిక వర్గం సంఖ్య పెరుగుదల రేటు కన్నా కూడా ఉపాధి అవకాశాల కల్పన రేటు తక్కువగా ఉంది. ఆర్థిక వ్యవస్థపై నియంత్రణలను తొలగించడంతో ఉపాధిని హరించే సాంకేతిక పరిజ్ఞానాన్ని దిగుమతి చేసుకుని ఉపాధి అవకాశాలను కుదించడం దీనికి కారణం. దీని వలన ఉత్పాదకత వేగంగా పెరిగింది కాని ఉపాధి అవకాశాలు దెబ్బ తిన్నాయి. మరొకవైపు రైతాంగానికి వ్యవసాయంలో అంతవరకూ ఇస్తున్న మద్దతును, సబ్సిడీలను, రుణాలను ప్రభుత్వం ఉపసంహరించుకుంది. దీని ఫలితంగా పెద్ద సంఖ్యలో చిన్న రైతులు వ్యవసాయాన్ని మానుకుని పట్టణాలకు వలసలు పోవడం మొదలుబెట్టారు. అది పట్టణాల్లో నిరుద్యోగం మరింత పెరగడానికి దోహదం చేసింది.నయా ఉదారవాద విధానాలు పెట్టుబడిదారులకు అవధులు లేని స్వేచ్ఛనిస్తాయి. అలా ఇవ్వడం నిరుద్యోగాన్ని పెంచుతుంది. ఇదెవిధంగా జరుగుతుందో పరిశీలిద్దాం. ఉదాహరణకు ఒకానొక ఆర్థిక వ్యవస్థలో 100 యూనిట్ల ఉత్పత్తిని 100 మంది కార్మికులతో చేయిస్తున్నార నుకుందాం. అటువంటి వ్యవస్థలో ఆ 100 యూనిట్ల ఉత్పత్తినే 50 మంది కార్మికులతోనే చేయించగల కొత్త టెక్నాలజీని ప్రవేశపెట్టారనుకుందాం. అప్పుడు 50 మంది కార్మికుల ఉద్యోగాలు పోతాయి. తక్కిన 50 మందికీ వేతనాలు పాత స్థాయిలోనే కొనసాగుతాయి తప్ప రెట్టింపు కావు కదా. ఐతే వేతనాల కోసం చేసే ఖర్చు సగానికి పడిపోతుంది. అప్పుడు పెట్టుబడిదారుడి లాభాల వాటా పెరుగుతుంది. దాని వలన ఆదాయాలలో అసమానతలు పెరుగుతాయి. వేతనాల వాటా తగ్గి లాభాల వాటా పెరగడం అంటే దాని వలన మార్కెట్ లో సరుకుల వినియోగం ఆ మేరకు తగ్గిపోతుంది. అంతకు మునుపు 100 మంది ఖర్చు చేయగల స్థితిలో ఉండేవారు. ఇప్పుడు వారు సగానికి తగ్గిపోయారు. అందుచేత మార్కెట్‌లో సరుకులకు డిమాండ్ కూడా ఆ మేరకు తగ్గిపోతుంది. ఉత్పత్తి అయిన సరుకులు మిగిలిపోతాయి. అందుచేత పెట్టుబడిదారుడు తన ఉత్పత్తిని ఆ మేరకు తగ్గించుకుంటాడు. దాని వలన మరి కొన్ని ఉద్యోగాలు పోతాయి.ఐతే, ప్రముఖ ఆంగ్లేయ ఆర్థికవేత్త డేవిడ్ రికార్డో పెట్టుబడిదారుడి లాభాలు పెరిగాయి గనుక అతడు ఆ లాభాలను మళ్ళీ పెట్టుబడిగా పెడతాడని, దాని వలన అదనంగా ఉద్యోగాలు వస్తాయని భ్రమ పడ్డాడు. అందువల్లనే అతడు కొత్త టెక్నాలజీ ప్రవేశపెట్టడం వలన నిరుద్యోగం పెరగదని భావించాడు. తాత్కాలికంగా టెక్నాలజీ కారణంగా పోయిన ఉద్యోగాలు అదనంగా పెట్టుబడి పెట్టడం వలన మళ్ళీ కల్పించబడతాయని అనుకున్నాడు. అలా లాభాలు పెరుగుతున్న కొద్దీ పెట్టుబడిదారుడు మరింత పెట్టుబడులు పెడుతూనే వుంటాడని, ఆ క్రమంలో టెక్నాలజీ వలన పోయే ఉద్యోగాల కన్నా కొత్తగా వచ్చే ఉద్యోగాలే ఎక్కువగా ఉంటాయని అతడు అనుకున్నాడు. కాని రికార్డో మార్కెట్‌లో సరుకులకు డిమాండ్ విషయంలో తలెత్తే సమస్యను పరిగణనలోకి తీసుకోలేదు. వేతనాల బిల్లు తగ్గుతున్నకొద్దీ కొనుగోలుశక్తి పడిపోయి డిమాండ్ తగ్గుతుంది.

## తెలంగాణ.. పెట్టుబడులకు అనువైనది..మంత్రి శ్రీధర్‌బాబు వెల్లడి



హైదరాబాద్,

రాష్ట్రంలో పెట్టుబడులకు అనువైన వాతావరణం ఉన్నదని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. రైతులకు ప్రయోజనం కలిగే విధంగా విధానాలను రూపొందిస్తున్నట్లు, దళారి వ్యవస్థ లేకుండా నేరుగా రైతులకు ప్రయోజనం కలిగేలా చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. సోమవారం హైదరాబాద్‌లో వీ-హబ్‌లో ఆస్ట్రేలియా హైకమిషనర్ ఫిలిప్ గ్రీన్, బెంగళూరు కాన్సులేట్ జనరల్ హిలరి మెక్‌గెచ్చితో శ్రీధర్ బాబు భేటీ అయ్యారు.ఈ సందర్భంగా వీ-హబ్‌తో ఆస్ట్రేలియా ప్రభుత్వం ఒప్పందాన్ని కుదుర్చుకున్నది. యువతలో నైపుణ్యాలను పెంపొందించడానికి ఆయా కోర్సుల్లో శిక్షణ అందించడానికి ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. వ్యవసాయ రంగం, దాని ఆధారిత రంగాలను మరింత లాభసాటిగా మార్చేందుకు యూనివర్సిటీలు, నిపుణులు, పరిశోధకులు ఎప్పటికప్పుడు కృషి చేస్తున్నారని చెప్పారు.ముఖ్యంగా మహిళా సాధికారత పునాదులపై తెలంగాణ వృద్ధి ఆధారపడి ఉంటుందని తాము విశ్వసిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆస్ట్రేలియా హైకమిషనర్ ఫిలప్ గ్రీన్ మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలు బాగున్నాయని, ముఖ్యంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలన్నది మంచి ఆలోచన అని కితాబిచ్చారు.

## బెనిఫిషియరీ వివరాల్లేకుండానే

ఐఎంపీఎస్ ద్వారా రూ.5 లక్షలదాకా బదిలీ
ఫిబ్రవరి 1 నుంచి అమల్లోకి

న్యూఢిల్లీ,

బెనిఫిషియరీ పేరు, ఐఎఫ్ఎస్‌సీ కోడ్‌తో సంబంధం లేకుండానే బ్యాంక్ ఖాతాల మధ్య ఇమ్మీడియెట్ పేమెంట్ సర్వీస్ (ఐఎంపీఎస్) ద్వారా రూ.5 లక్షలదాకా బదిలీ చేసుకోవచ్చు. వచ్చే నెల 1 నుంచి ఈ అవకాశం ఖాతాదారులకు అందుబాటులోకి రానున్నది. ఈ మేరకు గతేడాది అక్టోబర్ 31నే నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ) ఓ సర్క్యులర్‌ను విడుదల చేసింది. దీంతో ఫిబ్రవరి 1 నుంచి మనం ఎవరికైతే నగదును పంపుతున్నామో వారి బ్యాంక్ ఖాతా నంబర్, ఖాతాదారుని పేరు, ఐఎఫ్ఎస్‌సీ కోడ్‌లను జత చేయాల్సిన అవసరం లేకుండా పోతున్నది. మొబైల్ నంబర్, బ్యాంక్ పేరుంటే చాలు. ప్రస్తుతం మొబైల్ బ్యాంకింగ్ యాప్‌లో పూర్తిగా అన్ని వివరాలను పేర్కొనాల్సి వస్తున్నది.

# పద్దుపై పరిశ్రమ ఆశలెన్నో..

## బడ్జెట్ 2024-25 తయారీ, మౌలికాభివృద్ధికి పెద్దపీట దక్కేనా? పన్నుల భారాన్నీ తగ్గించాలన్న డిమాండ్లు

న్యూఢిల్లీ,

రాబోయే మధ్యంతర బడ్జెట్‌లో తయారీ, మౌలికాభివృద్ధి రంగాలకు కేంద్ర ప్రభుత్వం పెద్దపీట వేయాలని దేశీయ పారిశ్రామిక వర్గాలు కోరుకుంటున్నాయి. లోక్‌సభ ఎన్నికలకు ముందు.. వచ్చే ఆర్థిక సంవత్సరానికి (2024-25)గాను పార్లమెంట్‌లో ఫిబ్రవరి 1న కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తాత్కాలిక బడ్జెట్‌ను ప్రవేశపెట్ట బోతున్నారు. ఈ క్రమంలోనే కీలక రంగాలకు ఉత్సాహాన్నిచ్చే ప్రకటన ల్ని పరిశ్రమ ఆశిస్తున్నది.

### ప్రగతిదాయకంగా ఉండాలి

సార్వత్రిక ఎన్నికల ముందు వస్తున్నందున ఈసారి బడ్జెట్‌లో పెద్దగా ఎలాంటి ఆశ్చర్యకర ప్రకటనలు ఉండబోవని ఇప్పటికే మంత్రి నిర్మలా సీతారామన్ సంకేతాలిచ్చారు. అయినప్పటికీ పన్నుల విధానంలో అటు వ్యక్తులకు, ఇటు ఇండస్ట్రీకి మేలు జరిగే మార్పులు రావాలని ఇండస్ట్రీ కోరుకుంటున్నది.ఇక రాబోయే సంవత్సరాల్లో ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్‌ను నిలబెట్టేందుకు కావాల్సిన ప్రగతిదాయక నిర్ణయాలుంటాయన్న అంచనాలూ వినిపిస్తున్నాయి. కానీ వీటన్నిటినీ మోదీ సర్కారు ఏమాత్రం నెరవేరుస్తుందోనన్న అనుమానాలూ బలంగానే ఉండటం గమనార్హం. నిజానికి గత బడ్జెట్‌లోనూ పన్నుల భారాన్ని తగ్గించిన దాఖలాలేమీ లేవు. కొత్త ఆదాయ పన్ను విధానాన్ని పరిచయం చేయడంతో.. అందులోనైనా ఈసారి శ్లాబులు/రేట్లను ప్రయోజనకరంగా సవరిస్తారా? లేదా? అన్న సందేహాలు వెంటాడుతున్నాయి.

### సీఐఐ, ఫిక్కీ సలహాలివి..

ప్రముఖ వ్యాపార, పారిశ్రామిక సంఘాలు సీఐఐ, ఫిక్కీ ఈసారి బడ్జెట్ దృష్ట్యా పలు సలహాలు, సూచనలు చేశాయి. ఇందులో 'నేషనల్ మిషన్ ఫర్ అడ్వాన్స్ మాన్యుఫ్యాక్చరింగ్' ఏర్పాటును సీఐఐ కోరింది. తయారీ రంగంలో నాణ్యతను, ఉత్పాదకతను పెంచడానికి దీన్ని తీసుకురావాల్సిన అవసరం ఉందని చెప్తున్నది.ఈ మిషన్‌తో దేశీయ తయారీ రంగ పరిశ్రమలను సాంకేతికంగా బలపర్చవచ్చంటున్నది. దుస్తులు, ఆటబొమ్మలు, పాదరక్షల వంటి రంగాల్లో ఉద్యోగ, ఉపాధి అవకాశాల పెంపునకూ ఇది దోహదపడుతుందని పేర్కొంటున్నది. క్యాపిటల్ గూడ్స్, కెమికల్స్ తదితర రంగాలు దిగుమతులపై ఆధారపడే పరిస్థితి సైతం తగ్గుతుందని విశ్లేషిస్తున్నది. మరోవైపు వచ్చే ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌లో మూలధన వ్యయాన్ని పెంచాలని ఫిక్కీ కోరుతున్నది. గత బడ్జెట్‌లో 37.4 శాతం పెంచి రూ.10 లక్షల కోట్లకు చేర్చారని గుర్తు చేస్తున్నది.

### దిగుమతి సుంకాలపై..

ప్రస్తుతం వైద్య ఉపకరణాల దిగుమతిపై సుంకాలు చాలా ఎక్కువగా ఉన్నాయని మెడికల్ టెక్నాలజీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా చైర్మన్ పవన్ చౌధరి అన్నారు. అధిక కస్టమ్స్ సుంకాలతో ఆయా పరికరాల విలువ పెరిగిపోతున్నదని, ఇది ఆయుష్మాన్ భారత్ వంటి కేంద్ర ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక పథకాలకు విరుద్ధమని చెప్తున్నారు. వైద్య ఉపకరణాల ధరలు తక్కువగా ఉంటే నే.. చేసే వైద్య ఖర్చులూ తగ్గుతాయని గుర్తుచేస్తున్నారు.

### ఈసారి ఆర్థిక సర్వే లేదు

ఈ ఏడాది లోక్‌సభ ఎన్నికలు జరుగుతుండటంతో ఫిబ్రవరి 1న పార్లమెంట్‌లో ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌ను ప్రవేశ పెట్టాల్సి వస్తున్నది. దీంతో ఆర్థిక సర్వే విడుదల కావడం లేదు. ఎన్నికల తర్వాత కొలువుదీరే కొత్త ప్రభుత్వం ఎప్పుడైతే వచ్చే ఆర్థిక సంవత్సరానికి (2024-25)గాను పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రకటిస్తుందో ఆ ముందురోజే ఆర్థిక సర్వే రానున్నది. దీంతో మే, జూన్, జూలై నెలల్లో ఆర్థిక సర్వేకు వీలున్నదంటున్నారు.నిజానికి ఏటా బడ్జెట్‌కు ముందురోజే ఆర్థిక సర్వే విడుదలవుతుంది. కానీ ఎన్నికల ఏడాది మాత్రం తాత్కాలిక బడ్జెట్‌లే ఉంటాయి. కాబట్టే ఆర్థిక సర్వేలు రావు. ఇక 2018 నుంచి ఫిబ్రవరి 1న కేంద్ర బడ్జెట్ ఉంటున్నది. దీంతో జనవరి 31న ఆర్థిక సర్వే వస్తున్నది. అంతకుముందు మార్చి నెలలో బడ్జెట్ ఉండేది.ఆ ముందురోజు ఆర్థిక సర్వే వచ్చేది. కాగా, ప్రధాన ఆర్థిక సలహాదారు (సీఈఏ) కనుసన్నల్లో ఆర్థిక వ్యవహారాల శాఖలోని ఆర్థిక విభాగం ఈ ప్రతిష్ఠాత్మక నివేదికను ఏటా సిద్ధం చేస్తుంది. ప్రస్తుతం సీఈఏగా వీ అనంత నాగేశ్వరన్ ఉన్నారు. మరోవైపు సోమవారం కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ 'ది ఇండియన్ ఎకానమీ: ఏ రివ్యూ' పేరుతో ఓ రిపోర్టును తెచ్చింది. పెట్టుబడులు, హౌజింగ్, మహిళలు, స్థూల ఆర్థిక వ్యవస్థ, ద్రవ్యోల్బణం, రుణ భారం తీరుతెన్నులను వివరించారు.



## బడ్జెట్ వారంలో బడా ర్యాలీ

### సెన్సెక్స్ 1,241 పాయింట్లు జంప్

### 385 పాయింట్లు పెరిగిన నిఫ్టీ

ముంబై,

వరుసగా రెండు వారాలు పతనాన్ని చవిచూసిన స్టాక్ మార్కెట్ సోమవారం ఒక్కసారిగా దూకుడు ప్రదర్శించింది. ఫిబ్రవరి 1న లోక్‌సభలో మధ్యంతర బడ్జెట్ ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో హఠాత్తుగా కొనుగోళ్లు వెల్లువెత్తడంతో బీఎస్ఈ సెన్సెక్స్ 1,241 పాయింట్లు పెరిగి 71,941 పాయిం ట్ల వద్ద ముగిసింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 385 పాయింట్లు లాభపడి 21,738 పాయింట్ల వద్ద నిలిచింది.ప్రపంచ మార్కెట్లలో సానుకూల ట్రెండ్, మధ్యంతర బడ్జెట్‌పై అంచనాలతో దేశీయ ఇన్వెస్టర్లు జోరుగా కొనుగోళ్లు జరిపారని విశ్లేషకులు తెలిపారు. యూఎస్ సూచీలు ఏ రోజుకారోజు కొత్త రికార్డుస్థాయిల్ని చేరుతున్న ప్రభావం భారత్‌పై కూడా పడిందని వారన్నారు. ఆసియాలో సియోల్, టోక్యో, హాంకాంగ్ ఇండెక్స్‌లు లాభపడగా, యూరప్ స్టాక్స్ మిశ్రమంగా ముగిసాయి. సోమవారం దేశీయ ఫండ్స్ రూ. 3,220 కోట్ల విలువైన షేర్లను నికరంగా కొనుగోలు చేయగా, విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు రూ.110 కోట్ల స్వల్ప పెట్టుబడి చేశారు.

### మధ్యంతర బడ్జెట్‌పై ఆశలు

ఇటీవలి క్షీణతతో తక్కువ ధరలో లభిస్తున్న క్వాలిటీ షేర్ల కొనుగోళ్లు జరిగాయని, మధ్యంతర బడ్జెట్‌పై ఆశావహ అంచనాలు మార్కెట్ సెంటిమెంట్‌ను మెరుగుపర్చినట్టు జియోజిత్ ఫైనాన్షియల్ సర్వీసెస్ రీసెర్చ్ హెడ్ వినోద్ నాయర్ తెలిపారు. గతవారం భారీ విక్రయాల అనంతరం సోమవారం సానుకూల అంతర్జాతీయ ట్రెండ్‌కు తోడు పెద్ద ఎత్తున షార్ట్ కవరింగ్ జరగడంతో మార్కెట్ ర్యాలీ చేసిందని మెహతా ఈక్విటీస్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ప్రశాంత్ తాప్సి చెప్పారు.

### ఫెడ్ పాలసీ కీలకం

దేశీయ మార్కెట్‌ను ప్రభావితం చేసే అంతర్జాతీయ ట్రెండ్‌కు రానున్న యూఎస్ ఫెడరల్ రిజర్వ్ పాలసీ కీలకమైనదని వినోద్ నాయర్ తెలిపారు. ఈ నెల 31న ఫెడ్ పాలసీ ప్రకటన వెలువడనున్నది. ఇప్పుడు రేట్ల కోత ఉండదుగానీ, తదుపరి నెలల్లో ఫెడ్ ఎలా వ్యవహరిస్తుందన్న సంకేతాలు ట్రెండ్‌ను నిర్దేశిస్తాయన్నారు. అమెరికాలో పటిష్ఠ ఆర్థిక గణాంకాలు వెలువడుతున్నందున, ఈ ఏడాది మార్చిలో వడ్డీ రేట్ల కోతపై మార్కెట్లు అంచనాల్ని తగ్గించుకుంటున్నప్పటికీ, ఈ ఏడాది ఎన్ని దఫాలు రేట్లను తగ్గించవచ్చన్న ఫెడ్ సంకేతాల కోసం ఇన్వెస్టర్లు ఆత్రుతతో ఎదురుచూస్తున్నారని నాయర్ వివరించారు. మధ్యంతర బడ్జెట్, ఫెడ్ పాలసీల సందర్భంగా మార్కెట్ కొంతమేర హెచ్చుతగ్గులకు లోనుకావచ్చని మోతీలాల్ ఓస్వాల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ రీసెర్చ్ హెడ్ సిద్దార్థ ఖెమ్కా చెప్పారు.

### హెవీ 'వెయిట్' లిఫ్టింగ్

ప్రధాన హెవీవెయిట్ షేర్లు తాజా ర్యాలీలో కదంతొక్కాయి. సెన్సెక్స్‌లో 12 శాతం వరకూ వెయిటేజి ఉన్న రిలయన్స్ ఇండస్ట్రీస్ 7 శాతం లాభపడి దాదాపు 498 సెన్సెక్స్ పాయింట్లను జతచేసింది. మరో హెవీవెయిట్ లార్సన్ అండ్ టూబ్రో 3.25 శాతం ఎగిసి 106 సెన్సెక్స్ పాయింట్లను పెంచింది. ఈ రెండు షేర్లూ ఆల్‌టైమ్ రికార్డుస్థాయి వద్ద ముగియడం గమనార్హం. మిగిలిన సెన్సెక్స్ షేర్లలో టాటా మోటర్స్, పవర్‌గ్రిడ్, కొటక్ మహీంద్రా బ్యాంక్, ఎన్టీపీసీ, టైటాన్, అల్ట్రాటెక్ సిమెంట్‌లు 2-3.5 శాతం మధ్య లాభపడ్డాయి.మరోవైపు ఐటీసీ, ఇన్ఫోసిస్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, టెక్ మహీంద్రా, టాటా కన్సల్టెన్సీ సర్వీస్‌లు స్వల్ప నష్టాలతో ముగిసాయి. తాజా ర్యాలీలో హెవీవెయిట్ షేర్లతో పోలిస్తే చిన్న షేర్లు తక్కువగానే పెరిగాయి. సెన్సెక్స్ 1.76 శాతం లాభపడగా, బీఎస్ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 1.68 శాతం, స్మాల్ క్యాప్ సూచి 1.03 శాతం చొప్పున పెరిగాయి. వివిధ రంగాల సూచీల్లో అధికంగా ఎనర్జీ ఇండెక్స్ 5.29 శాతం జంప్ చేసింది. ఆయిల్ అండ్ గ్యాస్ 4.94 శాతం, పవర్ 3.03 శాతం, సర్వీసుల సూచి 2.82 శాతం, క్యాపిటల్ గూడ్స్ 2.13 శాతం, కన్జూమర్ డ్యూరబుల్స్ ఇండెక్స్ 1.93 శాతం చొప్పున ర్యాలీ జరిపాయి.

# సంవిధానం దారి ఎటు?

'ఇండియా దటీజ్ భారత్' అనే వాక్యంతో మన సంవిధానంలోని తొలి అధికరణం ఆరంభమవుతుంది. 'ఇండియా అంటే భారత్ రాష్ట్రాల సంఘమై ఉంటుంది' అని అందులో స్పష్టంగా ఉంటుంది. బ్రిటిష్ ఇండియాలోని తొమ్మిది ప్రావిన్స్‌లు, స్వతంత్ర రాజ్యాలు, కేంద్రపాలనలో ఉన్న అయిదు రాష్ట్రాలు, అండమాన్ నికోబార్ దీవులు, వాటి పరిధుల గురించి అందులో వివరించారు. ఆ తర్వాతి కాలంలో రాష్ట్రాలను భాషాప్రాతిపదికన పునర్నిర్మించారు. 1950 జనవరి 26 నుంచి మన రాజ్యాంగం అమల్లోకి వచ్చింది. ఇటీవల మనం గణతంత్ర రాజ్యంగా ఏర్పడి 74 వసంతాలు పూర్తయిన సందర్భంగా దేశవ్యాప్తంగా సంబురాలు చేసుకున్నాం. 75వ వసంతం వైపునకు పరుగులు పెడుతున్నాం. ఈ సందర్భంగా మన దేశంలో ఉండీ, లేనట్టు.. ఉందా? లేదా? అని ఊగిసలాడుతున్న 'గణతంత్ర' గురించి ఒకసారి చర్చించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. మన భారతం స్వాతంత్ర్య అమృతోత్సవ సంవత్సరాన్ని దాటిపోయిన సందర్భం ఇది. మాయమాటలకు, పనికిరాని ఉచిత కానుకల వాగ్దానాలకు లొంగిపోయి ఐదేండ్ల ఆధిపత్యపు లైసెన్సులను ఓటర్లు సారా చిత్తులో, మతం మత్తులో, ధనం గమ్మత్తులో, ఫేక్ న్యూస్ విజృంభించే వాట్సాప్ గ్రూపుల విపత్తులో పడిపోయి ఓట్ల రూపంలో సమర్పించుకుంటున్న దశ ఇది. 74 ఏండ్లు గణతంత్ర ఫలాలను చవిచూచిన జాతి, దాదాపు ఆ మహాత్యాగాలను, విషమ పోరాట విషయాల్ని మర్చిపోయింది.

రాజ్యాంగం అమల్లోకి వచ్చిన మొదటి మూడు దశాబ్దాలు వివిధ రాజకీయ పార్టీల్లో సేవా దృక్పథం కలవారు, రాజకీయాలను పూర్తికాలపు వృత్తిగా స్వీకరించినవారు పోటీ చేసి ప్రజాప్రతినిధులుగా ఎన్నికయ్యేవారు. కానీ, ఆర్థిక సంస్కరణల తర్వాత రాజకీయాలు కార్పొరేటీకరణ చెంది, ప్రధాన రాజకీయ పార్టీల్లో కార్పొరేట్ ప్రతినిధులు, వ్యాపారవేత్తలు చేరి ప్రజా ప్రతినిధులుగా పోటీ చేస్తున్నారు. లోక్‌సభకు రూ.100 కోట్లు, శాసనసభకు రూ.25 కోట్లకు పైగా ఖర్చు చేసేవారు మాత్రమే పోటీ చేయాలని రాజకీయ పార్టీలు భావిస్తున్నాయి. గెలుపొందిన వారు వ్యాపారం చేసుకుంటూ తమ పదవిని వ్యాపార ప్రయోజనాలకు వినియోగించుకుంటున్నారు. దీని వల్ల నిజాయితీపరులు, సామాజికవేత్తలు, వామపక్ష ప్రజా దృక్పథం కలిగిన వారు ఎన్నికల్లో పోటీ చేయలేకపోతున్నారు. భారతదేశంలో రాజ్యాంగమే సర్వోన్నతమైనది. అన్ని వ్యవస్థలు, సంస్థలు కూడా రాజ్యాంగానికి అనుగుణంగా పని చేయాలి. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 1949 నవంబర్ 26న కింది విధంగా పేర్కొన్నారు. 'ఒక రాజ్యాంగం ఎంత మంచిదైనా, గొప్పదైనా కావచ్చు, కానీ దాన్ని అమలు చేసేవాళ్లు చెడ్డవాళ్లయితే అది పనిచేయదు' అని చెప్పారు. పంద్రాగస్టు నాడు జెండా ఎగరేయడానికి తీరిక చేసుకునే వారికన్నా, జెండా ఎగరేసి నమస్తే పెట్టని వాడెవడో చూసి తీరిగ్గా తన్నేవారు ఎక్కువై, రకరకాల దేశభక్తులు చెలరేగుతున్న అమృత ఘడియలు ఇవి. భారత రాజ్యాంగం చెక్కుచెదరకుండా ఉన్నట్టే ఉంది గానీ, ఆదేశిక సూత్రాలు గాలిలో తేలిపోతున్నాయి. సుపరిపాలన సుడిగాలిలో కొట్టుకుపోతున్నది. పార్లమెంట్ నేల నుంచి సౌత్ బ్లాక్, నార్త్ బ్లాక్ దాటి రాష్ట్రపతి భవనం గేటుకు కొట్టుకుని, ఇటు కిందికి కన్యాకుమారి దాకా సంవిధాన నీతి పవనాలు వీచడం లేదు. పెగాసస్ గందరగోళంలో పడి ప్రతిపక్షం గడబిడలో ఉంటే బిల్లులు మాత్రం లోకసభ చిల్లుల్లోంచి బయటపడి చట్టాలవుతున్నాయి.

రణరంగం కానిచోటు భూస్థలమంతా వెదికిన దొరకదు
గతమంతా తడిసె రక్తమున, కాకుంటే కన్నీళ్లతో
చల్లారిన సంసారాలూ మరణించిన జనసందోహం
అసహాయుల హాహాకారం చరిత్రలో నిరూపించినవి
ఈ నేరగాళ్ల గురించే శ్రీశ్రీ ఇదే రాస్తున్నాడనిపిస్తుంది కదూ.

నేరగాళ్లు నిండిన చట్టసభల గొంగట్లో సమన్యాయ విలువల కోసం మనం వెతుక్కుంటున్నాం. సీజేఐ అంటే భారత ప్రధాన న్యాయమూర్తి మీద లైంగిక వేధింపుల ఫిర్యాదు చేసిన మహిళపైనా, ఆమె బంధువులపైనా పెగాసస్ నిఘా పెట్టి కోర్టు ధిక్కారం కాకుండా న్యాయవ్యవస్థ పరువును జాగ్రత్తగా కాపాడుకున్నాం. దుశ్శాసన సభలో ద్రౌపదీ వస్త్రాపహరణం కాదు. సర్వోన్నత ధర్మాసన వాకిట్లో న్యాయానికి మానహాని. తర్వాత న్యాయం రాజ్యసభలో ప్రవేశించింది. సభాధ్యక్షుడి కంట కన్నీరై ప్రవహించింది. కోట్ల రూపాయలు చెల్లించి మరీ నిఘా సమాచారాన్ని కొన్నవారికి ఎన్నివేల కోట్ల రూపాయల ప్రయోజనాలో అనడిగితే రాజద్రోహమేనంటారా? ప్రైవసీ అనేది ప్రాథమిక హక్కుల సమాహారం అని నవ న్యాయమూర్తిత్వ ధర్మాసనం తీర్పు పౌరహక్కుల్లో సరికొత్త చారిత్రాత్మక విప్లవం అని సంతోషించారే గానీ, అంతటి ప్రైవసీని జాతీయ స్థాయిలో ఒక విదేశీ కార్పొరేట్ శక్తి టోకున బలి చేస్తే, రాష్ట్ర ప్రభుత్వాలను పడగొట్టడమే మా రాజకీయం అని చాటుకుంటుంటే ప్రైవసీ నాశనం అయిందని సంతాప సభలైనా పెట్టారా? బ్రిటిష్ జడ్జి మన మహాత్మాగాంధీ మీద రాజద్రోహం కేసులో శిక్ష వేయవలసి వస్తున్నందుకు బాధపడ్డారట. వేలాది మంది భారతీయుల మీద మన సొంత భారతీయ ప్రభుత్వం 98 శాతం నకిలీ రాజద్రోహం కేసులు పెట్టినందుకు సిగ్గుపడే అర్హతైనా ఉందా? బ్రిటిష్ వాడు కూడా అచ్చెరువందే విధంగా ఆనాటి అరాచకపు దుర్మార్గ చట్టాలను నిస్సిగ్గుగా వాడుకుంటున్నామే. పాపం ఏడీఆర్ లెక్కలు వేయడానికి తప్ప లక్షల మంది అభ్యర్థుల ప్రమాణ పత్రాల వల్ల ఏం ప్రయోజనం? ఓటర్లకు అభ్యర్థుల గురించి తెలుసుకునే హక్కు ఉందని సుప్రీంకోర్టు తీర్పు చెప్పిన తర్వాత ప్రతి నేరగాడూ, సారీ%శౌా% ఎన్నికల్లో పోటీ చేసే ప్రతి అభ్యర్థీ తన నేరాల చిట్టాలు, స్థిరచరాస్తులు నోట్ల కట్టల కొట్టాలు, చదువుకొన్న (కొనని) పట్టాల వివరాలతో ఇచ్చిన ప్రమాణ పత్రాలు అట్లా పడి ఉన్నాయి. ఓటర్లకూ పట్టవు, రాజకీయ పార్టీలకూ పట్టవు. అహెూ మన మహాభారతం. అసెంబ్లీ నుంచి మొదలుకొని పార్లమెంట్ దాకా నేర చరితుల సంఖ్య దండిగానే ఉంటుంది. ఏ నేరం చేయని వాడైతే ఎన్నికలో గెలిచే అవకాశాలు 4.7 శాతమేనట. అదే నేరచరిత్ర గలఅభ్యర్థికి మాత్రం ఎన్నికల్లో గెలిచే అవకాశాలు 15.5 శాతమట. ఇదీ మన ఓటర్ల రీతి, నీతి. ఎవరు సిగ్గుపడాలి? ఎక్కడ సిగ్గు పడాలి? ఆ పార్టీ, ఈ పార్టీ అని కాదు, నేరగాళ్లకు టికెట్ ఇవ్వని పార్టీయే లేదు మన దేశంలో. ఆర్టికల్ 14 కింద అంతా సమానమే అంటే ఇదేనేమో. చిల్లర దొంగతనం చేసిన వారి కేసులను సత్వరం విచారణ చేయనవసరం లేదట. పాతికేండ్ల పడుచును మొగుడు మోసం చేస్తే విడాకుల కేసు వినడానికి 30 ఏండ్లు వాయిదా వేస్తే దేశానికి ఏమీ నష్టం లేదట. ఆమె రెండో పెండ్లి సంగతి దేశానికేం పట్టింది. కానీ, 43 శాతం ప్రజాప్రతినిధుల మీద ఉన్న తీవ్రనేరాలను త్వరగా విచారణ జరపకపోతే మనదేశ రాజ్యాంగ సంవిధాన సుపరిపాలనా వ్యవస్థ కుప్పకూలిపోతుందట. కనుక సత్వర విచారణ హక్కును నేరగాళ్లయిన చట్టసభ్యులకు మాత్రమే తొలుత ఇస్తాం. అరవై ఏండ్లు దాటిన వాడికి ముందు కరోనా టీకా వేసినట్టు, లాక్‌డౌన్ మినహాయింపు సారా బ్రాందీషాపులు తెరవడంతో మొదలైనట్టు, ముందు ప్రజాప్రతినిధులపై ప్రత్యేక కోర్టులు రోజువారీ కేసులు విని వారికి ఆర్టికల్ 21 కింద సత్వర న్యాయం హక్కును అందేట్టు చూస్తారు. ఇతర కోట్లాది నేరస్తులకు సత్వర నిర్ధారణ హక్కుకు తొందరెందుకండీ. నిజంగా సుప్రీంకోర్టు కనుసన్నల్లో, హైకోర్టు ధర్మాసనం పర్యవేక్షణలో ప్రత్యేక కోర్టులన్నీ శరవేగంగా పనిచేసి, తమ మీద తమ కేసులను తామే ఉపసంహరించుకోకుండా హైకోర్టు కొరడా పట్టుకుని చూస్తుండగా, లోకసభలో 233 మందితో పాటు అనేకానేక శాసనసభల్లో వేలాదిమంది ప్రజాప్రతినిధుల్లోని సగం మంది నేరగాళ్లే అని రుజువైపోయి జైళ్లకు వెళ్లిపోతే ఈ దేశం ఏమైపోతుంది? చట్టసభలన్నీ ఖాళీ అయిపోవూ. జైళ్లలో శీతాకాల సమావేశాలు జరుపుతారా? నేరం రుజువైతే జీవితకాలం నిషేధం విధించాలని అధికార పార్టీ నాయకుడొకాయన పిల్‌లో కోరుతున్నారు. అదే జరిగితే రాజకీయ పార్టీల గతేమిటి? కొత్త నేరగాళ్లు తొందరగా దొరుకుతారా? లేకపోతే ఎవరు పోటీచేస్తారు? కొంపదీసి మేం ఏ నేరమూ చేయలేదనే ప్రమాణ పత్రాలే వస్తాయా? అప్పుడు ఏడీఆర్ బతుకు ఎడారేనా? నేరగాళ్లకే ఓట్లేసే అలవాటున్న ఓటర్లంతా ఏమైపోవాలి? ఓ అమృత వత్సర స్వతంత్ర భారతదేశమా చెప్పు. అచ్చమైన జనంతో స్వచ్ఛమైన భారతం ఎప్పుడొస్తుందో.

# ప్రజాబలంతోనే నేతల మనుగడ

మేఘాల తీరు చూసి వాన ఎంతసేపు కురుస్తుందో పల్లెలోని సామాన్యుడు కూడా చెప్పగలడు. ఒక్క మెతుకు చూస్తే అన్నం ఎంత ఉడికిందో తెలుస్తుంది. ఇవన్నీ ప్రకృతి సహజమైన కార్యాలు కనుక ఎప్పటికీ మారవు. కానీ, రాజకీయాలు అట్లా ఉండవు. ఊహించలేని విషయాలు కండ్లముందు



జరుగుతాయి. క్షణక్షణం మారగలిగిన ప్రజ్ఞ ఉన్న మనిషిని బట్టి అవి సామాన్యులు తెలుసుకోలేని విధంగా రోజురోజుకు మారుతూ ఉంటాయి. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో అటువంటి అనూహ్య పరిస్థితి నెలకొంది. రెండుసార్లు గెలిచిన ఉద్యమ పార్టీ నాయకుడు ముఖ్యమంత్రి పదవిని చేపట్టి, అర్ధ శతాబ్దం అష్టకష్టాలు పడ్డ ప్రజలను ఎంతో సమర్థవంతంగా పరిపాలించి, రాష్ట్రాన్ని అత్యద్భుతంగా తీర్చిదిద్దారు. అయితే డా.జయశంకర్ సార్ చెప్పినట్టు 'తెలంగాణ వంటి సుసంపన్న రాష్ట్రాన్ని వలస పాలకులు అంత త్వరగా వదులుకోరు. అయితే మళ్లీ ఉమ్మడి రాష్ట్రం చేయడానికి ప్రయత్నిస్తారు. లేకపోతే ఈ రాష్ట్ర ప్రగతికి అడ్డుపడి, సర్వనాశనం చేయటానికైనా వెనుకాడరు' అన్న ఆయన మాటలు ఇప్పుడు గుర్తుతెచ్చుకోవాలి.

కేవలం తొమ్మిదిన్నరేండ్లలో అనూహ్య ప్రగతి సాధించిన తెలంగాణ రాష్ట్రాన్ని ఏ వలస పాలకుడు, ఏ ఆంధ్రా పార్టీ వదలదని చాలా సంఘటనలు చెప్పాయి. విడిపోయాక కూడా తెలంగాణ ఎన్నికల్లో వైఎస్ఆర్‌సీపీ, తెలుగుదేశం, జనసేన, ఆఖరికి రాజకీయ అనుభవం లేని కేఏ పాల్, షర్మిల వంటివారు కూడా తమ పార్టీలని ఇక్కడే స్థాపించాలని చూడటం గమనిస్తే వీరందరూ తెలంగాణ ప్రజలని ఎంత తక్కువగా పరిగణిస్తారో అర్థమవుతుంది. జాతీయ పార్టీ కాంగ్రెస్ తోక పుచ్చుకొని 2018 ఎన్నికల్లో టీడీపీ ఇక్కడ మళ్లీ తన బలం పెంచుకోవాలని ప్రయత్నించి బొక్కబోర్లా పడింది. ఇక ఆంధ్రా ప్రాంతంలో దూషణ సత్కారాలు, అవహేళనలు ఎదుర్కొంటున్న పవన్ కల్యాణ్ బీజేపీ జేబులో దూరి ఇక్కడా పాగా వేయాలని సాహసం చేశారు. ఆఖరికి ఆయన పార్టీ తరఫున తాజా ఎన్నికల్లో పోటీ చేసిన 8 మంది అభ్యర్థులు డిపాజిట్లు కోల్పోవడమే కాదు, ఏ ఒక్కరికీ బర్రెలక్కకు వచ్చినన్ని ఓట్లు కూడా రాకపోవడంలో ఆశ్చర్యమేముంది? ఆత్మగౌరవం కలిగిన వారు ఎవరైనా అయితే, తట్టాబుట్టా సర్దుకొనేవారే. ఎప్పుడు, ఎక్కడ ఉంటారో ఎవరికీ తెలియదు, కనుక ఈయనతో తెలంగాణకు ప్రమాదం లేదు. ఇక రాజన్న బిడ్డ మెట్టినింటిలో తెలంగాణ అత్తగారి దగ్గర తన పాచికలు పారక, ఇక్కడ తనని నమ్మి రోడ్ల మీదకు వచ్చిన వారినందరినీ నట్టేట్లో ముంచి, జెండా పీకేసి, పుట్టినింటికి తరలిపోయారు. అక్కడ అన్నతో యుద్ధానికి అమ్మతో కలిసి సిద్ధమయ్యారు. కనుక, ఈపై పార్టీల వారెవరికీ తెలంగాణలో లాభమూ లేదు, నష్టమూ లేదు! మరి ఇప్పుడు ఎవరు తమ భవిష్యత్తు గురించి ఆలోచించుకోవాలి. ప్రజాస్వామ్యంలో ప్రజలు శాశ్వతం, నాయకులు అశాశ్వతం. ఈ కఠోర సత్యాన్ని గుర్తించనివారు రాజకీయాల్లో ఎక్కువకాలం మనలేరు. కానీ, ప్రజాభిమానాన్ని చూరగొన్నవారే ఎక్కువ ప్రభావం చూపగలరు. 2014 దాకా స్థానిక పార్టీ అనేది అధికారంలో లేక అష్టకష్టాలు పడ్డ తెలంగాణ ప్రజలకు అప్పటి టీఆర్ఎస్, ఇప్పటి బీఆర్ఎస్ అండగా నిలిచి రక్షించింది. అసలు పాలన అంటే ఏమిటో రుచి చూపించింది. ప్రజాపాలన పేరుతో తమ స్వార్థం చూసుకుంటూ, అవినీతితో అంటకాగుతూ ప్రజలను గాలికి వదిలేయటం కాదనీ, వారి అవసరాలను క్షుణ్ణంగా గమనించి వారు అడగకముందే సహాయం చేయటమనీ రాజకీయాల్లోనే ఒక కొత్త పంథాను దేశానికి నిర్దేశించింది. నిజానికి రెండు జాతీయ పార్టీల 75 ఏండ్ల అవకతవకల పాలనలో విసిగిపోయిన ప్రజలు ఇతర రాష్ట్రాల్లో కూడా తమ తమ ప్రాంతీయ పార్టీలకే పట్టం కడుతున్నారు. అదే జరగాలి కూడా! ఇక ఇప్పుడు తమకు తామే విస్తుపోయేంతగా అనూహ్యంగా, అసందర్భంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి రెండు కష్టాలు దురదృష్టంగా మారాయి. ఒకటి- ప్రస్తుతం అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాల గురించి అవగాహనారాహిత్యం, రెండు- పాలనా అనుభవరాహిత్యం. అటు ప్రజల అవసరాల గురించి అవగాహన లేక, ఇటు రాష్ట్ర పాలన ఎలా ప్రణాళికాబద్ధంగా ఉంటుందో తెలియక అలవిగాని పథకాలు ఇస్తామని ఎన్నికల్లో హామీలు ఇచ్చేశారు. అధికారంలోకి వచ్చాక గానీ సమస్య తెలిసిరాలేదు. ఇక మాట నిలబెట్టుకోలేక పథకాల గురించి అడిగిన ప్రజలను దుర్భాషలాడుతున్నారు. ఇక్కడ ఆ పార్టీలో ఇప్పుడిప్పుడే చేరి, ఇంకో పదో, ఇరవై ఏండ్లో రాజకీయాల్లో ఉండాలని ఆశించే ఈ తరం నాయకులు, వారి కార్యకర్తలు పై పరిస్థితిని అర్థం చేసుకోవాలి. ఇప్పుడు నిజమైన ప్రమాదం వీరికే పొంచి ఉంది. ఇది వరకు పడ్డట్టే ఈ కాంగ్రెస్ పార్టీ పాలనలో అంతులేని కష్టాలు పడే ప్రజలు ఐదేండ్ల తర్వాత బయటపడతారు. అనుభవాన్ని తలచుకొని మళ్లీ స్థానిక పార్టీని తలకెత్తుకుంటారు. అప్పుడేమవుతుంది? ఐదేండ్లు ప్రజాగ్రహాన్ని చూసిన ఈ కాంగ్రెస్ నాయకులకు, వారి అనుయాయులకి ఇంక రాజకీయ భవిష్యత్తు ఉండదు. లేదా ఇప్పటి ముఖ్యమంత్రితో సహా అందరూ బీజేపీలోకి దూకినా ఆ పార్టీకి కూడా తెలంగాణలో స్థానం ఉండదు. ప్రస్తుతం ఆ రెండు పార్టీలూ బలంగా కనిపించినా, క్రమంగా తెరమరుగు అవుతాయి. ఇంకొక విషయం ముఖ్యంగా ఆలోచించవలసింది ఉన్నది. ఒకే వ్యక్తి, నాయకుడి మీద ఆధారపడ్డ పార్టీలు ఆ నాయకుడితోనే అంతరిస్తాయి, ఇప్పుడు తెలుగుదేశం లాగా. కనుక ప్రస్తుతం కాంగ్రెస్, బీజేపీలో ఉన్న ఈ తరం రాజకీయ నాయకులు తమ భవిష్యత్తు గురించి బాగా ఆలోచించుకొని అడుగేయాలి. ప్రజలను తక్కువగా అంచనా వేయవద్దు. వారి అభిమానాన్ని సంపాదించకపోతే 2014లో రాష్ట్రాన్ని ఏర్పరచినా కూడా కాంగ్రెస్ ఎదుర్కొన్న పరాభవాన్ని గుర్తుంచుకోవాలి. నాయకులకి ధనబలం, అంగబలం కంటే ప్రజా బలం ముఖ్యం. ప్రజా బలం నశించినప్పుడు అంగ బలం మిగలదు, ధన బలం పని చేయదు. జాగ్రత్త! జై తెలంగాణ!!

# ప్రశ్నిస్తే అక్కసు

ఎడాపెడా హామీలు గుప్పించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ నేతలకు ఆ హామీలను అమలు చేయండంటే ఎందుకో అలవిమాలిన ఉక్రోషం వస్తున్నది. ఎలాగైనా అధికారం చేజిక్కించుకోవాలనే ఆత్రంలో అమలు చేయలేని హామీలు ఇచ్చారా? లేక అధికారంలోకి వచ్చాక చేస్తే ఏమిటి? చేయకపోతే ఏమిటి? అని అనుకుంటున్నారా? అనేది వారికే తెలియాలి. కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలను అమలు చేయాలంటే ప్రస్తుత రాష్ట్ర బడ్జెట్ ఏ మూలకూ సరిపోదని విజ్ఞులు ఇదివరకే లెక్కతేల్చారు. కొత్త హామీల సంగతి అలా ఉంచి, నిన్నటిదాకా సజావుగా అమలైన రైతుబంధు వంటివాటిని కొత్త ప్రభుత్వం ఏం చేయాలనుకుంటున్నదో అర్థం కావడం లేదు. బాధ్యతాయుతమైన ప్రతిపక్షంగా బీఆర్ఎస్ ప్రజల తరఫున ప్రశ్నలు వేస్తే కాంగ్రెస్ నేతలు ఉలిక్కి పడుతున్నారు. 'బీఆర్ఎస్‌ను బొందపెడుతాం' అంటూ అంతెత్తు ఎగురుతున్నారు. బీఆర్ఎస్‌ను బొందపెడుతాం అని హుంకరించడం దేనికి? హామీలు అమలు చేస్తే చాలు కదా! ఆడలేక మద్దెల ఓడు అన్న చందంగా ఉంది కాంగ్రెస్ తీరు. నిలదీస్తే కలబడేందుకు తెగిస్తున్నది. మరీ ముఖ్యంగా సీఎం రేవంత్‌రెడ్డి స్పందిస్తున్న తీరు అభ్యంతరకరంగా ఉన్నది. ఆయన ఉపయోగిస్తున్న భాష సీఎం స్థాయికి, హెూదాకు తగ్గట్టుగా ఉండటం లేదు. తెలంగాణ సాధించిన నేత కేసీఆర్. తెలంగాణను సమున్నతంగా నిలబెట్టిన దార్శనికుడాయన.

ప్రజలు రెండు విడతలు ఆయన చేతికే పగ్గాలు ఇచ్చారన్న సంగతి మరిచిపోతే ఎలా? కాంగ్రెస్‌ను మూలకు పెట్టింది కూడా ఆ ప్రజలే కదా! మొన్నటి ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను బలమైన ప్రతిపక్షంగా నిలబెట్టిందీ వారే.

స్వరాష్ట్ర ప్రథమ ముఖ్యమంత్రిపై, ఆయన నేతృత్వంలోని బీఆర్ఎస్‌పై ముఖ్యమంత్రి పదవిలో ఉన్న వ్యక్తి ఇష్టం వచ్చినట్టుగా, అభ్యంతరకరమైన భాషను ఉపయోగించడం సంస్కారం అనిపించుకోదు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ ఉండదని, వంద అడుగుల లోతులో పాతిపెడుతామని హుంకరించడం ఎందుకు? పరిపాలన అంటే విపక్షాన్ని తిడుతూ కూర్చోవడమేనా? విదేశీ పర్యటనకు వెళ్లినప్పుడైనా హుందాగా వ్యవహరించాలన్న సోయి మరిచి అక్కసుతో తిక్కమాటలు మాట్లాడటాన్ని గమనిస్తే బీఆర్ఎస్ పేరెత్తితేనే కాంగ్రెస్ నేతలకు జడుపు జ్వరం కలుగుతున్నదా! అని అనిపిస్తున్నది. 'రైతుబంధు పెట్టుబడి సాయం ఇంకా అందలేదన్నోళ్లను చెప్పుతో కొట్టండి' అని మంత్రి కోమటిరెడ్డి దుర్భాషలాడటం నిస్పృహకు సంకేతం! 'బీఆర్ఎస్‌ను 14 ముక్కలు చేస్తం.. మేం తలచుకుంటే ఆ పార్టీ ఎమ్మెల్యేలను 39 ముక్కలు చేస్తాం' అని మరో సందర్భంలో అదే మంత్రి ఎగిరెగిరి పడటం ఆయనలోని భయాన్ని, అరాచకత్వాన్ని సూచిస్తున్నది. ఈ ధోరణి ఇంకాస్త పెచ్చరిల్లి బీఆర్ఎస్ నేతలపై, కార్యకర్తలపై దాడులకు దారితీస్తున్నది. తాజాగా అదే మంత్రి పాల్గొన్న ఓ అధికారిక కార్యక్రమంలో బీఆర్ఎస్‌కు చెందిన జడ్పీ చైర్మన్‌పై దాడి జరగడం, పోలీసుల సాయంతో ఆయనను బయటికి గెంటించడం నకారాత్మక ధోరణికి పరాకాష్ఠ. మరోవైపు కేసులు, విచారణల పేరిట బెదిరించడమూ జరుగుతున్నది. బట్టకాల్చి మీదేసినట్టు బీఆర్ఎస్‌పై అడ్డగోలు ఆరోపణలు చేసి అధికారంలోకి వచ్చారు. ప్రజలు బీఆర్ఎస్‌ను కాదని కాంగ్రెస్‌కు ఓ అవకాశం ఇచ్చారు. ఏదైనా చేసి చూపితే బాగుంటుంది. అంతే తప్ప బీఆర్ఎస్ మీద ఇంకా బురద జల్లుతూ కూర్చుంటామంటే కుదరదు. ఇప్పుడు తాము అధికారంలో ఉన్నామని కాంగ్రెస్ ముఖ్యులు గుర్తించాలి. ఆరోపణలు, భౌతికదాడులకు బదులు ఇప్పటికైనా ఇచ్చిన హామీల అమలుకు అవసరమైన కార్యాచరణ రూపొందించుకొని, పటిష్ఠమైన ప్రణాళికలు వేసుకుని ముందుకు సాగడం మంచిది.

# కమలం - కారు అలయ్ బలయ్








మొదటి పేజీ తరువాయి

పెడుతుండు. హారీష్ రావు గారు.. పిల్లి శాపనార్దాలకు ఉట్టి తెగిపడదు. అవాకులు చెవాకులు పలకడం కాదు... ఒక్కసారి ఇక్కడున్న పేదోళ్ల బిడ్డల కళ్లలో ఆనందం చూడండి. కేసీఆర్ గారు.. మీరైనా పిలిచి మీ అల్లుడికి గడ్డి పెట్టండి. మా ప్రభుత్వం టీఎస్పీఎస్సీని ప్రక్షాళన చేసి కొత్త చైర్మన్, సభ్యులను నియమించింది. ఈ వేదిక నుంచి మీకు మాట ఇస్తున్నా. నిరుద్యోగులకు ఇచ్చిన మాటకు మేం కట్టుబడి ఉన్నాం. ఏడాదిలోగా 2లక్షల ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను భర్తీ చేస్తాం. మీ కళ్ళల్లో ఆనందం చూసి.. ఫామ్ హౌస్ లో ఉన్నోళ్లు కుళ్లుకున్నా.. కడుపులో దుఃఖం పొంగుకొచ్చినా ఉద్యోగాల భర్తీ ఆగదు' అని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. ఎంతో మంది యువత, నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పారు. ప్రస్తుతం స్టాఫ్ నర్సులకు నియామక పత్రాలు ఇవ్వడం.. నిరుద్యోగుల కలల సాకారం చేయటంలో ఇది తొలి అడుగు అని రేవంత్ రెడ్డి చెప్పారు. తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడటానికి కారణమే నిరుద్యోగ సమస్య అని గుర్తుచేశారు. ఎంతో పోరాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని తెలిపారు. గత ప్రభుత్వం నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్టాఫ్ నర్సుల నియామకం చాలా రోజులుగా పెండింగ్‌లో ఉందని.. పేదలకు ఉద్యోగాలు ఇచ్చి వారి కళ్లలో ఆనందం చూడాలనే వారికి ఉద్యోగాలు ఇచ్చామని అన్నారు. ఆరోగ్య తెలంగాణ నిర్మించడంలో వారిదే కీలకపాత్ర అని అన్నారు.




గడిచిన పదేళ్లలో తెలంగాణ యువత ఆకాంక్షలు నెరవేరలేదని అన్నారు. గత ప్రభుత్వం వాళ్ల కుటుంబ సభ్యుల గురించి మాత్రమే ఆలోచించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ కోసం పోరాడిన యువతపై కేసులు పెట్టి వేధించారని అన్నారు. కేసీఆర్ కుమార్తె కవితను ప్రజలు ఓడిస్తే వెంటనే ఆమెకు ఎమ్మెల్సీ పదవి ఇచ్చి ఉపాధి కల్పించారని విమర్శించారు. తెలంగాణ కోసం పోరాడిన వారి ఉద్యోగాల గురించి కేసీఆర్ ఏనాడూ ఆలోచించలేదని విమర్శించారు. టీఎస్పీఎస్సీని ఇప్పటికే ప్రక్షాళన చేశామని రేవంత్ రెడ్డి అన్నారు. అందులో భాగంగా కొత్త ఛైర్మన్, సభ్యులను నియమించామని అన్నారు. ఏడాదిలోగా 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని రేవంత్ రెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు దామోదర రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, తుమ్మల నాగేశ్వరరావు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.




# అభివృద్ధి కోసం అహర్నిశలు తపించిన గ్రామ సర్పంచ్

- ఘనంగా ఉత్తమ గ్రామపంచాయతీ వెల్లంకి సర్పంచ్ ఏడ్ల మహేందర్ రెడ్డి కి వీడ్కోలు
- ఇలాంటి సర్పంచ్ ఎన్నడూ చూడలేదని ప్రశంసా
- రాజకీయాలకి అతీతంగా పరిపాలన చేసిండు
- గ్రామ పంచాయతీ అభివృదే ధ్యేయంగా పని చేసిన సర్పంచ్
- ఉత్తమ గ్రామ పంచాయతీగా ఎన్నో అవార్డులు సాధించిన సర్పంచ్
- పదవి విరమణ పొందడం బాధాకరం

నకిరేకల్ అక్షిత ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లాలోని రామన్నపేట మండలం, వెల్లంకి గ్రామ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి మరియు గ్రామ పంచాయతీ పాలక వర్గం వీడ్కోలు సమావేశంను ఘనంగా




నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఎడ్ల మహేందర్ రెడ్డి లాంటి సర్పంచ్ మా గ్రామంలో ఉండడం మాకెంతో గర్వకారణం అని మా గ్రామము అభివృద్ధిలో జాతీయ స్థాయిలోనే అవార్డు రావడం జరిగిందని ఉత్తమ సర్పంచ్ గా అవార్డు రావడం ఎంతో గర్వించదగ్గ విషయమని ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ప్రశంసించారు. అనంతరం సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి మాట్లాడుతూ రాజకీయ నాయకుడి లా ఆలోచించకుండా గ్రామ పంచాయతీకి ఓట్లేసి గెలిపించిన ప్రజల రుణం తీర్చుకోవడానికి సేవకుడిగా పని చేశానన్నారు. గ్రామ పెద్దల సూచనలతో గ్రామపంచాయతీని అభివృద్ధిలో పరుగులు పెట్టించానని ఉత్తమ గ్రామ పంచాయతీగా ఎన్నో అవార్డులను పొంది. వెల్లాంకి గ్రామ పంచాయతీ పేరును తెలంగాణ రాష్ట్రంలో నలుమూలల చర్చించుకునే విధంగా సర్పంచులకే ఆదర్శంగా నిలిచే విధంగా అభివృద్ధి కార్యక్రమాలను చేశానన్నారు. వెల్లాంకి గ్రామ ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా, స్వలాభం ఆలోచించకుండా సర్పంచ్ పదవి చేపట్టిన నుండి పదవి కాలం చివరి రోజు వరకు అహర్నిశలు శ్రమించి చిరకాలం ప్రజల మనసులో స్థానాన్ని సంపాదించుకున్నానన్నారు. గతంలో ఏ గ్రామ పంచాయతీలో జరగని అభివృద్ధి కార్యక్రమాలనువెల్లాంకి గ్రామంలో జరిగిందన్నారు. గ్రామంలో నలుమూలల నుండి లింకు రోడ్లు, సీసీ రోడ్లు, బస్సు షెల్టర్, విధి లైట్లు, డ్రైనేజ్ కాలువలు, పల్లె ప్రకృతి వనం, డంపింగ్ యార్డ్, స్మశాన వాటిక, విద్యుత్ స్తంభాలు, కరెంట్ లైన్ ఇలా అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అందజేశానన్నారు. కార్యక్రమంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత డా. కురెళ్ల విఠలాచార్య, ఎంపీటీసీ ఎర్రోళ్ల లక్ష్మమ్మ, ఉప సర్పంచ్ రవ్వ అనసూయ, వార్డు సభ్యులు కన్నెబోయిన రాజ లింగం, ఆవనగంటి నాగేష్, పోచబోయిన జయ లక్ష్మి, జినుక శాంతి, నకిరేకంటి ఎల్లయ్య, మండల సరిత, బొమ్మకంటి సరిత, గంట కరుణాకర్ రెడ్డి, ఎడ్ల సంజీవ రెడ్డి, గంజి భార్గవి, కరకంటి నరేష్, కార్యదర్శి పొలగోని యాదయ్య, కో ఆప్షన్ సభ్యులు తలారి పద్మ, తూడి మురళి, దేషబోయిన రంగయ్య మరియు నాయకులు తాల్లపెల్లి సత్తి రెడ్డి, ఇడెం శ్రీనివాస్, పాశం రామ్ రెడ్డి, ఎడ్ల కృష్ణా రెడ్డి, కర్రె రమేష్, ఎడ్ల రామచంద్ర రెడ్డి, ఎడ్ల నరేందర్ రెడ్డి, వరికుప్పల భాస్కర్, వివిధ ఆలయాల చైర్మన్లు మరియు వివిధ సంఘాల నాయకులు గ్రామస్థులు పాల్గొన్నారు.

## నవ సమాజ నిర్మాణంలో జర్నలిస్టుల పాత్ర కీలకం

- తెలంగాణ రాష్ట్ర సమాచారశాఖ కమీషనర్ కె.అశోక్ రెడ్డి
- 'ప్రజాకలం' తెలుగు దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ





హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

ప్రజల శ్రేయస్సును ఆకాంక్షిస్తూ నవ సమాజ నిర్మాణంలో జర్నలిస్టుల పాత్ర చాలా కీలకమైనదని తెలంగాణ రాష్ట్ర సమాచారశాఖ కమీషనర్ కె.అశోక్ రెడ్డి అన్నారు. బుధవారం "ప్రజా కలం" తెలుగు దిన పత్రిక 2024వ నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రజా కలం సంపాదకులు కలకొండ రామకృష్ణ, తెలంగాణ స్మాల్, మీడియం న్యూస్ పేపర్స్ %c% మ్యాగజైన్స్ అసోసియేషన్ అధ్యక్షులు యూసుఫ్‌బాబు సమాచారశాఖ కమీషనర్ కె.అశోక్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించారు. అనంతరం కమీషనర్ మాట్లాడుతూ ప్రతి నిత్యం తమ వార్తా కథనాలతో ప్రజలను చ్కెతన్యవంతం చేస్తూ జర్నలిస్టులు చేస్తున్న సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. ముఖ్యంగా సమాజంలో జరుగుతున్న అవినీతి, అక్రమాలను వెలికితీస్తూ సామాజిక సమస్యలపై కూడా జర్నలిస్టులు ప్రత్యేక దృష్టి సారించి ప్రజలకు అండగా నిలబడాలన్నారు. ప్రభుత్వాలు, ప్రజలకు వారధిగా నిలిచే జర్నలిస్టులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు. ప్రజా సమస్యలపై ప్రజాకలం దినపత్రిక అందిస్తున్న వార్తా కథనాలు అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విశాలనేత్రం సంపాదకులు షేక్ జాన్ షహిద్, సంపాదకురాలు సాజిదాసికెందర్, సూర్యాస్త్రం సంపాదకులు మోసిన్, స్పిరిటాఫ్ వరల్డ్ రియాసాత్, చాటింపు సంపాదకులు యాతాకుల అశోక్ (లింగయ్య), అన్వేషణనేత్రం సంపాద కులు గొల్ల రమేష్, మిలీనియం సంపాదకులు యూసుఫ్ ఖాద్దిరి, టుడే ఫ్రీడమ్ సంపాదకులు అజాం ఖాన్, తెలంగాణ పవర్ సంపాదకులు నస్రీంఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా సారధిని కలిసిన బీజేవైఎం అధ్యక్షుడు

నకిరేకల్ అక్షిత ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లా బిజెపి నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన పాశం భాస్కర్ ను జిల్లాకు చెందిన పలువురు బిజెపి, బీజేవైఎం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. బిజెవైఎం రామన్నపేట మండల అధ్యక్షులు అక్కేనపల్లి సైదులు బుధవారం జిల్లా కార్యాలయంలో భాస్కర్ ను కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరించి శుభాకంక్షాలు తెలిపారు.



## గ్రామ సర్పంచ్- వార్డు సభ్యుల పదవి విరమణ సన్మానం



చేర్యాల, జనవరి 31 అక్షిత ప్రతినిధి:

తెలంగాణ రాష్ట్రంలోని గ్రామపంచాయతీలో గ్రామ సర్పంచ్, వార్డు సభ్యుల పదవి కాలం ఐదేళు పూర్తయిన సందర్భంగా బుధవారం చేర్యాల మండల పరిధిలోని తదితర గ్రామాలతో పాటు ఆకునూరు గ్రామంలో పంచాయతీ కార్యదర్శి ఎంపిటిసిలు మరియు వార్డు సభ్యులు కలిసి మొదట గ్రామ సర్పంచ్ చీపురు రేఖ మల్లేష్ యాదవ్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా సర్పంచ్, ఎంపీటీసీలు, కార్యదర్శి లు కలిసి వార్డు సభ్యులను సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఐదేళ్ల కాలంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దామని, గ్రామంలో ఏ సమస్య లేకుండా ప్రతి సమస్యను మన సొంత సమస్య గా భావించి గ్రామ ప్రజలకు అందుబాటులో ఉన్నామని, ఐదేళ్ల కాలంలో అందరం పార్టీలకతీతంగా సోదరా భావంతో ఉండి ప్రజలకు అనేక పనులు చేశామని అన్నారు. అనంతరం ఐదు సంవత్సరాలు ముగించుకున్న పాలకవర్గంతో పాటు గ్రామపంచాయతీ పారిశు ద్ధ కార్మికులను 9వ వార్డు సభ్యులు జంగిటి బిక్షపతి ఆధ్వర్యంలో గౌరవంగా పరిశుద్ధ కార్మికులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బోయిని పద్మ బాలయ్య , పంచాయతీ కార్యదర్శి పి బాలయ్య, వార్డు సభ్యులు తాటికొండ సదానందం, రణం ప్రశాంత్, ఎండి హైమత్, జూపల్లి హరివర్ధన్ రెడ్డి, జక్కు యాదమ్మ, జక్కు అనిత, మంతపురి భాగ్య, ముత్యాల కనకమ్మ, కో ఆప్షన్ సభ్యురాలు బక్కొని జయమ్మ, ఎంపీటీసీలు సుంకరి శ్రీధర్ గౌడ్, టి సుధారాణి శ్రీశైలం, మరియు పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రక్షణ, అంతరిక్ష రంగంలో కొత్త ఆవిష్కరణలు

## దిగ్విజయంగా ఆదిత్య ఎల్-1 మిషన్‌ను ప్రయోగం

న్యూఢిల్లీ,

ఆదిత్య ఎల్-1 మిషన్‌ను భారత్ దిగ్విజయంగా ప్రయోగించిందని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము తెలిపారు. భూమి నుంచి 15 లక్షల కిలో మీటర్ల దూరంలో ఉన్న కక్షలోకి ఆదిత్య ఎల్-1 ప్రవేశించిందని ప్రశంసించారు. చంద్రుడి దక్షిణధ్రువంపై దిగిన తొలి దేశంగా భారత్ రికార్డు సృష్టించిందన్నారు. దేశంలో 5జీ నెట్ వర్క్ వేగంగా విస్తరిస్తోందన్నారు. జి20 సమావేశంలో భారత్ విజయవంతంగా నిర్వహించిందని కొనియాడారు. కొత్త పార్లమెంటు భవనంలో తొలిసారి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రసంగించారు. కొత్త పార్లమెంటులో తన తొలి ప్రసంగం అని తెలిపారు. రక్షణ రంగం, అంతరిక్ష రంగంలో కొత్త ఆవిష్కరణలు జరిగాయన్నారు. నారీశక్తి వందన్ అధినీయం బిల్లును ఆమోదించుకు న్నామని, నారీ శక్తి వందన్ అధినీయం చట్టం ద్వారా చట్టసభల్లో మహిళలకు 33 శాతం స్థానాలు కేటాయించామని ఆమె చెప్పారు. ఆసియా క్రీడల్లో భారత్ తొలిసారిగా 107 పతకాలు గెలుచుకుందని, ఆసియా పారా క్రీడల్లో కూడా భారత్ 111 పతకాలు సాధించిందని ముర్ము ప్రశంసించారు. భారత్‌లో తొలిసారిగా నమోభారత్ రైలును ఆవిష్కరించామని, పేదరిక నిర్మూలనే ప్రధాన లక్షంగా భారత్ ముందుకెళ్తోందని స్పష్టం చేశారు. దేశంలో కొత్త క్రిమినల్ చట్టాన్ని తీసుకొచ్చామని, ఏక భారత్ శ్రేష్ట్ భారత్ నినాదంతో ముందుకెళ్తున్నామని తెలిపారు. ప్రపంచంలోనే అత్యుత్తమ బ్యాంకింగ్ వ్యవస్థలో భారత్ ఒకటి అని, ఆత్మనిర్భర భారత్, మేకిన్ ఇండియా మన బలాలు అని, రూ.4 లక్షల కోట్లు వెచ్చించి దేశమంతా తాగునీటి వసతి కల్పిస్తున్నామని, ఉజ్వల కనెక్షన్లు పది కోట్లు దాటాయని వివరించారు. కరోనా సమయంలో 80 కోట్ల మందికి ఉచితంగా రేషన్ అందించామని ముర్ము గుర్తుచేశారు. ఏడు లక్షల ఆదాయం వరకు పన్ను లేకుండా చేశామన్నారు. సామాన్యులకు భారం పడకుండా పన్ను సంస్కరణలు చేపట్టామని స్పష్టం చేశారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com





# వెండితెర .. శోభితం

మంకీ మ్యాన్.. ట్రైలర్‌తోనే సంచలనం సృష్టిస్తున్న హాలీవుడ్ మూవీ. భారతీయ సూపర్ హీరోను ప్రపంచానికి పరిచయం చేస్తున్న చిత్రమిది. ఇందులో, 'స్లమ్‌డాగ్ మిలియనీర్'తో మనకు పరిచయమైన దేవ్ పటేల్ సరసన తెలుగమ్మాయి శోభిత ధూళిపాళ నటిస్తున్నది. రచ్చగెలవడం శోభితకు కొత్తేం కాదు. మలయాళం, తమిళంతో పాటు హిందీ వెబ్ సిరీస్‌తోనూ తన ప్రతిభను లోకానికి చాటింది. అందాల పోటీలతో వచ్చి, మోడలింగ్‌లో స్థిరపడిన శోభిత తొలి సినిమా 'రామన్ రాఘవ'తోనే భిన్నమైన పాత్రల్ని ఎంచుకునే నాయికగా గుర్తింపు తెచ్చుకున్నది. కురుప్, మేజర్ లాంటి ఆఫ్‌బీట్ చిత్రాలైనా.. గూఢచారిలాంటి కమర్షియల్ సినిమాలైనా.. మంచి విజయాలే అందుకున్నది. ఇప్పుడు, యాక్షన్ ప్యాక్డ్ మూవీ 'మంకీ మ్యాన్'లో శోభిత పరిపూర్ణంగా శోభించనున్నట్టు ట్రైలర్ చూస్తేనే తెలుస్తున్నది. ఇందులో కనుక తన నటన విమర్శకుల మెప్పు పొందితే, హాలీవుడ్‌కు మరో భారతీయ నాయిక పరిచయం అయినట్టే.





# సెప్టెంబర్‌లో వస్తున్నాడు

పవన్‌కల్యాణ్ నటిస్తున్న తాజా చిత్రం 'ఓజీ'. సుజీత్ దర్శకుడు. డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై డీవీవీ దానయ్య నిర్మిస్తున్నారు. ప్రియాంక అరుళ్ మోహన్ కథానాయిక. గ్యాంగ్‌స్టర్ డ్రామాగా తెరకెక్కిస్తున్నారు. ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉంది. కొద్ది మాసాల క్రితం విడుదల చేసిన ఫస్ట్‌గ్లింప్స్ సినిమాపై మరింతగా అంచనాలను పెంచింది. దాంతో సినిమా విడుదల ఎప్పుడోనని అభిమానులు ఆతృతగా ఎదురుచూస్తున్నారు. ఈ చిత్రాన్ని సెప్టెంబర్ 27న ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ చేయబోతున్నట్లు మేకర్స్ తెలిపారు. ముంబయి మాఫియా నేపథ్యంలో సాగే ఈ కథలో పవన్‌కల్యాణ్ ట్కస్టైలిష్ డాన్‌గా కనిపించనున్నారు. సాంకేతికంగా ఉన్నత ప్రమాణాలతో తెరకెక్కిస్తున్నారు. ఇమ్రాన్‌హష్మీ, అర్జున్‌దాస్, శ్రియా రెడ్డి, ప్రకాష్‌రాజ్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: రవి కె చంద్రన్, ప్రొడక్షన్ డిజైనర్: ఏఎస్ ప్రకాష్, సంగీతం: తమన్, రచన-దర్శకత్వం: సుజీత్.



# ట్రూ లవ్ విత్ యాక్టింగ్!

ఈ అమ్మాయిని ఎక్కడో చూసినట్టుంది కదూ? నిన్నమొన్నటి సంక్రాంతి బొమ్మల కొలువులోనా? ముగ్గుల పోటీలో సిగ్గులొలకబోస్తూ చుక్కలు కలిపిన చక్కని చుక్క ఈమేనా? అందచందాల్లోనే కాదు, పేరులోనూ తెలుగుదనం తొణికిసలాడుతున్న ఈ కథానాయిక పేరు.. శ్రీగౌరీ ప్రియ. 'ట్రూ లవ్' హీరోయిన్.

# వారం ఆలస్యంగా..

సందీప్‌కిషన్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'ఊరు పేరు భైరవకోన'. వీఐ ఆనంద్ దర్శకత్వంలో ఫాంటసీ అడ్వెంచర్ మూవీగా తెరకెక్కించారు. రాజేష్ దండా నిర్మాత. తొలుత ఈ చిత్రాన్ని ఫిబ్రవరి 9న విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు. అయితే తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ నిర్ణయం మేరకు ఫిబ్రవరి 16న రిలీజ్ చేయబోతున్నారు. ఈ విషయాన్ని మంగళవారం మేకర్స్ వెల్లడించారు. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. సూపర్ నేచురల్ అంశాలతో సాగే ఫాంటసీ చిత్రమిదని, కాల్పనిక ప్రపంచం భైరవకోనలో జరిగే సంఘటనలు ఆద్యంతం ఉత్కంఠను, ఉద్వేగాన్ని పంచుతాయని చిత్రబృందం తెలిపింది. గ్రాఫిక్స్‌కు కథలో కీలకంగా ఉంటాయని పేర్కొంది. కావ్య థాపర్, వర్ష బొల్లమ్మ కథానాయికలుగా నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: రాజ్ తోట, సంగీతం: శేఖర్‌చంద్ర, దర్శకత్వం: వీఐ ఆనంద్.



## ఇంటింటి ప్రచారం నిర్వహించిన ఎం. విఠల్, ప్యానెల్ సభ్యులు....



**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**

కూకట్ పల్లి 121 డివిజన్ పరిధిలోని ఫిబ్రవరి 4 హనుమన్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలు జరగనున్న సందర్భంగా బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించిన విఠల్ ప్యానెల్ సభ్యులు.ఈ సందర్భంగా విఠల్ మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ప్రతి ఒక్కటి నెరవేర్చాము అని ఫిబ్రవరి 4న జరిగే ఎన్నికల్లో మరోమారు ఓటు వేసి హనుమన్ నగర్ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ప్రతి ఒక్కరు మీ అమూల్యమైన ఓటు సింహం గుర్తు, సూర్యుడు, ఉంగరం గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలంటూ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో టి.నర్సింలు,ఎర్రన్న, కాశీం యాదవ్,విఠల్, రామచంద్రం, పరమేష్ గౌడ్,శ్రీనివాస్,లోహిత్, తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు...





**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

దుండిగల్ పురపాలక పరిధి దుండిగల్ లోని 2వ వార్డు శ్రీ సాయి సంకల్ప కాలనీలో బుధవారం.రూ.12 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను వైస్ చైర్మన్ తుడుం పద్మారావు స్థానిక కౌన్సిలర్లు జక్కుల క్రిష్ణ యాదవ్, గోపాల్ రెడ్డి ఆనంద్ కుమార్ గార్లతో కలిసి ప్రారంభించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ ఈ సందర్భంగా.మాట్లాడుతూ అభివృద్ధికి ఎల్లవేలలా కృషి చేస్తానన్నారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించే దిశగా పనిచేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో పురపాలక కమిషనర్.కే. సత్యనారాయణ, రావు పాక్స్ వైస్ చైర్మన్ నల్తురి క్రిష్ణ, మాజీ సర్పంచ్ కావలి గణేష్, కాలనీ ప్రెసిడెంట్ ఎల్లయ్య, నాయకులు ఈ.శ్రీనివాస్, మల్లేష్, దొంతి మహేష్, ఉప్పరి క్రిష్ణ, డి.వీరాస్వామి, ఆకుల భాస్కర్, కుమార్, స్థానిక నాయకులు, కాలనీ సభ్యుల పాల్గొన్నారు..

## అధికార విపక్షాల మధ్య రాజకీయ రగడ



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ మండల సర్పంచుల వీడ్కోలు ఆత్మీయ సమ్మేళనం మండల పరిషత్ ఆవరణలో నిర్వహించ రాదనీ అధికార పార్టీ ఓ ప్రజాప్రతినిధి జోక్యం, పంచాయతీ భవనాల శిలాఫలకాల ధ్వంసంతో బిఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య రాజకీయ రగడ ఆరంభమైంది. మిర్యాలగూడ మండల పరిషత్ కార్యాలయం ఆవరణలోని రైతు వేదికలో సర్పంచుల వీడ్కోలు కార్యక్రమం బుధవారం నిర్వహించాలని నిర్ణయించగా మండల పరిషత్ ఆవరణలోనె నిర్వహించరాదనీ ప్రజాప్రతినిధి ఆదేశించారని తెలిసింది. దీంతో తాను ఎంపిపిగా ఉన్నానని పరిషత్ హాలులో నిర్వహించుకుంటామనిబిఆర్ఎస్ నేత నూకల సరళ హన్మంతరెడ్డి పట్టు బట్టి నర్వహించారు. మిర్యాలగూడ మండలంలో46 గ్రామపంచాయతీలలో మెజారిటీ సర్పంచులు బిఆర్ఎస్ వారే ఉన్నారు. కాంగ్రెస్ పార్టీకీ చెందిన నలుగురు సర్పంచులు వీడ్కోలు కార్యక్రమానికి దూరంగా ఉన్నారు. ఇదిలా ఉండగా మండలంలోని చింతపల్లి, హట్యాతండా, తక్కెల్లపాడు గ్రామపంచాయతీ భవనాలను ఎంపిపి సరళ హనుమంతరెడ్డి, జడ్పిటిసి తిప్పన విజయసింహారెడ్డీలు మంగళవారం ప్రారంభించగా శిలా ఫలకాలను కాంగ్రెస్ వారు ధ్వంసం చేశారని బిఆర్ఎస్ నేతలు ఆరోపిస్తున్నారు. మొత్తం మీద మిర్యాలగూడ మండలంలో రాజకీయ వేడి రాజుకుంది.

## సర్పంచ్, వార్డు సభ్యులను సన్మానించిన గ్రామపంచాయతీ కార్మికులు...



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రంలో సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి, ఉపసర్పంచ్ కొండ హరికృష్ణ, కార్యదర్శి అనిల్ రాజు, జూనియర్ అసిస్టెంట్ చక్రధర చారి, వార్డు మెంబర్ సభ్యులను గ్రామ పంచాయతీ కార్మికులు శాలువలతో సన్మానించా రు.గ్రామపంచాయతీ పారిశుద్ధ కార్మికుల కృష్ణయ్య, సిద్దయ్య, దయాకర్, దేవయ్య, నరసవ్వ, ఎల్లమ్మ ,సభ్యులు శీను, విజయ, మాధురి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# పత్రికా రంగానికి శర్మ విశిష్టసేవలు














**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణానికి చెందిన ప్రముఖ పాత్రికేయులు నందిభట్ల జనార్ధన శర్మ హైదరాబాద్ లో మంగళవారం సాయంత్రం అస్వస్థతకు గురై గచ్చిబౌలి ఎఐజి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించగా పార్థివ దేహాన్ని మిర్యాలగూడ రెడ్డి కాలనీ లోని ఆయన నివాసానికి తీసుకువచ్చి, బుధవారం మధ్యాహ్నం అంత్యక్రియలు నిర్వహించారు. తొలుత మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులుపి. రాంలింగయ్య, మహబూబ్అలీ, చిరుమరి కృష్ణయ్య, నూకల వేణుగోపాల్ రెడ్డి, దేశిడి శేఖర్ రెడ్డి, గంధం రామకృష్ణ, చిలుకూరు బాలు, గాయం ఉపేందర్ రెడ్డిలు, మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు, మునిసిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, రైతు బంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, జడ్పి కో ఆప్షన్ సభ్యులు మొహ్సిన్ అలీ, ఎండిఖాదర్, లు, ఎం. సైదులుయాదవ్, గుడిపాటి సైదులుబాబు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, సీపీయం నాయకులు డి. మల్లేష్, జగదీష్చంద్ర, రవినాయక్, మంగారెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాధినేని శ్రీనివాస్, నాయకులు రేపాల పురుషోత్తంరెడ్డి, గూడూరు శ్రీనివాస్, చిలుకూరు శ్యామ్, సామాజిక కార్యకర్తలు పి. సుబ్బారావు, డాక్టర్ జె. రాజు, డాక్టర్ మువ్వా రామారావు, విద్యావంతుల వేదిక అధ్యక్షులు అంబటి నాగయ్య, నారాయణరెడ్డి, దేగ వీటి, కుంద శ్రీనివాస్, టియుడబ్ల్యుజె జిల్లా గౌరవ అధ్యక్షులు ప్రభాకర్రెడ్డి, అధ్యక్షులు కృష్ణారెడ్డిలు పార్ధీవదేహంపై పూలమాలలు సమర్పించి సంతాపం ప్రకటించారు. ఆయన పత్రికా రంగానికి, యూనియన్ నాయకులుగా జర్నలిస్టుల సమస్యలపై చేసిన పోరాటలను గుర్తు చేశారు. ప్రెస్ క్లబ్ వద్ద శర్మ చిత్రపటానికిజర్నలిస్టులు పూలమాలలు సమర్పించి 2నిముషాలు మౌనం పాటించి నివాళు లర్పించారు. మధ్యాహ్నం పట్టణంలోని తాళ్లగడ్డ స్మశాన వాటికలో వేదంపండితుల మంత్రోచ్చరణ మధ్యశర్మ అంత్యక్రియలు నిర్వహించారు.

# ఆదివాసీలను ప్రధాన స్రవంతిలోకి తేవాలి

### అదనపు కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్



**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

ప్రధాన మంత్రి జనజాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ (పీఎం-జన్మన్) కార్యక్రమం కింద కేంద్ర ప్రభుత్వం ఆదివాసీ చెంచు సమూహాలను ప్రధాన స్రవంతి లోకి తీసుకువచ్చి అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ప్రవేశ పెట్టి అమలు చేస్తున్నట్లు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ తెలిపారు.బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రధాన మంత్రి జనజాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ (పీఎం-జన్మన్) కార్యక్రమం కింద ఆయా శాఖలు జిల్లాలో 4 మండలంలలో 8 చెంచు హ్యాబి టేషన్ లలో చేపట్టే కార్యక్రమాలు సమీక్షించారు. కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ తోపాటు 8 అనుబంధ లైన్ మంత్రిత్వ శాఖలు ఈ కార్యక్రమాలు అమలు చేస్తాయని ఆయన వివరించారు. ఈ పథకం ఆర్థిక సంవత్సరం 2023-24 నుండి 2025-26 వరకు అమలు చేయబడుతుందన్నారు. 11 కీలకమైన అంశాలపై దృష్టి సారించి మొత్తం రూ.24,104 కోట్ల రూపాయల బడ్జెట్ కేంద్ర ప్రభుత్వం కేటాయింపు చేసినట్లు తెలిపారు. నల్లగొండ జిల్లాలోని తిరుమలగిరి సాగర్, చందంపేట, గుండ్లపల్లి, నేరేడుగోమ్ము మండలాల పరిధిలోని నెల్లికల్, చిత్రియాల, గోనబోయిన పల్లె, కంబాలపల్లి, రేకుల వలయం, పొగిళ్ల, తిమ్మాపూర్, గన్నేరులపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని చెంచు జనాభాకు ఈ సంక్షేమ కార్యక్రమాలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ పథకం కింద జిల్లా గ్రామీనాభివృద్ధి సంస్థ ద్వారా 281 కుటుంబాలకు ఉపాధి హామీ జాబ్ కార్డులు వెంటనే అంద చేయాలని,స్వయం సహాయక గ్రూప్ ల ద్వారా వారి జీవనోపాదులకు రుణం మంజూరు చేయాలని ఆదేశించారు.ఎం.పి.డి. ఓ.లు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు.మిషన్ భగీరథ ద్వారా అన్ని గృహాలకు నల్లాల ద్వారా మంచి నీటి సదుపాయం కల్పించాలని మిషన్ భగీరథ ఈ ఈ ని ఆదేశించారు.ఇందుకు ఇంట్రా ద్వారా పైపు లైన్, ఓ.హెచ్.ఎస్.అర్.నిర్మాణం ప్రతి పాదనలు పంపాలని ఆదేశించారు. విద్యా శాఖ ద్వారా బడి ఈడు పిల్లలు బడిలో చేర్పించాలని, ప్రభుత్వ పాఠశాలలలో టాయిలెట్ ల నిర్మాణం చేపట్టాలని ఆదేశించారు. పౌర సరఫరాల శాఖ ద్వారా పేద చెంచులకు అంత్యోదయ కార్డ్ లు అంద చేయాలని ఆదేశించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ ద్వారా 11 అంగన్ వాడి లు పని చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. కౌమార దశ బాలికలకు రుతు సంబంధిత సమస్యల పై అవగాహన శిబిరాలు నిర్వహించాలని, శానిటరీ నాప్కిన్స్ పంపిణీ చేయాలని ఆదేశించారు..అంగన్ వాడి భవనాలు నిర్మాణం కు ప్రతి పాదనలు పంపాలని పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. సి. సి.రోడ్లు కూడా నిర్మాణం చేయాలని ఆదేశించారు. డ్రెయిన్లు నిర్మాణం గ్రామాల వారీగా ప్రతి పాదన లు సిద్ధం చేసినట్లు తెలిపారు.పశు సంవర్ధక శాఖ ద్వారా వారికి అవసరమైన మేకలు,పౌల్ట్రీ యూనిట్ లు మంజూరు చేయాలని ఆదేశించారు.వైద్య శాఖ ద్వారా హెల్త్ క్యాంపు లు నిర్వహించి హెల్త్ ప్రోఫైల్ రూపొందించాలని ఆదేశించారు.విద్యుత్ శాఖ ద్వారా అన్ని కుటుంబాలకు కరెంట్ సౌకర్యం కల్పించాలని ఆదేశించారు.ఉద్యాన శాఖ ద్వారా సెరికల్చర్ కు సర్వే చేయాలని అన్నారు.పివిటిజీ ల అధీనంలో ఉన్న భూములను రెవెన్యూ అధికారులు సర్వే చేసి సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. సుదూర మారు మూ. అదే విధంగా పీఎం - జన్ మన్ కింద ఆదివాసీ లకు ఆధార్ కార్డు, బ్యాంకు అకౌంట్, కులం సర్టిఫికేట్, జన్ దన్ బ్యాంకు అకౌంట్, మొదలగునవి వారి చేత ధరకాస్తు చేయించి అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. జియో ట్యాగింగ్ చేయాలన్నారు. ఆదివాసీ లకు కిసాన్ క్రెడిట్, పిఎం క్రెడిట్, పిఎం కిసాన్ సమ్మాన్ నిధి, మొదలగు వాటిని ఇప్పించేలా తగిన చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను కోరారు.ఈ సమావేశంలో జిల్లా గిరిజన సంక్షేమ అభివృద్ధి అధికారి రాజ్ కుమార్, ఆర్.డి. ఓ .లు రాములు( దేవరకొండ),చెన్నయ్య(మిర్యా లగూడ)సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## జర్నలిస్ట్ కి ఆర్థిక సహాయం అందజేత

### - రూ.10000/- అందజేసిన వ్యాపార వేత్త కూనూరు సాయి కుమార్ గౌడ్



**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

రామన్నపేట మండలలోని ప్రముఖ జర్నలిస్ట్ ఎటెల్లి శ్రీనివాస్ ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదం జరిగి కాలు విరిగి నల్లగొండ జిల్లా కేంద్రంలోనీ నవ్య హాస్పిటల్ లో సర్జరీ చేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్న జర్నలిస్ట్ కి మండలంలోని ప్రముఖ వ్యాపార వేత్త కూనూరు సాయి కుమార్ గౌడ్ బుధవారం వారిని పరామర్శించి, ఆరోగ్య బాగోగులు తెలుసుకొని, రూ.10000/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేసారు. ఈ కార్యక్రమంలో జెల్ల శ్రీనివాస్, ఎండీ మోహిన్, గోగు మధు, బైకాని నరేష్, గోగు సతీష్, కునూరు రాజు, తదితరులు పాల్గొన్నారు.

## కొండా సురేఖను సత్కారం

**యాదాద్రి భువనగిరి, అక్షిత ప్రతినిధి :**

యాదగిరి గుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో పనిచేసే పలువురు మినిస్టీరియల్, అర్చక, నాల్గవ తరగతి ఉద్యోగులు బుధవారం సచివాలయంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్వామివారి చిత్రపటం, శేష వస్త్రాలు, ప్రసాదాలను మంత్రికి అందించారు. దేవస్థానంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, భక్తులు సౌకర్యవంతంగా స్వామివారిని దర్శించుకునేందుకు చేపడుతున్న చర్యలను మంత్రి అడిగి తెలుసుకున్నారు.



Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, Printed at Spoorthi Publication, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Published at H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Editor : Mathangi Guruvaiah, email: akshithatelugudaily@gmail.com, Cell: 9000556444 * RNI NO.APTEL/2011/37073

సూర్యాపేట పట్టణ పోలీస్ స్టేషన్ పరిశీలించిన ఎస్పీ



వార్త 8లో




www.aakshitha.com

People's voice

అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

తెలంగాణ దిక్సూచి

గురువారం, 1 ఫిబ్రవరి 2024 పేజీలు : 8


# అక్షిత దినపత్రిక క్యాలెండర్‌ను ఆవిష్కరించిన బండి రమేష్



**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**

అక్షిత అక్షరం... ప్రజాపక్షంలా పరిడవిల్లుతుందని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ అన్నారు. బుధవారం అక్షిత తెలుగు జాతీయ దిన పత్రిక 2024 క్యాలెండర్ ను అక్షిత రిపోర్టర్ రాజు యాదవ్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. వివిధ ప్రధాన ప్రవంతి కల్గిన పత్రికల్లో విశిష్ట సేవలందించిన అనుభవంతో చీఫ్ ఎడిటర్ దాస్ మాతంగి సారథ్యంలో గత పదిహేనేళ్లుగా అక్షిత అక్షర సమరం మోగిస్తుందన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించే వేదికగా అక్షిత అక్షర యజ్ఞం సాగిస్తుందన్నారు. నిజాలను నిర్భయంగా... స్వేచ్ఛగా రాస్తూ ప్రజల సమస్యలకు వాస్తవ దర్పణం పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గౌట్టుముక్కల వెంకటేశ్వరరావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాగిరెడ్డి,ఏ బ్లాక్ ఉపాధ్యక్షులు మద్దిరెడ్డి యుగంధర్ రెడ్డి,పుష్ప రెడ్డి, మోహన్ రెడ్డి, లక్ష్మణ్, బాలనగర్ డివిజన్ అధ్యక్షులు మధు గౌడ్,మేడ్చల్ మల్కాజ్గిరి ఫిషర్మెన్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల నరేందర్,మేకల రమేష్,కుక్కల రమేష్, ప్రసన్న కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో ప్రాథమిక విద్యా ప్రమాణాలను పెంపొందించాలి



**-జిల్లా కలెక్టర్ విపి గౌతమ్**

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

పదవ తరగతి ఫలితాలపై ప్రత్యేక దృష్టి సారించి నూరు శాతం ఉత్తీర్ణత సాధించేందుకు విద్యార్థులను సమాయత్తం చేయాలని ప్రాథమిక విద్యా ప్రమాణాలను పెంపొందించాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ విద్యాశాఖా అధికారులను ఆదేశించారు. ...మిగతా 2లో

# రోడ్డు నిర్మాణంలో నాణ్యతలు పాటించాలి



వార్త 8లో

# ప్రమాద భీమా చెక్కును అందజేసిన మాజీ శాసన సభ్యులు నల్లమోతు భాస్కర్ రావు

**అడవిదేవులపల్లి,అక్షిత ప్రతినిధి:**

బి.ఆర్.ఎస్ నాయకులు,చిట్యాల గ్రామ సర్పంచ్ బొమ్మరబోయిన నాగెంద్రమ్మ భర్త బొమ్మరబోయిన రామారావు ఇటీవలే రోడ్డు ప్రమాదంలో మరణించగా వారికి బి.ఆర్.ఎస్ ప్రభుత్వం ద్వారా మంజూరు అయిన 2 లక్షల రూపాయల ప్రమాద బీమా చెక్కును బుధవారం మాజీ శాసన సభ్యులు నల్లమోతు భాస్కర్ రావు వైదేహి టౌన్షిప్ లో గల బి.ఆర్.ఎస్ పార్టీ కార్యాలయం నందు నాగెంద్రమ్మ కు అందజేశారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కుందూరు వీరకోటిరెడ్డి నల్లగొండ జిల్లా మాజీ రైతు బందు సమితి అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి బి.ఆర్.ఎస్ పార్టీ పట్టణ ఉపాఅధ్యక్షులు బాసాని గిరి పాల్గొన్నారు.





# కాలనీలోని ప్రతి సమస్య పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తా

వార్త 8లో



వార్త 2లో

# కుమారి ఆంటీ ఫుడ్ స్టాల్‌కు రక్షణ కల్పించిన రేవంత్ సర్కార్

# అభివృద్ధి పనులు నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలి

**-మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

అభివృద్ధి పనులు నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర రెవిన్యూ హౌజింగ్ సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం మంత్రి కూసుమంచి మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. రూ. 135 లక్షల అంచనా వ్యయంతో రాజుపేట పెరికసింగారం ఆర్ అండ్ బి రోడ్డు నుండి గొర్రెలపాడు తండా ...మిగతా 2లో



# ఘనంగా ముగిసిన మౌలాలిచిల్లా దర్గా ఉర్సు ఉత్సవాలు

వార్త 8లో

# ప్రభుత్వ పాఠశాలల్లో ప్రాథమిక విద్యా ప్రమాణాలను పెంపొందించాలి

(మొదటి పేజీ తరువాయి)

బుధవారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో పదవతరగతి గత సంవత్సరం ఫలితాలు ఎఫ్ఎల్ఎమ్ డిశంబరు నెల పరీక్షా ఫలితాలపై సమగ్ర శిక్ష సెక్టోరియల్ అధికారులు మండల విద్యాధికారులు మండల నోడల్ అధికారులు ఎఫ్ఎల్ఎన్ రిసోర్స్ పర్సన్స్ సిపిడి బృంధం పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో కలెక్టర్ సమీక్షించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2022-23 సంవత్సరంలో 10 వ తరగతి ఉత్తీర్ణత శాతంను బేరిజి వేసుకొని ఈ విద్యాసంవత్సరంలో 10వ తరగతి నూరుశాతం ఫలితాలు సాధించే లక్ష్యంతో పాఠ్యాంశం వారిగా ఉపాధ్యాయులతో ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించడంతో పాటు ఎఫ్ఏ1,2 మార్కుల సాధన, ఎస్.ఏ1 లో 80 నుండి 100 శాతం సాధించిన విద్యార్థుల సామర్థ్యాలను గుర్తించి వారిని ఉత్తేజపర్చాలన్నారు. పబ్లిక్ పరీక్షలలో వంద శాతం ఫలితాల సాధనకు పాఠశాల స్థాయి కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. 1 నుండి 5వ తరగతి విద్యార్థులకు ప్రాథమిక స్థాయిలో విద్యార్థుల సామర్థ్యాలను పెంపొందించడానికి ఎఫ్ఎల్ఎమ్ కార్యక్రమాల అమలును పెంపొందించాలన్నారు. ఇంగ్లీషు మీడియం బోధనను పటిష్టంగా అమలు చేయుటకు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. వర్క్‌బుక్స్ అభ్యాస దీపికాలు ఐఎఫ్‌పిలు ఇతర డిజిటల్ రిసోర్సెస్ వినియోగంతో విద్యార్థుల విద్యాప్రమాణాలను పెంపొందించాలన్నారు. ప్రధానోపాధ్యాయులు ప్రతి విద్యార్థినిపై దృష్టి సారించి వారిలో ఉన్న నిమ్నతను తొలగించి వెనుకబడి ఉన్న విద్యార్థులను గుర్తించి ప్రత్యేకంగా ఆయ సబ్జెక్టుల ఉపాధ్యాయులతో పాఠ్యాంశంపై ఉన్న సందేహాలను నివృత్తి చేయించేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.సత్యప్రసాద్ శిక్షణ అసిస్టెంట్ కలెక్టర్ మయాంక్ సింగ్ జిల్లా విద్యాశాఖాధికారి సోమశేఖరశర్మ ట్రైబల్ వెల్ఫేర్ డి.డి. విజయ వివిధ అధికారులు ప్రభుత్వ పాఠశాలల ప్రదానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

వరకు చేపట్టే బిటి రోడ్డు పనులకు రూ. 130 లక్షల అంచనా వ్యయంతో బొర్రినగూడెం(బూరెన్ గుట్ట తండా) నుండి గొర్రెలపాడు తండా వరకు బిటి రోడ్డు పనులకు, రూ. 20 లక్షల అంచనా వ్యయంతో లింగారం తండా గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులు, రూ. 15 లక్షల వ్యయంతో కూసుమంచి మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆవరణలో నిర్మించనున్న ప్రభుత్వ హోమియో వైద్యశాల భవన నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అభివృద్ధి పనులకు సంబంధించి నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ఒప్పందం ప్రకారం నిర్ణీత సమయంలో పనులు పూర్తి చేయాలని అన్నారు. అధికారులు పనుల పర్యవేక్షణ చేయాలన్నారు. అభివృద్ధి సంక్షేమాలకు సమ ప్రాధాన్యత నిస్తూ ప్రభుత్వం పాలన చేస్తుందన్నారు. గ్రామాలకు రవాణాకు రహదారులు గ్రామాల్లో అంతర్గత రహదారులు ఉండేలా చర్యలు చేపడతామన్నారు. గ్రామ పంచాయతీలకు భవనాల నిర్మాణం చేస్తున్నట్లు ప్రతి గ్రామ పంచాయతీకి స్వంత భవనం నిర్మిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వైద్యానికి పెద్దపీట వేస్తుందని, పేదలకు ఉచిత మెరుగైన వైద్యం అందేలా అన్ని చర్యలు చేపడుతుందని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని సౌకర్యాల కల్పనతో పాటు వైద్యులు సిబ్బంది నియామకం చేస్తున్నట్లు ఆయన అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజల్లో నమ్మకం కలిగేలా వైద్యాధికారులు అందుబాటులో ఉండి సేవలు అందించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో 24%ఇ%7 సేవలకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ ఖమ్మం ఆర్డీవో జి. గణేష్ పంచాయతీ రాజ్ ఎస్ఇ చంద్రమౌళి ఆర్ అండ్ బి ఇఇ కె. శ్యామ్ ప్రసాద్ వైద్య శాఖ ఇఇ ఉమామహేశ్వర రావు ఇంచార్జ్ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. రాములు అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పాల బిల్లులు చెల్లించాలని పాడి రైతులు నిరసన...

**- బిల్లు చెల్లింపులో జాప్యం...**

**- లోన్ ఈఎంఐ లు కట్టలేకపోతున్నామని ఆవేదన...**

**- అధికారులు స్పందించి సకాలంలో బిల్లు చెల్లించాలని వేడుకోలు...**

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని కేసిరెడ్డిపల్లిలో సిద్దేశ్వర విజయ పాలకేంద్రం ఎదుట పాల బిల్లులు సకాలంలో చెల్లించడం లేదని పాడి రైతులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు ఎడబోయిన రవీందర్ రెడ్డి మాట్లాడుతూ... పాల కేంద్రానికి సరైన సమయంలో రైతులకు అవసరమయ్యే దాన బస్తాలు రావడంలేదని, పాల బిల్లులు సకాలంలో చెల్లించడం లేదని తెలిపారు.



రైతులకు పాల బిల్లులు సకాలంలో అందక ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నామని అన్నారు. పాలకేంద్రం తరఫున బ్యాంకు అనుసంధానంతో పశువుల కొనుగోలు కొరకు లోన్ తీసుకోవడం వలన నెల నెల చెల్లించలేకపోతున్నామని పాడి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాల బిల్లు పడకపోవడంపై ఎవరిని అడగాలో అర్థం కాని పరిస్థితి నెలకొంది. లీటరుకు నాలుగు రూపాయలు ఇచ్చే ఇన్సెంటివ్ డబ్బులు రావడం లేదని తెలిపారు. పాల కేంద్రంలో పాలు పోయడం వెళ్లిపోవడం పాడి రైతుల దినచర్యగా మారిపోయిందని రైతులు తమ గోడును వెల్లబోసుకుంటున్నారు. సంబంధిత అధికారులు సకాలంలో పాల బిల్లులు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని పాడి రైతుల కోరారు. ఈ కార్యక్రమంలో మల్లవరం శ్రీనాథ్ రెడ్డి, బైరగోని ఆంజనేయులు గౌడ్, బద్దిపడగ వేణు, మల్లవరం ఎల్లారెడ్డి, చల్ల అనిల్ రెడ్డి, బందెల రాజు, చల్ల యాకం రెడ్డి, అంజిరెడ్డి, చొప్పరి కృష్ణ, యాకయ్య, రాజు గౌడ్, దామెర ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# పదవి విరమణ సన్మాన కార్యక్రమం

**గరిడేపల్లి అక్షిత న్యూస్.**

మండల పరిధిలో ఉన్న పరెడ్డిగూడెం గ్రామపంచాయతీలో ఈరోజు తో సర్పంచుల పదవికాలం పూర్తయిన సందర్భంగా గ్రామపంచాయతీ సిబ్బంది వార్డు మెంబర్లు అందరు కలిసి గ్రామ సర్పంచ్ వీరంరెడ్డి లక్ష్మీశంబిరెడ్డిని ప్రత్యేక పూలమాలతో శాలువాతో సన్మానించారు. ఈ ఐదేళ్ల కాలంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దామని గ్రామంలో ఏ సమస్య లేకుండా ప్రతి సమస్యను మన సొంత సమస్య లాగా భావించి గ్రామ ప్రజలకు అందుబాటులో ఉన్నామని ఐదేళ్ల కాలంలో అందరం పార్టీలకతీతంగా సోదరా భావంతో ఉండి ప్రజలకు అనేక పనులు చేశామని వారు వార్డు మెంబర్లతో పంచుకున్నారు వార్డు మెంబర్లను ప్రత్యేక శాలువాతో పూలమాలతో సన్మానం చేశారు. అదేవిధంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డు అందుకున్న



పాఠశాల ప్రధానోపాధ్యాయ ులు గుగులోతు సైదా నాయక్ ని ప్రత్యేకంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పిఎస్ సి ఎస్ చైర్మన్ వీరం రెడ్డి శ%శీ%బిరెడ్డి ఉప సర్పంచ్ అనంతు సైదమ్మ పంచాయతీ కార్యదర్శి రేణుక వార్డు మెంబర్లు కందుల కోటిరెడ్డి చింతకాయల ప్రభాకర్ నర్సింగ్ రామకృష్ణ అమరారపు సంతోషి కేతేపల్లి కృష్ణవేణి కంతిరేణుక పాల్గొన్నారు.

# 6 కిలోల గంజాయి చాక్లెట్లను పట్టుకున్న ఎక్సైంజి అధికారులు

**చేర్యాల,జనవరి 31 అక్షిత ప్రతినిధి:**

సిద్దిపేట జిల్లా చేర్యాల పట్టణంలో సుమారు 6 కిలోల గంజాయి చాక్లెట్ల తో ఓ వ్యక్తి పట్టుబడినట్లు ఎక్సైంజ్ ఇన్స్పెక్టర్ కె మహేందర్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం మీడియాతో ఎక్సైంజి ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ చేర్యాల పట్టణంలో సమాచారం మేరకు ఓ ఇంటిలో దాడులు నిర్వహించగా, 30 ప్యాకెట్లలో గల సుమారు 6 కిలోల బరువుతో ఉన్న 1200 గంజాయి చాక్లెట్లతో పట్టుబడిన ముద్దాయి. ఇట్టి ముద్దాయిని ప్రశ్నించగా బీహార్ రాష్ట్రానికి చెందిన రాకేష్ కుమార్ తండ్రి జయప్రకాష్ అని తెలిపినాడు, ఇతను కొంతకాలంగా చేర్యాల పట్టణంలో ఓ ఇంటి లో అద్దెకు ఉంటూ, చేర్యాల ప్రాంతంలో ఉంటున్న బీహార్ నుండి వచ్చిన కూలీలకు ముద్దాయి రాకేష్ గంజాయి చాక్లెట్లను అమ్ముతున్నట్లు తెలిపారు. ఇట్టి ముద్దాయి ఎన్డి పిఎస్ చట్ట ప్రకారం కేసు నమోదు చేసి సిద్దిపేట జిల్లా ఏ డిడిఎల్.జెఎఫ్ సిఎం కోర్టుకు రిమాండ్ కు పంపించడం జరిగిందని ఇన్స్పెక్టర్ మహేందర్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో చేర్యాల ఎక్సైంజి ఎస్సైలు టి వినోద్ కుమార్, పి సురేష్ మరియు సిబ్బంది ఫరీదు, రవి, స్వామి, నరసింహులు, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

# కుమారి ఆంటీ ఫుడ్ స్టాల్‌కు రక్షణ కల్పించిన రేవంత్ సర్కార్

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

శేరిలింగంపల్లి లోని మాదాపూర్ ఇన్‌ఆర్బిట్‌మాల్ సమీపంలో ఉన్న ఐటిసి కోహినూర్ దగ్గర్లో కుమారి ఆంటీ ఫుడ్ సెంటర్ ఉంటుంది సోషల్ మీడియా పుణ్యమా అంటూ ఆమె ఫేమస్ అయ్యింది కుమారీ ఆంటీ దగ్గర భోజనం చేయడానికి జనంతో పాటు ఫుడ్ వ్లాగర్స్ అలాగే సినీ తారలు సైతం ప్రమోషన్స్ కోసం ఆంటీ వద్దకు వస్తుండటంతో మరింత క్రేజ్ చేకూరింది ఆ పాపులారిటీనే ఆమెకు కష్టాలు తెచ్చిపెట్టాయి కుమారీ ఆంటీ వద్ద భోజనానికి కస్టమర్లు పోటీ పడడంతో రద్దీ భారీగా పెరగడంతో ఆ మార్గంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తాయి దీంతో ట్రాఫిక్ పోలీసులు రంగంలోకి దిగి కుమారీ ఆంటీపై కేసు నమోదు చేశారు ఇదంతా సోషల్ మీడియాలో సంచలనంగా మారడంతో సి ఎం ఓ జోక్యం చేసుకుంది ఆమె యధావిధిగా అక్కడే ఫుడ్ ట్రక్ పెట్టుకునేందుకు అనుమతి ఇవ్వాలని ఆదేశాలు ఇచ్చారు ప్రజాపాలనకు ప్రాధాన్యత ఇస్తామంటూ సీఎంవో ట్వీట్ చేసింది అంతేకాకుండా త్వరలో కుమారిఆంటీ షాప్‌కు సీఎం రేవంత్‌రెడ్డి వెళ్లే చాన్స్ కూడా ఉంది ఈ



క్రమంలో తనకు పర్మిషన్ ఇవ్వడంపై కుమారీ ఆంటీ ఆనందం వ్యక్తం చేశారు తమ పక్షాన నిలిచినిందకు ప్రభుత్వానికి సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. తాము కూడా నిబంధనల ప్రకారం నడుచుకుంటా మని ట్రాఫిక్ ఇబ్బంది అవ్వకుండాఏర్పాట్లు చేసుకుంటామని కుమారి ఆంటీ తెలిపారు.

# తెలంగాణలో ఎంపీ సీట్లు మనమే గెలవ బోతున్నాం..!

## తెలంగాణ రాష్ట్ర షీప్స్.గోట్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డా. దూదిమెట్ల బాలరాజు యాదవ్....!!





**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని డాక్టర్ దూదిమెట్ల బాలరాజు బిఆర్ఎస్ అధికార ప్రతినిధి బచ్చన్నపేట మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ వడ్డేపల్లి ఉపేందర్ రెడ్డి, అధ్యక్షతన బచ్చన్నపేట మండల కేంద్రంలోని సర్పంచ్ సీనియర్ నాయకులు పార్టీ కార్యకర్తలు పాల్గొని పార్టీ ఓటమి కారణాలు మరియు పార్టీని మళ్ళీ ఏ విధంగా పెంచుకోవాలనే అంశాలపై చర్చించారు, అనంతరం వారు మాట్లాడుతూ, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఈ రాష్ట్రానికి శ్రీరామరక్ష అనీ, కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే ప్రతి ఇంటికి చేరాయని, రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ కి మంచి రోజులు వస్తాయని అన్నారు,ఈ కార్యక్రమంలో పడమటి కేశపురం సర్పంచ్ గిద్దల రమేష్ కోఆప్షన్ నెంబర్ ఎండి షబ్బీర్, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జంగిటి సిద్ధులు ,బిఆర్ఎస్ నాయకులు జిల్లా సందీప్, బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు ఎండి జావిద్, బిఆర్ఎస్ సోషల్ మీడియా మండల్ కన్వీనర్ పడిగల కర్ణాకర్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు బొమ్మన సందీప్ గౌడ్, సోషల్ మీడియా టౌన్ ప్రెసిడెంట్లు, మచ్చ సతీష్ జిల్లాల కరుణాకర్ రెడ్డి ,శివకుమార్,కర్రె సురేశ్, వినోద్ కుమార్ పాల్గొన్నారు.బుధవారం రోజు తెలంగాణ రాష్ట్ర షీప్స్గోట్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్, బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా.దూదిమెట్ల బాలరాజు యాదవ్ లి జనగామ జిల్లా పర్యటనలో భాగంగా లిఅఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర నాయకులు %డ% రఘునాథ్పల్లి బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు వారాల రమేష్ యాదవ్ గారిని వారి ఇంట్లో మర్యాదపూర్వకంగా కలిసి భువనగిరి ఎంపీ సీట్ ఆశిస్తున్నట్లు మరియు జనగామ జిల్లా వివిధ నాయకుల మద్దతుగా కోరడం జరిగింది...ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కానుగంటి ముత్తయ్య యాదవ్, కందుకూరి ప్రభాకర్, కొమ్ము రాజు, కాస భాస్కర్ యాదవ్, సింగరి ప్రశాంత్ యాదవ్, బొల్లా సంపత్ యాదవ్, కొండబోయిన రాజు యాదవ్, ఎల్లబోయిన ప్రసాద్, వెంకటేశ్వర్లు, సింగరి రాములు, జెరిపోతుల పర్శరాములు,మబ్బు కర్ణాకర్, సంజీవ్, కందుకూరి రాజు, అరుణ్, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మీయులకు అనురాగాలకు మారుపేరు వెల్జాల్ 1998- 1999 హై స్కూల్ బ్యాచ్

**- ఇటీవలే కారు యాక్సిడెంట్ లో మరణించిన తోటి స్నేహితునికి అండగా తోటి బాల్యమిత్రులు**

**-1,10,000 వేల రూపాయలు ఆర్థిక సహాయం**

**కల్వకుర్తి , అక్షిత ప్రతినిధి :**

రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామ పరిధిలో ఇటీవల కారు యాక్సిడెంట్లో మరణించిన మలుగని మల్లేష్ గౌడ్ కి తమ చిన్ననాటి బాల్య స్నేహితులు పదవ తరగతి 1998 - 1999 బ్యాచ్ విద్యార్థులు లక్షా పదివేల రూపాయలు తన ఇద్దరి చిన్నారుల చదువు కొరకు తోటి స్నేహితుడు మరణించిన వార్తను జీర్ణించుకోలేక తమ స్థితిగతులను గమనించి వారి చదువుల కొరకు ఆర్థిక సహాయం అందజేశారు ఈ కార్యక్రమంలో పదవ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు.



# పదవి విరమణ సన్మాన కార్యక్రమం

**గరిడేపల్లి అక్షిత న్యూస్.**

మండల పరిధిలో ఉన్న పరెడ్డిగూడెం గ్రామపంచాయతీలో ఈరోజు తో సర్పంచుల పదవికాలం పూర్తయిన సందర్భంగా గ్రామపంచాయతీ సిబ్బంది వార్డు మెంబర్లు అందరు కలిసి గ్రామ సర్పంచ్ వీరంరెడ్డి లక్ష్మీశంబిరెడ్డిని ప్రత్యేక పూలమాలతో శాలువాతో సన్మానించారు. ఈ ఐదేళ్ల కాలంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దామని గ్రామంలో ఏ సమస్య లేకుండా ప్రతి సమస్యను మన సొంత సమస్య లాగా భావించి గ్రామ ప్రజలకు అందుబాటులో ఉన్నామని ఐదేళ్ల కాలంలో అందరం పార్టీలకతీతంగా సోదరా భావంతో ఉండి ప్రజలకు అనేక పనులు చేశామని వారు వార్డు మెంబర్లతో పంచుకున్నారు వార్డు మెంబర్లను ప్రత్యేక శాలువాతో పూలమాలతో సన్మానం చేశారు. అదేవిధంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డు అందుకున్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుగులోతు సైదా నాయక్ ని ప్రత్యేకంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పిఎస్ సి ఎస్ చైర్మన్ వీరం రెడ్డి శ%శీ%బిరెడ్డి ఉప సర్పంచ్ అనంతు సైదమ్మ పంచాయతీ కార్యదర్శి రేణుక వార్డు మెంబర్లు కందుల కోటిరెడ్డి చింతకాయల ప్రభాకర్ నర్సింగ్ రామకృష్ణ అమరారపు సంతోషి కేతేపల్లి కృష్ణవేణి కంతిరేణుక గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



# నిబంధనలు ఉల్లంఘించిన వ్యక్తికి జరిమానా..

**మునుగోడు, అక్షిత ప్రతినిధి:**

సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని వాళ్ళ పెల్లి గ్రామం లోని నిబంధనలు ఉల్లంఘించిన వ్యక్తికి 50 వేల రూపాయల జరిమానాలు ఎస్సై రాఘవేంద్ర విధించారు.గతంలో తహసీల్దార్ వద్ద బైండోవర్ చేసినప్పటికీ తను నిబంధనలుకు విరుద్ధంగా బెల్ట్ షాప్ నిర్వహిస్తున్న వనం వెంకటేష్ కు జరిమానంగా విధించారు ఇలాగే ప్రవర్తిస్తే కోర్టు పరిధిలోకి తగిన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ తెలిపారు.

# గ్రామాల సమగ్రాభివృద్ధికి కృషి సర్పంచ్ లు



**అక్షిత న్యూస్ మాడ్గులపల్లి:**

మండలంలో ఉన్నటువంటి గ్రామపంచాయతీ లు సర్పంచ్ లుగా ఎన్నికైన నాటి నుంచినేటివరకు మండలంలో ఉన్నటువంటి గ్రామసమగ్రాభి వృద్ధికిప్రజలసమస్యల పరిష్కారాని కితనవంతుకృషిచేసి ప్రతి గ్రామ పంచాయతీకి సుమా రురెం డుకోట్లరూపాయలతో మండలంలో ఉన్నటువంటి గ్రామ పంచాయతీలన్నీ అభివృద్ధి పనులు చేపట్టినట్లు గ్రామపంచాయతీ సర్పంచ్ లు అన్నారు. బుధవారం మాడ్గులపల్లి మండలం అన్ని గ్రామ పంచాయతీల కార్యాలయంలో ఐదేళ్లు పదవికాల ంపూర్తిచేస్తున్న గ్రామప ంచా యతీ పాలకవర్గం వీడ్కోలు సన్మానం నిర్వహించారు.ఈ సందర్భంగా మండలంలో ఉన్నటువంటి 28 గ్రామ పంచాయతీలలో సర్పంచులు అందర్నీ సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు వెన్న గోవర్ధన్ అమ్మ, కళింగారెడ్డి,సర్పంచ్ లు అలుగుబెల్లి గోవింద్ రెడ్డి, మంగ యాదయ్య, సింగం శివ, బుర్రరాజు సైదమ్మ సైదులు, బెల్లి సాలమ్మ శీను, ఎర్ర కన్నయ్య, కోటిరెడ్డి, కాటపల్లి సరిత వెంకన్న,అఫ్జల్, పలువురు సర్పంచులు ఉపసర్పంచులు పాలకవర్గం పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# నేలకొండపల్లిలో 6 కిలోల గంజాయి పట్టివేత

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

నేలకొండపల్లి మండలం చెరువు మాధారం క్రాస్ రొడ్డు వద్ద పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి చెందిన వ్యక్తి బ్యాగ్ లో గంజాయి తరలిస్తూండగా పట్టుకున్న నేలకొండపల్లి ఏక్సైజ్ సిఐ పోశెట్టి ఎస్సై రామకృష్ణ సిబ్బంది.అతని వద్ద 6.5 కిలోల గంజాయ్ ప్యాకేట్ల్ స్వాధీనం.కేసు నమోదు.



# చార్మినార్ ఎక్స్ ప్రెస్ దినపత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించిన శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి...**

శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జ్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర చార్మినార్ ఎక్స్ ప్రెస్ దినపత్రిక క్యాలెండరు ఆవిష్కరించారు ఆయన మాట్లాడుతూ వార్తలు సమాజానికి విలువలతో ఎప్పటికప్పుడు ప్రజా శ్రేయస్సు సమాజంలో జరిగే సంఘటనలు ప్రతిరోజు దినపత్రికలలో చూస్తూ ఉంటాం పత్రికలను చిన్నచూపు చూడకుండా పెద్ద మనసుతో దీవించాలని కోరారు పత్రికలు ఎంతో విలువలతో కూడుకున్న సమాచారాన్ని అందిస్తాయి మనమందరం ఆదరించాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో ప్రజా ప్రజా ప్రతినిధులు



రిపోర్టర్లు శేరిలింగంపల్లి ఇంచార్జ్ రామచందర్ రిపోర్టర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# దోమల నివారణకు చర్యలు తీసుకోవాలి



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

ప్రజలకు హాని చేకూరుస్తూ కంటి మీద కునుకు లేకుండా చేస్తున్న దోమల బెడధ నుండి కాపాడి దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని మియాపూర్ మక్త గ్రామానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకులు గుండె గణేష్ ముదిరాజ్ మున్సిపల్ అధికారులను కోరారు. గత రెండు, మూడు నెలల నుండి శానిటేషన్ సిబ్బంది దోమల మందు పిచికారీ చేయడం లేదని, ఫాగింగ్ చేయడం లేదన్నారు. చుట్టూ ఉన్న మురికి నీటి నిలువల వల్ల దోమలు విపరీతంగా వ్యాప్తి చెందాయని, అధికారులకు ఎన్ని సార్లు పిర్యాదు చేసినప్పటికి పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని కోరారు.

# పశువులకుఉచిత గర్భకోశ పరీక్ష శిబిరం



**అక్షిత న్యూస్ మాడ్గులపల్లి :**

మండలంలోని తోపుచర్ల గ్రామ పంచాయతీలోబుధవారంజిల్లాపశు గాణాభివృద్ధిసంస్థఆధ్వర్యంలో నిర్వహించిన పశువులకుఉచిత గర్భకోశ పరీక్ష, చికిత్స శిబిరంలో మండల పశువైద్యాధికారి డా. వినయ్ కుమార్ పాల్గొని గ్రామ పంచాయతీ లోని 40 గేదెలను పరీక్షించి సమస్యలను గుర్తించి నివారణకు అవసమైన వైద్యం అందించారు. అదేవిధంగా 19 దూడలకు నట్టలనివారణ మందుత్రాగించారు. ఈసందర్బంగా మండల పరిషత్ కో అప్షన్ సభ్యుడు షేక్ మౌలాలి, గ్రామ పంచాయతీ సర్పంచ్ మంగ యాదగిరి, ఎంపిటిసి కత్తి కనకరెడ్డి మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన ఉచిత పశువైద్య శిబిరాలను పశు సంపద కల్గిన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని పశువులను ఆరోగ్యాంగా ఉండేలా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గున్ రెడ్డి మణెమ్మ శ్రీనివాస్ రెడ్డి, సూపర్ వైజర్ ఎం. శివారెడ్డి, గోపాలమిత్రలు నరేందర్, ప్రభాకర్, శ్రీనివాస్, నవీన్ లతో పాటు గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దగోపతి టెన్త్ విద్యార్థులకు అల్పాహారం ప్రారంభించిన వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాసు నాయక్

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

కొణిజర్ల మండలం పెద్దగోపతి హైస్కూల్ లో పదోతరగతి విద్యార్థులకు ఎంపీటీసీ రమాదేవి వడ్డే నారాయణ సహాయ సహకారాలతో అల్పాహారం ఏర్పాటు చేశారు.వైరా నియోజకవర్గ శాసన సభ్యులు మాలోతు రామదాసు నాయక్ చేతుల మీదుగా విధ్యార్ధులకు అల్పాహారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులు అందరు మంచి మార్కులతో పాస్ కావాలని పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని 10/10 పాయింట్స్ సాధించాలని దాంతోపాటు చదువుకుంటేనే మీ భవిష్యత్తు ఉంటుందని సూచించారూ. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. మార్క్ మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు అల్పాహారం అందించడానికి ముందుకు వచ్చిన పెద్దగోపతి గ్రామ ఎంపీటీసీ వడ్డే నారాయణకి పాఠశాల తరఫున అభినందనలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో కొణిజర్ల ఎంపిపి గోసు మధు పెద్ద గోపతి గ్రామ సర్పంచ్ తడికమల్ల డానియల్ కిషోర్ రంజిత్ పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ఇస్మాయిల్ కెవిఎల్ నరసింహారావు శ్రీనివాస్ రావు అంజనా దేవి భాగ్యలక్ష్మి శ్రీనివాసరావు జిడిఎస్వి రమణ శ్రీధర్ బాబు రవి షేక్ రంజాన్ పూర్ణచంద్రరావు సాంబ చారి వెంకటేశ్వరరావు రాంబాబు సునీత రాణి షేక్ మైబూ గ్రామ ప్రతినిధులు గ్రామ ప్రజలు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# పట్టభద్రులు ఓటు నమోదు చేసుకోవాలి: పల్లపు బుద్ధుడు



**అక్షిత, చిట్యాల :**

2020 నవంబర్ 1 నాటికి డిగ్రీ ఉత్తీర్ణత చెందిన ప్రతి పట్టభద్రుడు ఈ నెల 6 వరకు ఓటు హక్కును నమోదు చేసుకోవాలనీ బిఆర్ఎస్ జిల్లా నాయకుడు పల్లపు బుద్ధుడు పిలుపునిచ్చారు. బుధవారం చిట్యాల మండల కేంద్రంలోని తాహసిల్దార్ కార్యాలయంలో ఆయన నల్లగొండ- వరంగల్- ఖమ్మం శాసనమండలి నియోజకవర్గంలోని పట్టభద్రుల ఓటు హక్కు నమోదు పత్రాలను డిప్యూటీ తాసిల్దార్ వి. రాగ్యానాయక్ కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లగొండ- వరంగల్- ఖమ్మం శాసనమండలి నియోజకవర్గంలోని పట్టభద్రులు ఎమ్మెల్సీ ఓటు హక్కును ప్రతి ఎన్నికకు దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం ఉందని ఆన్లైన్ ద్వారా గాని, ఆఫ్ లైన్ ద్వారా గాని దరఖాస్తుకు అవకాశం ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టభద్రులు పాకాల దినేష్, శ్రీను, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు..

# మున్సిపాలిటీలో భూక్య శ్రీను సేవలు అభినందనీయం

## బాధ్యతతో పనిచేసిన వారికి నిజమైన గుర్తింపు

## 17 సంవత్సరాల ముందు పదవి విరమణ పొందుతున్న బుక్య శ్రీనును అభినందించిన మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర నాయక్

**కోదాడ అక్షిత ప్రతినిధి**

కోదాడ మున్సిపాలిటీలో రెవెన్యూ విభాగంలో పనిచేస్తున్న జూనియర్ అసిస్టెంట్ భూక్యా శ్రీను పదవి విరమణ ఈరోజు మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర నాయక్ పాల్గొని శాలువా బొకేతో ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ కార్యాలయంలో మంచి పేరుతో ఎన్నో సేవలందించి పదవి విరమణ పొందుతున్నందుకు చాలా ఆనందంగా ఉందన్నారు భగవంతుడు వారికి ఆయురారోగ్యాలు అందించాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రమేష్ ఆర్ వో విజయేందర్ రెడ్డి సానిటరీ ఇన్స్పెక్టర్ యాదగిరి అకౌంటెంట్ ఆఫీసర్ శారద హమీదు సీనియర్ అసిస్టెంట్ డీ రామారావు సీనియర్ అసిస్టెంట్ సిహెచ్ సోమయ్య సీనియర్ అసిస్టెంట్ రాజయ్య పారా వీరయ్య శివ మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# టాక్స్ మేళా ద్వారా రెవెన్యూ సంబంధ సమస్యలు పరిష్కారం: బల్దియా కమీషనర్ షేక్ రిజ్వాన్ భాషా

**వరంగల్, అక్షిత బ్యూరో:**

టాక్స్ మేళా ద్వారా రెవెన్యూ సంబంధ సమస్యలు త్వరగా పరిష్కారం అవుతాయని బల్దియా కమీషనర్ షేక్ రిజ్వాన్ భాషా ఆశాభావం వ్యక్తం చేశారు. బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయం లో ప్రత్యే కంగా ఏర్పాటు చేసిన టాక్స్ మేళా లో దరఖాస్తుల స్వీకరణ విధానాన్ని కమీషనర్ పరిశీలించి, సమర్ధవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా కమీషనర్ మాట్లాడుతూ ప్రతి బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో టాక్స్ మేళా నిర్వహించడం జరుగుతుందని, నగరానికి చెందిన ప్రజలు టాక్స్ సంబంధమైన అంశాలు, టాక్స్ సవరణ, వి ఎల్ టి టాక్స్ నుండి ఇంటి నంబరు మార్చుకోవడం, ఇంటి పన్ను సవరణ, ఇంటి యజమాని పేరు మార్చుకోవడం,ఇంటి నంబర్ సంబంధిత సమస్యలను పరిష్కరించుకోవ చ్చునని, అంతే కాకుండా ఆన్లైన్ సేవలు అన్ని సి డి ఎం ఏ వెబ్ సైట్ లో అందుబాటులో ఉన్నాయని, అట్టి సేవలు కుడా పొందవచ్చునని, పన్నుల సంబంధ అంశాలు పరిష్కారం కావడానికి ఇదొక్క చక్కని వేదికని, ఇట్టి సదవకాశాన్ని నగర పౌరులు వినియోగించుకోవాలని కోరారు. ఫిబ్రవరి-మార్చి మాసం రాబోతుందని, మునిసిపల్ చట్టం ప్రకారం జూన్ - డిసెంబర్ మధ్య కాలం లోనే పన్నులు చెల్లించాల్సి



ఉంటుందని, నల్లా పన్నులు,అస్తి పన్నులు,ట్రేడ్ లైసెన్స్ లు ఉన్న కమర్షియల్ షాపులు వెంటనే పన్నులు చెల్లించి బల్దియా కు ఆర్థిక తోడ్పాటు అందించాలని ఈ సందర్భం గా కమీషనర్ ప్రజలను కోరారు. అనంతరం అదనపు కమీషనర్ మాట్లాడుతూ ఇట్టి మేళా యందు 13 మంది వివిధ రెవిన్యూ సంబంధ అంశాల పరిష్కారం పై దరఖాస్తులు అందజేశారని,అట్టి ఫిర్యాదు లను రెవెన్యూ సిబ్బంది కి అందజేసి వారం లోగా పరిష్కారం అయ్యేలా చూస్తామని తెలిపారు. ఇట్టి కార్యక్రమం లో అదనపు కమీషనర్ అనిసుర్ రషీద్, సూపరిండెంట్ ఆనంద్, ఐ టి మేనేజర్ రమేష్ పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 2న సాగర్ ఎస్ఈ కార్యాలయం ముట్టడిని జయప్రదం చేయండి.

## సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్ రెడ్డి

**సూర్యాపేట / అక్షిత ప్రతినిధి:**

నాగార్జునసాగర్ ఎడమ కాలువ కు నీటిని విడుదల చేసి ఎండిపోతున్న వరి పంటలను కాపాడాలని కోరుతూ ఫిబ్రవరి 2న సాగర్ ఎస్ఈ కార్యాలయ ముట్టడిని జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో నిర్వహించిన సిపిఎం పార్టీ జిల్లా కమిటీ, మండల కార్యదర్శిల సంయుక్త సమావేశంలో ఆయన మాట్లాడుతూ సాగర్ ఎడమ కాలువ పరిధిలో బోరు బావుల కింద సాగుచేసిన వరిచేలు చేతికొచ్చే దశలో ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సాగర్ ప్రాజెక్టులో నీటి లభ్యతను బట్టి ఎడమ కాలువకు నీటిని విడుదల చేసి చెరువులు, కుంటలు నింపి భూగర్భ జలాలు పెంపొందించి పంటలను కాపాడాలని కోరారు. భవిష్యత్ అవసరాల రీత్యా ఖమ్మం జిల్లాలోని పాలేరు రిజర్వాయర్ నింపేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ముందుగా ఎడమ కాలువ పరిధిలో చెరువులను నింపి రైతుల ఇబ్బందులు తొలగించాలన్నారు. సిపిఎం పార్టీ,రైతు సంఘం ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టిన ప్రభుత్వం పట్టించుకోవడం




లేదని ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని వ్యతిరేకిస్తూ ఫిబ్రవరి 2వ తేదీన సాగర్ ఎస్ఈ కార్యాలయాన్ని ముట్టడిస్తున్నామన్నారు. రైతాంగానికి రావలసిన రైతుబంధు డబ్బులు వెంటనే రైతుల ఖాతాలో జమ చేయాలనికోరారు. కాంగ్రెస్ ప్రభుత్వంఎన్నికల ముందు ప్రకటించిన ఆరు గ్యారెంటీ స్కీములను వెంటనేవిడుదల చేయాలని కోరారు. జిల్లాలో అసంపూర్తిగా ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇళ్లకు నిధులు కేటాయించి పూర్తిచేయాలని కోరారు. గత ప్రభుత్వం సిపిఎం కార్యకర్తల పైన, ప్రజా సంఘాల నాయకుల పైన పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు, పారేపల్లి శేఖర్ రావు,బుర్రి శ్రీరాములు, మట్టిపల్లి సైదులు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, పాల్గొన్నారు.

# పలు ప్రాంతాల్లో ఆక్రమణల తొలగించిన పట్టణ ప్రణాళిక అధికారులు.

**వరంగల్, అక్షిత బ్యూరో:**

గ్రేటర్ వరంగల్ లోని పలు ప్రాంతాల్లో ఆక్రమణ లను బల్దియా పట్టణ ప్రణాళిక అధికారులు తొలగిం చారు. బుధవారం గ్రేటర్ వరంగల్ పరిధిలోని తిమ్మాపూర్ ,రోడ్డు సమీపంలోని బెస్తం చెరువులోని ఎఫ్టిఎల్ ప్రాంతంలో ఇరిగేషన్ అధికారులు సూచించిన అనధికార కాంపౌండ్ గోడల బేస్‌మెంట్ తొలగించిన టౌన్ ప్లానింగ్ అధికారులు అదేవిధంగా వరంగల్ జె పి ఎన్ రోడ్డులో నిబంధనలకు విరుద్ధం గా రోడ్డును ఆక్రమణ లు చేసి నిర్మించిన కట్టడాలను బల్దియా టౌన్ ప్లానింగ్, డి ఆర్ ఎఫ్ సిబ్బంది సంయుక్తం గా కూల్చివేశారు. ఈ కార్యక్రమం లో టౌన్ ప్లానింగ్, డి ఆర్ ఎఫ్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# గోపాల్ నగర్ గ్రామపంచాయతీ పరిధిలో అండర్ డ్రైనేజీ పనులు ప్రారంభం...!

## జడ్పీ చైర్మన్ గిరబోయిన భాగ్యలక్ష్మి....!!




**జనగామ, అక్షిత ప్రతినిధి:**



గ్రామాలు అభివృద్ధి చెందితే రాష్ట్రాలు అభివృద్ధి చెందుతాయని జనగామ జెడ్పి చైర్మన్ గిరబోయిన భాగ్య లక్ష్మి అన్నారు. అభివృద్ధి పనుల్లో భాగంగా జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం గోపాల్ నగర్ గ్రామంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో గ్రామంలో సిసి రోడ్లు నిర్మాణం చేపట్టి విజయవంతంగా పూర్తి చేయడం జరిగిందన్నారు. జడ్పీ నిధులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులను మొదలు పెట్టడం జరిగిందని తెలియజేశారు. గ్రామాల అభివృద్ధికిఎప్పుడుముం దుంటామని తెలియజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ పర్వతం మధు ప్రసాద్, వార్డ్ మెంబర్లు బొమ్మ నర్సింలు, పరశురాములు, వల్లాల ప్రసన్న, గోపాల్ నగర్ గ్రామ శాఖ అధ్యక్షుడు గుర్రపు రమేష్, మల్లేశం, చింతల లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# కొత్త సంవత్సరం క్యాలెండర్ ను ఆవిష్కరించిన వడ్డేపల్లి రాజేశ్వర్ రావు

**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**

వివేకానందనగర్ లోని వడ్డేపల్లి రాజేశ్వర్ రావు గృహంలో వీరశైవ లింగాయత్ సమాజం సభ్యులు ఏర్పాటుచేసిన నూతన సంవత్సరం క్యాలెండర్ను బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డే పల్లి రాజేశ్వర్ రావు బుధవారం ఆవిష్కరించారు. అంతకుముం దు సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి వడ్డేపల్లిని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా సమాజం సభ్యులు నూతన డైరీని వడ్డేపల్లి రాజేశ్వర్ రావుకి బహుకరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు అల్లి భద్రన్న, ఉపాధ్యక్షులు బి.నర్సింలు, ప్రధాన కార్యదర్శి డాక్టర్ సుఖశాంత్, కోశాధికారి ఎన్. శివశేఖర్,ఎం. మాణిక్యం, ఏ.దిలీప్,ముద్ద మల్లికార్జున్,ఎస్.బసవరాజ్,జి. నాగశెట్టి,బసన్న గౌడ తదితరులు పాల్గొన్నారు.



# నివారణ కంటే నిరోధన ఉత్తమం - జిల్లా ఎస్పీ గౌష్ ఆలం ఐపిఎస్

**జనవరి 15 నుండి ఫిబ్రవరి 15 వరకు రోడ్డు భద్రత పై అవగాహన కార్యక్రమాలు.**

**యువత తలుచుకుంటే ప్రమాదాలను నివారించగలం.**

**ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించాలి.**

**అతివేగంగా, నిర్లక్ష్యంగా వాహనాన్ని నడిపే సమయంలో కుటుంబ సభ్యులను మదిలో ఉంచుకోవాలి.**

**రోడ్డు భద్రతపై, ప్రమాదాల నివారణకై అవగాహన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించిన జిల్లా ఎస్పీ.**






**అదిలాబాద్ బ్యూరో అక్షిత:-**

జనవరి 15 నుండి ఫిబ్రవరి 15 వరకు నిర్వహించే రోడ్డు భద్రత కార్యక్రమాలలో భాగంగా ఈరోజు స్థానిక నలంద కళాశాల నందు రోడ్డు భద్రతపై జరుగు అవగాహన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గౌష్ ఆలం ముఖ్యఅతిథిగా పాల్గొనడం జరిగింది. మొదటగా కళాశాల ఎన్సిసి బృందం ద్వారా గౌరవ వందనాన్ని జిల్లా ఎస్పీకి అందజేసి





కార్యక్రమాన్ని ప్రారంభించారు. కళాశాల విద్యార్థుల తో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పురాతన కాలం నుండి కొనసాగుతున్న పద్ధతి నివారణ కంటే నిరోధన ఉత్తమం, (%జూతీవజవత్‌ఱశీఅ ఱం ఎవ్‌వతీ ష్ట్రుఅ ఎబతీవ%). ని అవలంబించినప్పుడు ప్రమాదాల సంఖ్య తగ్గుముఖం పడుతుందని తెలియజేశారు. ప్రమాదం సంభవించినప్పుడు బాధపడే కన్నా ప్రమాదం జరగకముందు జాగ్రత్తలు తీసుకోవడం ఉత్తమమని సూచించారు. ఈనెల 15వ తారీఖున నుండి ఫిబ్రవరి 14 వ తారీకు వరకు జరుగు రోడ్డు భద్రత వారోత్సవాలలో ప్రజలకు, విద్యార్థినీ విద్యార్థులకు, ఆటో డ్రైవర్లకు లారీ డ్రైవర్లకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రమాదాల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను తెలియజేస్తూ చైతన్య పరిచే కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ప్రమాదాల బారిన ఎక్కువ మొత్తంలో పడే యువత వాహనాన్ని నడిపే క్రమంలో తమ కుటుంబ సభ్యులను మదిలో ఉంచుకుంటూ భవిష్యత్తును దృష్టిలో ఉంచుతూ వాహనాన్ని నడపాలని సూచించారు. వాహనాన్ని నడిపే క్రమంలో ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని నిర్లక్ష్యంగా అతివేగంతో వాహనాలను నడపకూడదని సూచించారు. ప్రమాదం సంభవించడం వేగం ఈ రెండు అంశాలు ఒకదానితో ఒకటి ముడిపడి ఉంటాయని వేగాన్ని పెంచినప్పుడు ప్రమాదాల సంఖ్య పెరుగుతుందని వేగాన్ని తగ్గించినప్పుడు ప్రమాదాల సంఖ్య తగ్గుతుందనే అంశాన్ని విద్యార్థులకు వివరించారు. అతివేగం గా వాహనాన్ని నడిపితే ఆనందం వస్తుంది అనే ఆలోచనతో కాకుండా ప్రమాదం ఏ విధంగానైనా సంభవిస్తుంది అనే ఆలోచనతో ముందుకు సాగాలని సూచించారు. హెల్మెట్ ధరించి వాహనాన్ని నడిపినప్పుడు ప్రమాదం జరిగినా గాయాలు కాకుండా బ్రతికే అవకాశాలు ఎక్కువ ఉన్నాయి అని తెలిపారు. విద్యార్థులతో కలిసి రోడ్డు ప్రమాదాలను బారిన పడకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని స్థానిక నలంద కళాశాల నుండి కెసిబి గార్డెన్ వరకు ర్యాలీ నిర్వహించి ర్యాలీలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఎస్పీ పోతారం శ్రీనివాస్ రూరల్ సీఐ సైదారావు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రణయ్ కుమార్, మావల ఎస్సై విష్ణువర్ధన్, కళాశాల డైరెక్టర్ మెంబర్ విజయబాబు, ప్రధానోపాధ్యాయులు విజయ్ గోపాల్, కళాశాల సిబ్బంది ప్రశాంత్, అశోక్, కిరణ్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# 11వ వార్డులో సిసి రోడ్- డ్రైనేజీ పనులు ప్రారంభం



**చేర్యాల, జనవరి 31 అక్షిత ప్రతినిధి:**

చేర్యాల మున్సిపాలిటీ పరిధిలోని11వ వార్డు జండా గల్లీలో సిసి రోడ్డు మరియు డ్రైనేజీ పనులను బుధవారం స్థానిక కౌన్సిలర్ ముత్యాల తార యాదగిరి, మున్సిపల్ చైర్ పర్సన్ అంకుగారి స్వరూప రాణి శ్రీధర్ రెడ్డి తో కలిసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ తార మాట్లాడుతూ ఈ అభివృద్ధి పనులను పట్టణ ప్రగతి నిధుల ద్వారా 5 లక్షల వ్యయంతో నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ రెడ్డి, కౌన్సిలర్లు ఉడుముల ఇన్నమ్మ భాస్కర్ రెడ్డి, తుమ్మలపల్లి లీల సంజీవులు, ఆడెపు నరేందర్, సందుల సురేష్, మున్సిపల్ కమిషనర్ రాజేంద్రకుమార్ మరియు స్థానిక వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# డాక్టర్ పెండెం కృష్ణకుమార్ సేవలు అభినందనీయం

**సూర్యాపేట /అక్షిత ప్రతినిధి:**

ప్రపంచంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ నాలుగు సార్లు పొందిన సమాజ సేవకులు,ప్రముఖ కళాకారులు డాక్టర్ పెండెం కృష్ణకుమార్ సూర్యాపేట మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పిల్లలమర్రి నందు సర్వేపల్లిరాధాకృష్ణ,సావిత్రిబాయి,పూలే,కొండాలక్ష్మణ్ బాపూజీ, శ్రీనివాస రామానుజన్ చిత్రపటాలతో పాటు వాటర్ క్యాన్, క్లాత్ బ్యాగ్స్ మొదలైన సామాగ్రిని ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు కస్తూరి శ్రీదేవి మాట్లాడుతూ దాత డా. పెండెం కృష్ణ కుమార్ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడం కొరకు,పాఠశాల విద్యార్థులలో నైతిక విలువలు,దేశభక్తి పెరగడం కోసం పాటుపడుతున్నారని,అంతేకాకుండా చలివేంద్రాలు,పేదలకు ఉచితం మందులపంపిణీ, అనాధాశ్రమాలలో మెడికల్ కిట్స్, హాస్పిటల్లలో వీల్ చైర్స్ ఇలా ఎంతో మందికి ఎన్నో రకాలుగా సేవలు చేస్తున్నారని ఇవే కాక నాలుగు సార్లు గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించి,ప్రపంచంలో ఎవరూ చేయని విధంగా మూడు వందల రకాల పాత్రలు వేసి రికార్డులకెక్కి అంతర్జాతీయ గుర్తింపు పొందారని అన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్ రహిత సమాజం కొరకు,ప్లాస్టిక్ వాడకుండా ఉండాలనే తపనతో తన స్వంత నిధులతో సుమారు 30 వేల వరకు క్లాత్ సంచులను తయారుచేయించి వాటిపై పచ్చదనం పరిశుద్ధత మరియు నీటిని పొదుపు చేయడం అనే అంశాలతో పాటు విద్యా వైద్య రంగాల్లో మన దేశంముందుండాలనే లక్ష్యంతో ఎన్నో రకాల సేవలను అందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సునీతా రాణి,సత్యనారాయణ,శ్రీనివాస రావు, నామ నాగయ్య, సైదా నాయక్,విజయలక్ష్మి విద్యార్థినీవిద్యార్థులు పాల్గొన్నారు.



# చెత్తా చెదారం పేరుకుపోవడం కారణం నిర్లక్ష్యమే





## ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి

**ఎల్బీనగర్, అక్షిత ప్రతినిధి**

గత రెండు రోజుల క్రితం ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పలువురు కాలనీవాసులు మరియు అధికారులచే కలిసి బైరామల్ గూడ చెరువును సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూబైరామల్ గూడ చెరువు వద్ద చెరువులోకి యూ.జీ.డి.నీరు రావొద్దు అని ఒక ప్రత్యేకమైన లైన్ గత మూడు సంవత్సరాల క్రితం కృష్ణ నగర్ కాలనీ నుంచి బైరామల్ గూడ గ్రామం గుండా శుభం ప్యాలస్ మీదుగా సరూర్ నగర్ చెరువు వరకు నాలుగు ఫీట్ల యూ.జీ.డి.లైన్ వేయించడం జరిగింది అని తెలిపారు. బైరామల్ గూడ చెరువు వద్ద చిన్న జంక్షన్ కట్టించడం జరిగింది అని తెలిపారు .అయితే జంక్షన్ను ఎప్పటికప్పుడు క్లీన్ చేయకపోవడం వల్ల చెత్త ,చెదారం పేరుకొనిపోయి లైన్స్ ఫ్లో సరిగ్గా వెళ్ళాక డ్రైన్ నీరు చెరువులోకి రావడం జరుగుతుంది అని తెలిపారు .దాంతో చెరువులో దుర్గంధపురిత వాతావరణం ఏర్పడింది అని తెలిపారు .దానిలో బాగంగా బైరామల్ గూడ చెరువు వద్ద ఉన్న జంక్షన్ వద్ద ప్రతి రోజు చెత్తను తీయడానికి ఒక మనిషిని విధిగా ఎర్పాటు చేయాలని తెలిపారు. తద్వారా చెరువులోకి సేవరేజ్ నీరు రాకుండా చర్యలు తీసుకోవచ్చు అని తెలిపారు.పక్కన నిర్మించిన యూ.జీ.డి.లైన్ నుంచి సేవరేజ్ నీరు పోయే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు .దానిలో బాగంగా బుధవారం మళ్ళీ సుధీర్ రెడ్డి అట్టి చెరువు నందు పర్యటించి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతి రోజు ఇద్దరు మనుషులు చెత్త తీయడానికి నియమించినట్టు అధికారులు తెలిపారు. ఈ విధంగా చేయడం వల్ల డ్రైన్ నీరు బైరామల్ గూడ చెరువు నందు కలవకుండా బాక్స్ డ్రైన్స్ గుండా ప్రవహించడం జరుగుతుంది అని తెలిపారు. ఈ విధంగా చెరువు నందు వాసన రాకుండా ఉంటుంది అని అభిప్రాయం వ్యక్తం చేశారు. అలాగే చెరువు నందు ఉన్న మురికినీరు పోవడానికి రెండు మోటార్లు ఎర్పాటు చేసి, జేసీబీ సాయంతో వ్యర్ధ పదార్థాలు బయటకు తీయించడం జరుగుతుంది అని తెలిపారు.దానికి చుట్టుప్రక్కల కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు.ఇట్టి కార్యక్రమంలో కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయం చైర్మన్ నల్ల రఘుమరెడ్డి, ఇరిగేషన్ డి.ఈ.పవన్ ,ఎల్.బి.నగర్ సర్కిల్ కమిషనర్ దశరథ, ఈ.ఈ. కోటేశ్వరరావు,వాటర్ వర్క్స్ అధికారులు సరిత ,రమ్యభారతి అధికారులు మరియు నాయకులు సుంకోజు కృష్ణమాచారి, రాజీరెడ్డి, బొంబాయి, సురేష్ గౌడ్, మల్లేష్ గౌడ్,ఉమ మహేశ్వర్ మరియు చుట్టుపక్కల కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీకి ఫర్నిచర్ బహుకరించిన రంగా కుటుంబం...

## వితరణ సంతృప్తినిస్తోంది... హరీష్ రంగా

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

రామన్నపేట పట్టణానికి చెందిన రంగా రవీందర్– లక్ష్మి ల కుమారుడు రంగా హరీష్ కుమార్ దక్షిణాఫ్రికాలోని జోనస్ బర్గ్ కు 2007 లో సాఫ్ట్వేర్ ఉద్యోగిగా వెళ్లారు. అక్కడి ప్రభుత్వ రంగసంస్థలో కన్సల్టెంట్ గా పని చేస్తు స్థిరపడ్డారు. పుట్టిన ఊరుకు ఏదైనా చేయాలన్న సంకల్పంతో రామన్నపేట గ్రామపంచాయతీ కార్యాలయానికి లక్ష రూపాయల విలువైన ఫర్నిచర్ ను బహుకరించారు. దక్షిణాఫ్రికాలో తెలుగు ప్రజలు చేపట్టే ఏ సేవా కార్యక్రమంలోనైనా హరీష్ – తేజస్వి తప్పనిసరిగా పాల్గొంటూ సహకరిస్తూ ఉన్నారు. ప్రపంచవ్యాప్తంగా కరోనా మహమ్మారి విజృంభిస్తూ ప్రజలందరినీ గడగడలాడిస్తున్న సమయంలో భారత దేశానికి చెందిన కరోనా బాధితులను గుర్తించి అనేక రూపాలలో సహాయ సహకారాలు అందించడంలో కీలకపాత్ర పోషించారు. దక్షిణాఫ్రి కాలోని తెలంగాణ, తెలుగు శాఖలు నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ పాల్గొంటూ ముందుంటున్నారు. వితరణ లేని సంపద వ్యర్థమని నా నమ్మకం, సంపాదించిన దాంట్లో కొంతైనా పుట్టిన ఊరు కోసం సహాయపడాలని మా నాన్న రంగా రవీందర్ – ఎప్పుడు చెబుతూ ఉంటారని, మా తాత, నానమ్మ రంగా వెంకయ్య–ఈశ్వరమ్మ జ్ఞాపకార్థం సంఘహితమైన కార్యక్రమాలు చేయడానికి మా కుటుంబ సభ్యుల సమక్షంలో నిర్ణయించుకున్నానని ఈ సందర్భంగా తెలిపారు. దక్షిణాఫ్రికాలో అపార అవకాశాలు ఉన్నాయని, తపనతో కృషి చేస్తే, అక్కడ ఉద్యోగ అవకాశాలు, వ్యాపారాన్ని విస్తరించుకోవచ్చునని, విజయవంతంగా చేయవచ్చునని ఆయన ఈ సందర్భంగా పట్టణ యువకులకు తెలిపారు. మరిన్ని సేవా కార్యక్రమాలకు సిద్ధమవుతున్నారని ఆయన తెలిపారు.





# గ్రామపంచాయతీ సిబ్బందిని సన్మానించిన సర్పంచ్: మధు ప్రసాద్



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

గ్రామపంచాయతీ వార్డు సభ్యులను, పంచాయతీ సిబ్బందిని , గ్రామపంచాయతీ కార్యదర్శి కవితని, సర్పంచ్ పర్వతం మధు ప్రసాద్ శాలువాలతో సత్కరించారు. అనంతరం బుధవారం విలేకరులతో మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన గ్రామపంచాయతీ గ్రామ అభివృద్ధికి సహకరించి విజయవంతంగా ఐదు సంవత్సరాలు సహకారం అందించిన అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపాల్ నగర్ గ్రామపంచాయతీ కార్యదర్శి కవిత, ఉప సర్పంచ్ వద్ది ఎల్లయ్య, వార్డు సభ్యులు బొమ్మ నరసింహులు, పరశురాములు, వల్లాల ప్రసన్న, కుమారి, ప్రవీణ కుమారి, గంగరబోయిన కవిత ,కోఆప్షన్స్ మెంబర్స్ మల్లిపెద్ది సుభాష్, పిట్టల సత్యలక్ష్మి , టిఆర్ఎస్ ముఖ్య నాయకులు గ్రామ అధ్యక్షులు గుర్రపు రమేష్, ఎద్దు రమేష్, గంగారబోయిన ఐలయ్య, మంగళపల్లి నాగరాజు, పిట్టల నరసింహులు, బుర్రి బాలు, అభిలాష్, తిరుపతి, టిఆర్ఎస్ ముఖ్య నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మళ్లీ కావాలి మీ పాలన..

**నంగునూరు అక్షిత ప్రతినిధి:**

సర్పంచ్ పదవీ కాలం పూర్తి అయిన సందర్భంగా నంగునూర్ గ్రామ సర్పంచ్ ఛౌడు చర్ల మమత జయపాల్ రెడ్డి దంపతులకు స్థానిక ఉన్నత పాఠశాలలో, ప్రాథమిక పాఠశాలలో మరియు గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు తగిరెడ్డి దేశీరెడ్డి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎ మనీష్ కుమార్ లు బదలీ పై నర్మెట్ట పాఠశాలలుకు వెళ్లగా వారిని సర్పంచ్ చౌడుచెర్ల మమత జయపాల్ రెడ్డి ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సర్పంచి మాట్లాడుతూ... ఐదు ఏళ్లుగా గ్రామ అభివృద్ధి కి ప్రత్యేక సహకారాన్ని అందించిన మాజి మంత్రి హరీష్ రావు కు, గ్రామ ప్రజలకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు,అదేవిధంగా సహాయ సహకారాలు అందించినమండల ప్రజా ప్రతినిధులకు, అధికారులకు ఎంపీటీసీ, మండల కో అప్షన్ సభ్యులు, గ్రామ పంచాయతీ వార్డ్ సబ్యులకు, గ్రామ కో అప్షన్ సభ్యులకు, అంగన్వాడీ, ఆశ కార్యకర్తలకు,ఉపాధి హామీ, వెలుగు సిబ్బందికి మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది పారిశుద్ధ్య కార్మికులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.





# కాలనీ లోని ప్రతి సమస్య పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తా

జి హెచ్ ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



**వనస్థలిపురం, అక్షిత ప్రతినిధి**

బుధవారం బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని శ్రీపురం కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు నూతన కమిటీని నియమించుకున్న సందర్భంగా కమిటీ సభ్యులు బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ జి హెచ్ ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించడం జరిగింది.మరియు కాలనీ అభివృద్ధి మరియు సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని కోరడం జరిగింది.స్పందించిన కార్పొరేటర్ అతి త్వరలోనే కాలనీలోని ప్రతి సమస్య పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని తెలియజే యడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు ముత్యంరావు, ప్రధాన కార్యదర్శి నారాయణరెడ్డి, ఉపాధ్యక్షులు రాంరెడ్డి, దామోదర్ రావు, కోశాధికారి పాండురంగం, సంయుక్త కార్యదర్శి అరవింద్ రెడ్డి, వెంకటేశ్వరరావు, కార్యనిర్వాహక కార్యదర్శిలు సూర్య వర్ధన్ రెడ్డి, బాలకృష్ణ, కార్యవర్గ సభ్యులు యాదయ్య యాదవ్, రమేష్, శ్రీనివాస్ రెడ్డి, వెంకటేశ్వరరావు, నాగరాజు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన మౌలాలిచిల్లా దర్గా ఉర్సు ఉత్సవాలు

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

మండల కేంద్రంలోని అలీ సహాబ్ గుట్టపైన ఉన్న మౌలాలిచిల్లా దర్గా ఉర్సు ఉత్సవాలు మూడు రోజులపాటు ఘనంగా నిర్వహించారు.మొదటిరోజు గ్రామ పెద్దలతో దర్గా పూజారి మొహమ్మద్ జానీ పాషా ఇంటి నుండి ఊరేగింపుగా తీసుకెళ్లి గంధం సమర్పించారు.రెండవ రోజు ఉర్సు ఉత్సవం, మూడవరోజు దీపారాధన తదితర కార్యక్రమాలు నిర్వహించారు. గత కొన్ని దశాబ్దాల కాలంగా మౌలాలిచిల్లా దర్గా ఉర్సు ఉత్సవాలు మూతావాలి మీర్జా మన్సూర్ బేగ్ ఘనంగా కొనసాగిస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గోదాసు శిరీష పృథ్వీరాజ్, ప్రజా ప్రతినిధులు, రామన్నపేట పట్టణ, మండల పరిసర ప్రాంతాల ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గుట్ట అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల గుట్ట పై వరకు సిసి రోడ్డు నిర్మించారు. గుట్టను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.



# రోడ్డు నిర్మాణంలో నాణ్యతలు పాటించాలి

## నిర్మాణ పనులపై అధికారుల పర్యవేక్షణ లేదు..సిపియం



**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

రామన్నపేట పట్టణ కేంద్రంలో జరుగుతున్న రోడ్డు నిర్మాణంలో నాణ్యత పాటించడంలేదని సిపియం జిల్లా కమిటి సభ్యులు జల్లెల పెంటయ్య అన్నారు. సిపియం ఆద్వర్యంలో రోడ్డు నిర్మాణం డివైడర్ ను పరిశీలన చేసి మాట్లాడుతూ డివైడర్ వర్క్ లో నాణ్యతా ప్రమానాలు పాటించకుండా నాస్తిరకంగా కడుతున్నార న్నారు. ఆర్ బి అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా తక్కువ పరిమాణంలో సిమేంటు వాడటం మూలంగా పెలుసుబారి పోతుంద న్నారు. బయటికి పూత లాగా సిమెంటు పూసి కనబడకుండా చేస్తున్నారన్నారు. ఆర్ అండ్ బి అధికారులు కాంట్రాక్టర్ తో కుమ్మక్కై పనులు నాస్థిరకంగా ఉన్నా చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ప్రజలకు అవసరమైన చోట డైవర్షన్ ఇవ్వకుండా ఇష్టారితిగా ఇస్తున్నారని దీని మూలంగా భవిష్యత్తులో ప్రయాణికులకు ఇబ్బంది కలుగుతుందన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద డైవర్షన్ ఇస్తే పాఠశాలల బస్సులకు, కొమ్మాయిగూడం దారి వైపు వెల్లే వాహనాలకు ఉపయోగపడుతుందన్నారు. వెంటనే అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి నాస్థిరకమైన పనులమీద చర్య తీసుకోవాలని లేని పక్షంలో సిపియం ఆద్వర్యంలో ఆందోళన ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపియం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, మండల కార్యదర్శివర్గ సభ్యులు కూరెళ్ళ నర్సింహచారి, గాదె నరేందర్ నాయకులు గొరిగె సోములు,నీల అయిలయ్య,సింగిల్ విండో డైరెక్టర్ పాషం రాంరెడ్డి, మునికుంట్ల లెనిన్,పిట్టల శ్రీనివాస్,ఎర్ర రవిందర్, నాగయ్య, రాసాల రమేష్ ,శానగొండ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట పట్టణ పోలీస్ స్టేషన్ పరిశీలించిన ఎస్పి రాహుల్ హెగ్డే ఐపిఎస్

## - జిల్లా కేంద్రంలో నిఘాను పటిష్టం చేయాలి.

**సూర్యాపేట/ అక్షిత ప్రతినిధి:**

బుధవారం.జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే ట్రైనీ ఐపిఎస్ అధికారి రాజేష్ మీనా తో కలిసి సూర్యాపేట పట్టణ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసినారు. స్టేషన్ నిర్వహణ డైరీ, పిటిషన్ మేనేజ్మెంట్ రిజిష్టర్, డయల్ 100 కాల్ స్పందనను పరిశీలించారు. అనంతరం ఎస్పి మాట్లాడుతూ పట్టణంలో నిఘా కట్టుదిట్టం చేయాలని, నిరంతరం పెట్రోలింగ్ చేయాలని ఆదేశించారు. నిఘా సిబ్బంది అప్రమత్తంగా ఉండి అనుమానితుల సమాచారాన్ని సేకరించాలని సూచించారు. జిల్లా కేంద్రంలో వ్యాపారాల నిర్వహకులు రాత్రి వేళ సమయపాలన పాటించేలా చర్యలు తీసుకోవాలని తెలిపినారు. ఎక్కువ మొత్తం లో సిసి కెమెరాలు ఏర్పాటు చేయించాలని అన్నారు.జిల్లా కేంద్రంలో ప్రజల అవసరాల దృష్ట్యా రోడ్లపై రద్దీ బాగా పెరుగుతుంది, రద్దీకి అనుగుణంగా ట్రాఫిక్ నియంత్రణ, రెగ్యులేషన్ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సిబ్బంది నిర్వహణ కచ్చితంగా ఉండాలని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ బాగా పని చేయాలని కోరారు. ఈ యొక్క కార్యక్రమంలోఎస్పి వెంట ట్రైన్ %ఞూ% అధికారి రాజేష్ మీనా, పట్టణ ఇనపెక్టర్ రాజశేఖర్, ట్రాఫిక్ %ూ×% నవీన్, సిబ్బంది ఉన్నారు.

# 57 మంది స్టాఫ్ నర్సుల నియామకం...

## జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పర్మర్ పింకేష్ కుమార్....

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

బుధవారం నాడు, రాష్ట్ర స్థాయిలో వైద్య ఆరోగ్య శాఖ ప్రకటించిన స్టాఫ్ నర్సుల నియామక ప్రక్రియలో భాగంగా జనగామ జిల్లాలో 57 మంది అభ్యర్థులు ఎంపికయ్యారు. ఈ మేరకు రెండు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పర్మర్ పింకేశ్ కుమార్ కలెక్టరేట్ కార్యాలయంలో ఈ బస్సులను జెండా ఊపి ప్రారంభించారు. హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో జరిగే కార్యక్రమంలో నియామక పత్రాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



అందజేయనున్నారు.ఈ కార్యక్రమంలో డీఎంహెచ్వో శ్రీదేవి, ప్రోగ్రాం ఆఫీసర్లు, ఏఎన్ఎంలు, తదితరులు పాల్గొన్నారు.

